తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తిరుపతి
: fb.com/vaartha Digital
Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 125 పేజీలు: 10+4 వెల: 6.50




**SHOWROOMS: ANDHRA PRADESH:** RENAULT **KURNOOL** Ph: 8527234838. RENAULT **NANDYAL** Ph: 9289357267. **TAMIL NADU: CHENNAI:** RENAULT **AMBATTUR** Ph: 9103781804, RENAULT **AVADI** Ph: 8130309672, RENAULT **CHROMEPET** Ph: 9311700662, RENAULT **KATTUPAKKAM** Ph: 8527234359, RENAULT **MOUNT ROAD** Ph: 7428881087, RENAULT **OMR** Ph: 8527240381, RENAULT **KILPAUK** Ph: 8448989109, RENAULT **GUDUVANCHERY** Ph: 9289631446.



గురువారం సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో శ్రీశ్రీ రవిశంకర్‌కు అభివాదం చేస్తున్న మంత్రి నారా లోకేష్

# ఇఎఫ్ స్టీల్ ప్లాంట్!

>> అత్యాధునిక ఇఎఫ్ స్టీల్ ప్లాంట్‌ను ఎపిలో నిర్మించాలని డెమ్చెంకోకు లోకేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రముఖ పారిశ్రామిక హబ్ శ్రీసిటీలో తక్షణ రైల్వే సైడింగ్ కనెక్టివిటీతో కూడిన స్ట్రక్చరల్ సెక్షన్, రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లును ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ప్రాంతీయ ఆటోమోటివ్, షిప్‌బిల్డింగ్ పరిశ్రమలకు నేరుగా మెటీరియల్ సరఫరా చేసేలా ఒక ప్రత్యేకమైన హార్డ్‌వేర్ గాల్వనైజ్డ్ వైర్ ఫ్యాక్టరీని నిర్మించాలని ప్రతిపాదించారు. దీనితో పాటు నోవోస్టల్‌ఎమ్ సప్లయ్ చైన్ భాగస్వామ్యంతో, ప్రత్యేక వాటర్ ఫ్రంట్ బెర్త్‌లతో కూడిన ముడి పదార్థాల లాజిస్టిక్స్ హబ్‌ను అభివృద్ధి చేయడానికి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని కోరారు. భారత్‌లోని సౌర, పవన విద్యుత్ కారిడార్లతో అనుసంధానిస్తూ లోకర్బన్ ఉక్కు తయారీలో సహకార భాగస్వామ్యం వహించాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని ఇవాన్ డెమ్చెంకో లోకేశ్‌కు హామీ ఇచ్చారు. ప్రపంచస్థాయి సాఫ్ట్‌వేర్, ఎఐ ఇంజినీర్లకు వేగంగా శిక్షణ ఇచ్చేందుకు, స్బేర్ బ్యాంక్ గేమిఫైడ్, పీర్‌టుపీర్ స్కూల్ 21 కోడింగ్ అకాడమీలను భారతదేశంలోని ప్రధాన విద్యాకేంద్రాలలో ఏర్పాటు చేయాలని లోకేష్ కోరారు. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం దూర ప్రాంతాలకు రూపాయి రూబుల్ వాణిజ్య అనుమతులు, వ్యవస్థీకృత రుణాలు అందించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. తమ బ్యాంక్ భారత్‌లోని న్యూఢిల్లీ కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక కమర్షియల్ ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు, భారత్-రష్యా క్లయింట్ డెలివరీ సేవలను అందిస్తున్నట్లు స్బేర్ బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ చెప్పారు. మంత్రి లోకేశ్ చేసిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# సిఎం పర్యావరణం స్పెషల్

>> బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వానలొచ్చేశాయ్..

>> సాధారణంగా జూన్ 1న రావలసిన రుతుపవనాల రాకకు మూడు రోజుల ఆలస్యంగా, గురువారం కేరళంలో రుతుపవనాల ప్రవేశాన్ని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ప్రకటించింది. నైరుతి రుతుపవనాలు కేరళ తీరంలోకి ప్రవేశించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగామారడంతో ఈ ముందస్తురాక జరిగింది. కేరళంకు చేరుకున్న తర్వాత, రుతుపవనాలు సాధారణంగా దశలవారీగా ఉత్తరం వైపు కదులుతూ, జులై మధ్య నాటికి దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి.

**వారం రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి:**

ఇటు కేరళం, అటు తమిళనాడుపై కూడా రుతుపవనాల ప్రభావం కనిపిస్తోంది. తమిళనాడులో పలు ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు ప్రారంభమయ్యాయి. రానున్న గంటల్లో 15 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు ఇప్పుడు క్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించనున్నాయి. సాధారణ పరిస్థితులు కొనసాగితే రెండ్రోజుల్లో రాయలసీమలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఇలాగే కొనసాగితే వచ్చే వారం రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రస్తుతం తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాలకు ఉపశమనం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు రాజ్యసభ సీటు

### నేడు బెంగళూరులో నామినేషన్ వేయనున్న ఖర్గే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్4:** దేశ వ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఏడుగురు అభ్యర్థుల పేర్లను రాష్ట్రాల వారీగా ప్రకటించింది. రాజ్యసభ ఎన్నికలకు ఏడుగురు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ అధిష్ఠానం విడుదల చేసింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు మధ్యప్రదేశ్ నుంచి అవకాశం కల్పించారు. కర్ణాటక నుంచి ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,పవన్ ఖేరా, మన్సూర్ అలీఖాన్,రాజస్థాన్ నుంచి నీరజ్ డాంగి,తమిళనాడు నుంచి ప్రవీణ్ చక్రవర్తి, జార్కండ్ నుంచి ప్రవీణ్ ఝూకి రాజ్యసభ సీట్లను కేటాయిస్తూ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ అధికారిక ప్రకటన చేశారు. కాగా, ఎఐఎడిఎంకె నాయకుడు షణ్ముగం ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మైలం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో తమిళనాడులో ఒక రాజ్యసభ స్థానం ఖాళీగా ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం దేశంలో ఖాళీ అయిన అన్ని స్థానాలతో పాటు తమిళనాడులోని రాజ్యసభ స్థానానికి కూడా ఉప ఎన్నిక నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే తమిళనాడులో టివికె ప్రభుత్వాన్ని ఏకపక్షంగా మద్దతు ఇచ్చి ప్రభుత్వంలో భాగస్వామిగా చేరిన కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యసభ స్థానాన్నికూడా తీసుకుంది. కాంగ్రెస్‌తో మరింత బంధాన్ని పెంచుకునేందుకు టివికె అధినేత, ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ రాజ్యసభ స్థానాన్ని కాంగ్రెస్‌కే కేటాయించారు. దీంతో ఆ స్థానానికి ప్రముఖ రాజకీయ ఆర్థికవేత్త,ఎఐసిసి డేటా అనాలసిస్ విభాగం చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తిని అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కి మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు అవకాశం ఇవ్వడం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# కృష్ణా తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు

>> ఆమాత్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఎన్ఆర్ఇడి-సిఎపి నుంచి రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి ఆమోదం తెలిపింది. కృష్ణా నది తీరంలో "అమరావతి ఐ" ప్రాజెక్టు అభివృద్ధికి టెండర్లకు అనుమతి ఇచ్చింది. రాజధాని అమరావతిలో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వరంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచింది. సిపిఎస్ అమల్లోకి రాకముందు ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎంపికై వివిధ కారణాలతో ఆ పరిధిలోకి వచ్చిన ఉద్యోగులకు పాత పింఛను అమలు ప్రతిపాదనలకు కేబినెట్ సమ్మతి తెలిపింది. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలో సవరణలను ఆమోదించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్‌ను జూలై 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ చట్ట అమలుకు కేబినెట్ అంగీకరించింది. 2011 కేంద్ర చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు ఆమోదం తెలిపింది. అవయవ మార్పిడి ప్రక్రియలో పారదర్శకత, వైద్య సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిఎం సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులో ఉన్న విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయనున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమిలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, చీరాల బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పాలసీ అమలు చేయనున్నారు. గోవా, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే బీచ్ షాక్స్‌లు తెరిచి ఉంచడానికి అనుమతి ఇవ్వనున్నారు. పరిమిత రకాల మద్యం విక్రయాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే తదుపరి విస్తరించే అవకాశం ఉంది. రాజధాని అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి వివిధ రంగాల్లోని ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# జూన్-4 చరిత్రలో మిగిలే రోజు

>> మంచి, కల్పిస్తున్న ఉపాధిపై దుష్ప్రచారం చేయడమే వైఎస్సార్సీ విధానమని చంద్రబాబు ఆరోపించారు. చెడు ప్రచారంతోనే గొడ్డలి పార్టీ అధినేత ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బూటకపు ప్రచారంతో ప్రజలను నమ్మించే యత్నాలకు ఎక్కడికక్కడ చెక్ పెట్టాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనా విజయాలు ప్రజలకు మంత్రులు వివరించాలన్నారు. పాలన చేపట్టినప్పుడు శాఖల వారీగా శ్వేతపత్రాలు విడుదల చేశామని గుర్తుచేశారు. పరిపాలనలో పారదర్శకత పెరిగిన విధానం ప్రజలకు అర్థంకావాలని చెప్పారు.రాష్ట్రంలో పప్పుధాన్యాల ఉత్పత్తి పెరిగిందని చంద్రబాబు పేర్కొన్నారు. పంట మార్పిడి విధానాలపై రైతులను చైతన్యపరచాలన్నారు. సముద్ర ఆహార ఉత్పత్తిలోనూ గణనీయ ప్రగతి సాధిద్దామని చెప్పారు. వట్టిచెరుకూరులో 22ఏ భూ సమస్య పరిష్కరించినట్లే ఇతర ప్రాంతాల్లోనూ చేయాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటులో జాప్యంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, కార్మికులు సహా ప్రతి వర్గ సంక్షేమం కోసం పని చేస్తున్నామన్నారు. అసమానతలు లేని సమాజం, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని సిఎం పేర్కొన్నారు. నాటి తీర్పును గౌరవించేలా, ప్రజలు గర్వపడేలా పాలన సాగిస్తున్నామని వినమ్రంగా ప్రకటించారు. మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ 'జై ఆంధ్రప్రదేశ్' అంటూ సిఎం చంద్రబాబు నినదించారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై కువిమర్శలు చేసే వారికి రాష్ట్రంలో జరుగుతున్న గ్రామీణాభివృద్ధి, అమరావతి రాజధానిలో పెట్టుబడులే నిదర్శనమన్నారు.ప్రజల గొంతు నొక్కిన రాక్షస పాలనకు చరమగీతం పాడి నేటికీ రెండేళ్లని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదాలు, కేంద్రం సహకారంతో ఎపి మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తోందని చెప్పారు పరిశ్రమలను తరిమేసిన పాలన మీదని, పరిశ్రమలను తీసుకొచ్చే పాలన మాదని తెలిపారు. సమర్థ నాయకత్వంతో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయని ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు.సుపరిపాలనకు రెండేళ్లయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం. ఈ ఏడాది చివరినాటికి అందుబాటులోకి 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు. చంద్రబాబు సమర్థ, సుస్థిర పాలనతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది. రాష్ట్రంలో భయాందోళనలు లేని, ప్రశాంత ప్రజాస్వామ్య పాలనకు రెండేళ్లు పూర్తి. మోదీ, చంద్రబాబు, పవన్ జోడీతో సమగ్రాభివృద్ధి దిశలో ఏపీ పయనిస్తోందనిమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.మంత్రి మండలి సమావేశంలో సముద్ర ఆహార ఉత్పత్తులోనూ గణనీయ ప్రగతి సాదించే దిశగా చర్యలు చేపడుతున్నాట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటులో జాప్యంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ సిటీలో బిజినెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పని చేసుకుంటూ ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా యూనివర్సిటీ ఉండాలని సిఎం చంద్రబాబు సూచించారు. సిఎం మంత్రులతో పలు అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి నేటి వరకు ప్రజలకు అందించిన ప్రత్యేక పథకాల ఫలాలను అందరికీ చేరేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

# టిడిపి-3, జనసేన-1

>> మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తోపాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీఛైర్మన్ నాదెండ్ల మనోహర్ భేటీలో పాల్గొన్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక, సర్, రెండేళ్ల పాలన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై భేటీలో ప్రధానంగా చర్చించారు. అలాగే రాష్ట్రంలో త్వరలో నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపైనా చర్చ జరిగింది. అందులో భాగంగా మూడు రాజ్యసభ స్థానాలను టిడిపి, ఒక స్థానాన్ని జనసేన తీసుకోవాలని నిర్ణయించారు.బిజెపి తమకు సీటు కేటాయించాలని సమావేశంలో అభ్యర్థన చేసింది.అయితే పార్టీల పరంగా కాకుండా రాజ్యసభలో కూటమికి ప్రాతినిధ్యం పెంచుకుందామని సిఎం వ్యాఖ్యానించారు.ఇప్పటికే రాజ్యసభకు ఇద్దరు బిజెపి సభ్యులను పంపించామని,ఈ పారి జనసేన ప్రాతినిధ్యం కల్పిద్దామని సిఎం స్పష్టం చేసారు.నిర్ణయానికి సిఎంకే వదిలేసినట్లు బిజెపి చెప్పడంతో మూడు సీట్లకు టిడిపి, ఒక సీటుకు జనసేన పోటీ చేయాలని నిర్ణయించారు.ఈ నిర్ణయం తరువాత అంతర్గతంగా చర్చించుకుని రాజ్యసభ అభ్యర్థుల పేర్లను టిడిపి, జనసేన త్వరలో ప్రకటించనున్నాయి.వైఎస్సార్సీ హయాంలో ఆ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీతో పాటు, కూటమి అధికారంలోకి వచ్చాక టిడిపి తరఫున రాజ్యసభకు వెళ్లిన సానా సతీష్‌ల పదవీ కాలం త్వరలో ముగుస్తోంది. శాసనసభలో ఉన్న మెజారిటీ దృష్ట్యా ఈ నాలుగు స్థానాలూ కూటమికే దక్కనున్నాయి. ఈ నేపథ్యంలో టిడిపి, జనసేన ఈ స్థానాలను పంచుకున్నాయి. గతంలో వైఎస్సార్సీ తరఫున రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ కూటమి అధికారంలోకి వచ్చాక తమ పదవులకు రాజీనామా చేశారు. ఆ నాలుగు స్థానాల్లో రెండు బిజెపికి కేటాయించి, టిడిపి రెండు స్థానాలు తీసుకుంది. ఆర్.కృష్ణయ్య బిజెపి నుంచి రాజ్యసభకు వెళ్లారు. విజయసాయిరెడ్డి ఖాళీ చేసిన స్థానంలో బిజెపి నాయకుడు పాకా సత్యనారాయణను ఎంపిక చేశారు. బీద మస్తాన్‌రావు టిడిపిలో చేరగా, ఆ స్థానాన్ని మళ్లీ ఆయనకే కేటాయించారు. మోపిదేవి వెంకటరమణ స్థానంలో సానా సతీష్ రాజ్యసభకు ఎంపికయ్యారు.

**రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా పలు కీలక నిర్ణయాలు- పల్లా**

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని పల్లా శ్రీనివాస్ తెలిపారు. మరికొన్ని కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు. ఎన్డీయే కూటమి నేతల భేటీ అనంతరం నాదెండ్ల మనోహర్, పివిఎన్ మాధవ్‌తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలనా విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తాం మన్నారు. సంక్షేమ కార్యక్రమాలపై ఈనెల 9నతిరుపతిలో, పరిపాలనపై 12న అమరావతిలో, అభివృద్ధిపై 15న విశాఖపట్నంలో బహిరంగసభలు నిర్వహిస్తా మన్నారు. జిల్లాల అభివృద్ధిపైనా కార్యక్రమాలుచేపడతాం. దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిర్వహించే కార్యక్రమాల్లో కేంద్ర మంత్రులు కూడా పాల్గొంటారని చెప్పారు. 24 నెలల పాలనలో చేపట్టిన 24 ప్రధాన కార్యక్రమాలతోపాటు పథకాలపై ప్రచారం చేస్తామని వివరించారు. ఈ కార్యాచరణ ద్వారా ప్రజల ఆశీస్సులను మరోసారి కోరతామన్నారు. జనసేన రాజ్యసభ అభ్యర్థి ఎవరనేది పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రకటిస్తారన్నారు.

## వారం - వర్జ్యం

05-06-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
పంచమి రా. 1.18, శ్రవణ పూర్తి
వర్జ్యం : ఉ.8.04-ఉ.9.50
దు.ఉ.8.10-ఉ.9.02,
2) మ.12.31-మ.1.23
శుభసమయం : ఉ.7.00-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యుల విషయముల మీద మీ దృష్టిని కేంద్రీకరిస్తారు. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది.

**వృషభం:** చర్చలకు, గోష్ఠులకు సహోద్యోగులతో కలిసి హాజరౌతారు. ఇతర భాషలపట్ల విదేశాలపట్ల ఆకర్షణ కలుగుతుంది.

**మిథునం:** అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగ విద్యావకాశాలు లభిస్తాయి. ఆర్థికపరిస్థితి మెరుగవుతుంది.

**కర్కాటకం:** సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. కీలక వ్యవహారాలు పూర్తి చేస్తారు.

**సింహం:** కార్యాలయంలో ప్రతికూల వాతావరణం నెలకొంటుంది. షేర్లుభూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కన్య :** వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి విదేశీపర్యటనం.

**తుల :** ఋణాలు తీరే మార్గం దొరికినందుకు ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో స్వంతఆలోచనలు శ్రేయస్కరం.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సోదరుల సహకారంతో పూర్తి చేస్తారు. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** కీలక వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** కొత్త పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. వివాదాలకు దూరంగా ఉండండి. బంధువుల కలయిక ఉంటుంది.

**కుంభం:** ముఖ్యమైన పత్రాలు, వస్తువుల భద్రతపట్ల జాగ్రత్తలు వహించండి. కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతుంది.

**మీనం:** క్రయ విక్రయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం శ్రేయస్కరం. అకాలభోజనం,అలసట ఇబ్బంది కలిగిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎసిబి వలలో అటవీ అధికారి

## రూ. 2 లక్షల లంచం కేసు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్ స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మొయినుద్దీన్ పట్టుబడటం అటవీశాఖ వర్గాల్లో సంచలనంగా మారింది. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం టేకు చెట్ల నరికివేతకు అనుమతి, రవాణా పర్మిట్ జారీ కోసం సంబంధిత అధికారి భారీగా రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.1 లక్ష తీసుకున్నారని, మిగిలిన మొత్తాన్ని రూ.80 వేలుగా తగ్గించి గురువారం మధ్యాహ్నం కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో స్వీకరిస్తుండగా ఏసీబీ కరీంనగర్ యూనిట్ అధికారి ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తమ అధికారుల సమన్వయంతో పక్కా ప్రణాళికతో వల పన్ని పట్టుకున్నారు. అధికారి కూర్చున్న టేబుల్ డ్రా నుంచి రూ.80 వేల కలుషిత లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అధికారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో చరిత్రలో తొలిసారి ఇలాంటి ఏసీబీ ట్రాప్ జరగడం అధికార వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత, ప్రజా విశ్వాసంపై మరోసారి చర్చకు కారణమైంది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చిన ప్రతిసారి ప్రజల్లో పనులు చేయించుకోవాలంటే లంచం తప్పదా..అనే ప్రశ్న మళ్లీ ముందుకు వస్తోంది. ఏసీబీ అధికారులు ప్రజలకు సూచిస్తూ ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కోరారు.



గురువారం పంచాయతీ రాజ్ సాధించిన అవార్డులను సిఎం చంద్రబాబు సమక్షంలో ప్రదర్శిస్తున్న దృశ్యం

# పంచాయతీరాజ్ శాఖకు వచ్చిన కేంద్ర అవార్డులు కేబినెట్‌లో ప్రదర్శన

## డి. సిఎం పవన్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్ శాఖ సాధిస్తున్న విజయాలపట్ల ఆ శాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను సిఎం చంద్రబాబునాయుడు అభినందించారు.మంత్రివర్గ భేటీలో పంచాయతీరాజ్ శాఖకు వచ్చిన కేంద్ర అవార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో పవన్‌కల్యాణ్, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.ప్రత్యేకించి కేంద్ర అవార్డులపై పవన్‌కల్యాణ్‌కు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.. అన్ని శాఖలు అత్యుత్తమ పనితీరు కనబరిచేందుకు ఈ అవార్డులను స్ఫూర్తిగా తీసుకోవాలని చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అందజేస్తున్న సహకారంతో పంచాయతీరాజ్ శాఖ నిబద్ధతతో ముందుకు వెళ్తూ,మంచి ఫలితాలను సాధిస్తుందని ఈ సందర్భంగా డీసీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

# ఏడు దశల్లో 'సర్'

>> కేంద్రాలను ఏర్పాటు చేస్తారన్నారు. నాల్గవదశలో జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ముద్రిత, సాఫ్ట్ కాపీలను అందజేస్తారు. ఐదవ దశలో జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరిస్తారు. ఆరవదశలో వచ్చిన అభ్యర్థనలు, అభ్యంతరాలను విచారించి నిర్ణయాలు తీసుకోవడం.ఏడవ దశలో అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. గురువారం ఉదయం తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026 కార్యక్రమం అమలుపై ఉప కార్యదర్శి సంజయ్ కుమార్, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపడుతోందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఉప కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన 7 దశల అంశాలపై కార్యక్రమానికి హాజరైన వారికి పిపిటి ద్వారా వివరించారు.

ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ఓటర్ల వివరాలు మాత్రమే జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డూప్లికేట్ నమోదులు, అనర్హమైన మార్పులు లేదా వివరాల లోపాలు లేకుండా ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో ధృవీకరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు లేదా ఇతర వర్గాలు సమర్పించే సమాచారం విషయంలో స్వతంత్రంగా పరిశీలన చేపట్టి, అవసరమైతే సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

పారదర్శకమైన, తప్పులేని ఓటరు జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. జూలై 14 నాటికి ఇంటింటి సర్వే పూర్తి చేసి సమగ్ర ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఢిల్లీ నుంచి విచ్చేసి కార్యక్రమ పురోగతిని సమీక్షించి సూచనలు సలహాలు తెలిపిన భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, ఉప కార్యదర్శి సంజయ్ కుమార్‌కి జిల్లా యంత్రాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల సంయుక్త కలెక్టర్లు ఆర్. గోవిందరావు, ఆదర్శ్ రాజేంద్రన్, శివ్ నారాయణ్ శర్మ, తిరుపతి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాల రెవెన్యు అధికారులు, జి.నరసింహులు, విజయ్ కుమార్, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసియులో అగ్నిప్రమాదం

>> లోపల ఉన్న వారిని బయటకు తీసుకువచ్చారు. వీరిలో ఇద్దరు అక్కడే చనిపోయారు. మిగిలిన వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి చనిపోయాడు. దీంతో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ఇక, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అగ్నిమాపక శాఖ అధికారి రామ్ నివాస్ పాండే మాట్లాడుతూ ఐసీయూ నుంచి 15 20 మందిని కాపాడామని,వారిలో ఇద్దరు అక్కడే చనిపోయారు. మిగిలిన వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించాము. వారి ఆరోగ్య పరిస్థితి గురించి మాకు అప్‌డేట్ లేదని తెలిపారు. ఈ సంఘటనపై డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ సుబ్రత్ కుమార్ సేన్ మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఐసీయూలో 13 మంది ఉన్నారు. సీసీయూలో మరి కొంతమంది ఉన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు చనిపోయారు. దర్యాప్తు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రాజ్యసభకు బిజెపి అభ్యర్థులు వీరే

**న్యూఢిల్లీ, జూన్ 4:** రాజ్యసభ ఎన్నికలు, ఒడిశా ఉప ఎన్నికకు సంబంధించి బీజేపీ తన అభ్యర్థుల జాబితాను గురువారం ప్రకటించింది. మొత్తం 11 మంది అభ్యర్థులతో జాబితాను విడుదలచేసింది. రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎంపీ అభ్యర్థులుగా సతీశ్ పూనియా, అల్కా గుర్జర్, మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీశ్ అగ్రవాల్, అరుణాచల్ ప్రదేశ్ నుంచి తాయ్ తాగాక్, మణిపూర్ నుంచి శారదా దేవిని బరిలోకి దింపింది. గుజరాత్ నుంచి రాజూభాయ్ శుక్లా, ముకేశ్‌భాయ్ రాత్వా, మాన్‌సింగ్ పర్మార్, జితేంద్రసింగ్, మేఘ్‌జీభాయ్ కంజారియా బరిలో నిలిచారు.ఇక ఒడిశా రాజ్యసభ ఉపఎన్నికలో దేబాశిష్ సామంతరాయ్‌ను రంగంలోకి దించింది. జూన్ 18న ఎగువ సభకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

# నలుగురు చిన్నారుల మునక

>> చారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాలూకా సిఐ విజయ్ కృష్ణతో పాటు ఇతర అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. వేసవి సెలవుల నేపథ్యంలో చిన్నారులు స్నేహితులతో కలిసి ఈత కోసం నీటి కుంట వద్దకు వెళ్లినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నీటి లోతు ఎక్కువగా ఉండటం, భద్రతా ఏర్పాట్లు లేకపోవడం ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒకరిని కాపాడేందుకు మరొకరు ప్రయత్నించే క్రమంలో నలుగురూ నీటిలో చిక్కుకుని ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు. చిన్నారులు చదువుతున్న పాఠశాలల్లో విషాద వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు, సహవిద్యార్థులు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలోని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి చిన్నారులకు నివాళులర్పించాయి. పలువురు ప్రజాప్రతినిధులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదకరమైన నీటి కుంటలు, చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. చిన్నారులు ఒంటరిగా నీటి వనరుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ ఘటన చెరువుకొమ్ముపాలెం గ్రామంతో పాటు జిల్లావ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఘటనపై స్పందించిన మంత్రి బాల వీరాంజనేయ స్వామిఒంగోలు నగర పరిధిలోని చెరువు కొమ్ముపాలెం వద్ద నీటి కుంటలో పడి నలుగురు చిన్నారులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి స్పందించారు విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీతో మంత్రి మాట్లాడారు గాలింపు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆదివారం
గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తిరుపతి
: fb.com/vaartha Digital
Published from Tirupathi Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, , Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 125 పేజీలు: 10+4 వెల: 6.50

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు రాజ్యసభ సీటు 2లో
మహాకుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు 5లో



గురువారం ఉండవల్లిలో జరిగిన ఎన్డీయే కూటమి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల, బిజెపి అధ్యక్షుడు మాధవ్

## టిడిపి - 3 జనసేన - 1

### రాజ్యసభ సీట్ల పంపకం
### త్వరలో పేర్లు ప్రకటన
### ఎన్డీయే సమావేశంలో నిర్ణయం

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 3, జనసేన పార్టీ ఒక స్థానం కేటాయించాలని సిఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం సాయంత్రం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి ఎన్‌డిఎ కూటమిలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండేళ్లపాలనపై ఉమ్మడి కార్యాచరణ, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశం అనంతరం ఆయా పార్టీల నేతలు విలేకర్లతో >>2

# కృష్ణా తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు

### మంత్రిమండలి సమావేశంలో ఆమోదం
### ప్రభుత్వరంగ సంస్థలు, గురుకులాల్లో రిటైర్మెంట్ 62 యేళ్లకు పెంపు
### కొత్త ఏవియేషన్ పాలసీ, ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలను ఆమోదించిన కేబినెట్
### అవయవ మార్పిడి చట్టం అమలుకు నిర్ణయం



గురువారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామికపార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి అంశాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ 2025 ముసాయిదాను ఆమోదించింది. మద్దువలస, యేలేరు రిజర్వాయర్లలో ఫిషిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటుకు కేబినెట్ అనుమతించింది. నేడు సిఎం చంద్రబాబు అధ్యక్షతన మూడు గంటల పాటు కేబినెట్ భేటీ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ పాలసీ2026కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూమి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపునను ఆమోదించింది. మానవ అవయవ మార్పిడి చట్టం అమలుకు ఆర్డినెన్స్ జారీ చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. చీరాల, విశాఖపట్నంలో బీచ్ షాక్స్ ఏర్పాటుకు ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలకు కేబినెట్ ఆమోదించింది. జలవనరుల శాఖలో పోలవరం సహా వివిధ ప్రాజెక్టుల పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. అగ్రిగోల్డ్ తదితర డిపాజిటర్ల కేసుల పరిష్కారం కోసం 21 పోస్టుల మంజూరుకు >>2

## జూన్-4 చరిత్రలో మిగిలే రోజు

### మళ్లీ అభివృద్ధి బాటలో ముందుకు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో జూన్ 4, 2024 చిరస్థాయిగా నిలిచిపోయే రోజని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపించాలని ప్రజలు అపూర్వమైన తీర్పు ఇచ్చిన చారిత్రక దినానికి నేటితో రెండేళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఆ విజయం తమకు అధికారం కాదని, రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు అప్పగించిన మహోన్నత బాధ్యత అని సిఎం స్పష్టం చేశారు. ఆ బాధ్యతనుగౌరవిస్తూ ప్రతి క్షణం ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేబినెట్ భేటీలోను, ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సిఎం చంద్రబాబు చర్చించారు. ప్రభుత్వం చేస్తున్న >>2

## వానలొచ్చేశాయ్..

### కేరళంలోకి రుతుపవనాలు ప్రవేశం
### రెండు రోజుల్లో రాయలసీమలోకి

**తిరువనంతపురం / న్యూఢిల్లీ, జూన్ 4:** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు కేరళంలోకి అధికారికంగా ప్రవేశించాయి. దీంతో కేరళంలో విస్తృతంగా వర్షాలు కురుస్తుండగా, రానున్న రోజుల్లో ఇవి దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించనున్నాయి. దీంతో భారతదేశపు అత్యంత ముఖ్యమైన వర్షాకాలం ప్రారంభమైంది. >>2



## సిఎం పర్యావరణం స్పెషల్

### నేడు సైకిల్‌పై ప్రయాణించనున్న చంద్రబాబు

**విజయవాడ, జూన్4, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నేతలు, ఉద్యోగులు ఈ నెల 5న సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో పిలుపునిచ్చారు. పచ్చదనం పెంచేలా ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటాలని సిఎం చంద్రబాబు కోరారు,ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు.. ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన >>2



## ఎపికి 5 జాతీయ పంచాయతీ అవార్డులు

**విజయవాడ జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా శృంగవరానికి గుడ్ గవర్నెన్స్ అవార్డు రూ.కోటి నగదుబహుమతి దక్కింది. గుడ్ గవర్నెన్స్ విభాగంలో జాతీయ స్థాయిలో శృంగవరం గ్రామానికి మొదటిస్థానం లభించింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో మొదటిస్థానం లభిచింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో తిరుపతి జిల్లా బొక్కసం పాలేనికి మొదటి స్థానంతో పాటు రూ.కోటి నగదు బహుమతి దక్కింది. పేదరిక నిర్మూలన విభాగంలో కడప జిల్లా చెమ్ముడపల్లికి రెండో స్థానంతోపాటు రూ.75 లక్షలునగదు బహుమతి లభించింది. స్వయం సమృద్ధి విభాగంలో ప్రకాశం జిల్లా గుండమాలకు మూడో స్థానం దక్కడంతోపాటు రూ.50 లక్షలు నగదు బహుమతి లభించింది. సుస్థిరాభివృద్ధి విభాగంలో కుప్పం మండలానికి మూడో స్థానంతో పాటు కోటి 50 లక్షలు నగదు బహుమతి దక్కింది.

# రాష్ట్రానికి ఇఎఎఫ్ స్టీల్ ప్లాంట్!

### సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నోవోస్టల్-ఎం చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోతో మంత్రి లోకేష్ చర్చలు
### వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సమావేశం
### ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తిదారులకోసం వ్యవస్థీకృత రుణాలు అందించాలని లోకేష్ వినతి



గురువారం సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నోవోస్టల్-ఎం, వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైన మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** రష్యాకు చెందిన ప్రముఖ మెటలర్జికల్ హోల్డింగ్ కంపెనీ నోవోస్టల్ - ఎం సంస్థ ఛైర్మన్ ఇవాన్ డెమ్చెంకోలతో ఐటి శాఖా మంత్రి లోకేష్ సెయింట్ పీటర్స్ బర్గ్‌లో కీలక సమావేశమయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలను లోకేష్ ఆయనకు వివరించారు. రష్యాలో పర్యటిస్తున్న విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. ఈ క్రమంలోనే తన మూడవ రోజు పర్యటనలో భాగంగా మెటలర్జికల్ హోల్డింగ్ కంపెనీ నోవోస్టల్ - ఎం సంస్థ ఛైర్మన్ ఇవాన్ డెమ్చెంకో భేటీ అయ్యారు దేశంలో వేగవంతమైన పర్యావరణ అనుమతులు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల మార్కెట్ మద్దతుతో భారత్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ దూసుకు పోతోందని ఆయన పేర్కొన్నారు.

ఉన్నత శ్రేణి రీబార్, వైర్ రాడ్‌లను తయారుచేసే ఒక అత్యాధునిక ఇఎఫ్ స్టీల్ ప్లాంట్‌ను ఎపిలో నిర్మించాలని డెమ్చెంకోకు లోకేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలను లోకేష్ వివరించారు. దేశంలో వేగవంతమైన పర్యావరణ అనుమతులు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల మార్కెట్ మద్దతుతో భారత్ దూసుకుపోతోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉన్నత శ్రేణి రీబార్, వైర్ రాడ్‌లను తయారుచేసే ఒక >>2

## పవన్‌పై వైఎస్ కేసులు పెట్టారా? ఆరోపణలు అసత్యం..

### పోలీసు అధికారికి లైడిటెక్టర్ టెస్ట్ చేయాలి..
### డి. సిఎంకు కెవిపి ఘాటు లేఖ

**విజయవాడ జూన్4 ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ కల్యాణ్‌కు కేవీపీ ఘాటు లేఖ రాశారు. కాంగ్రెస్ అనగానే వైఎస్ గుర్తొచ్చినందుకు ధన్యవాదాలు, వైఎస్సార్ విషయంలో మీ వ్యాఖ్యలను ఖండిస్తున్నా వైఎస్సార్‌కు వైసీపీకి ఎలాంటి సంబంధం లేదు. వైఎస్ సిఎంగా ఉన్నప్పుడు మీపై ఎలాంటి కేసులు పెట్టలేదు. వైఎస్ కేసులు పెట్టమన్నారన్న పోలీస్ అధికారికి లై డిటెక్టర్ టెస్ట్ చేయాలి. పోలీసు అధికారి చెప్పింది నిజమైతే సిఎం రిలీఫ్‌ఫండ్‌కు లేదా స్వచ్ఛంద సంస్థకు రూ.10 కోట్లు ఇస్తా. వైఎస్ చనిపోయిన 17 ఏళ్ల తర్వాత కూడా ఆయనపై ఆరోపణలు చేయడం అవివేకం తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలంగా ఉందని అన్నారు.

## బీహార్‌లోని ఆస్పత్రి ఐసియులో అగ్నిప్రమాదం

### ఐదుగురు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**పాట్నా, జూన్ 4:** బీహార్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ఆస్పత్రి ఐసీయూలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా 20 మంది వరకూ తీవ్రంగా గాయ పడ్డారు. గురువారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ముజఫర్‌ఫూర్ జిల్లాలోని ఓ ఆస్పత్రి ఐసీయూలో గురువారం తెల్లవారుజామున 3.55 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో ఐసీయూలో 20 మంది దాకా పేషంట్లు ఉన్నారు. వారందరూ మంటల్లో చిక్కుకుపోయారు. ఆస్పత్రి సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. >>2



నీటికుంటవద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న పోలీసులు, స్థానికులు

## నీటికుంటలో నలుగురు చిన్నారుల మునక

### ఒంగోలు పరిధిలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో దుర్ఘటన

**ఒంగోలు క్రైమ్, జూన్ 4, ప్రభాతవార్త:** ఒంగోలు నగర పరిధిలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో గురువారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కరేటి అభిరామ్ (14), కరేటి సుశాంత్ (12), పొదిలి చిన్ను (11), ఇల్లా దినేష్ (10) అనే నలుగురు చిన్నారులు సమీపంలోని నీటి కుంట వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందారు. చిన్నారులు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. గాలింపు చేపట్టిన సమయంలో నీటికుంట ఒడ్డున వారిదుస్తులు, చెప్పులు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, గజఈతగాళ్లు సంఘటనా స్థలానికి చేరుకుని విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. తొలుత అన్నదమ్ములు కరేటి అభిరామ్, కరేటి సుశాంత్ మృతదేహాలను వెలికితీయగా, అనంతరం పొదిలి చిన్ను, ఇల్లా దినేష్ మృతదేహాలను కూడా నీటి కుంటలో గుర్తించి బయటకు తీశారు. చిన్నారుల మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిం >>2

# ఏడు దశల్లో 'సర్'

### 14వ తేదీలోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి
### రెండో దశలో ఇంటింటి సర్వేలు
### మూడో దశలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ
### ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ వెల్లడి



గురువారం తిరుపతిలో 'సర్' అమలుపై సమీక్ష నిర్వహిస్తున్న భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ తదితరులు

**తిరుపతి,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సంఘం 2026 మే 14న 20 రాష్ట్రాల్లో ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రకటించిందన్నారు. ఈకార్యక్రమం మొత్తం ఏడుదశల్లో నిర్వహించబడు తుందన్నారు. మొదటిదశలో శిక్షణ కార్యక్రమాలు, ఫారాల ముద్రణ వంటి సన్నాహక చర్యలు చేపట్టి జూన్ 14 నాటికి పూర్తి చేయనున్నారని, రెండో దశలో బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఒలు) ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిని బదిలీ చేయరాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. మూడో దశలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడతారని, ఒక పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా కొత్త >>2

## గాదె సాయికృష్ణను కోర్టులో హాజరు పర్చండి

### హెబియస్ కార్పస్ పిటిషన్‌లో ఆదేశాలిచ్చిన హైకోర్టు 6లో


వార్త

క్షమించడం, క్షమాపణ పొందడం ఒకే నాణేనికి రెండు వైపులు. వాటి మధ్య సమన్వయం సాధించడమే ముఖ్యమైన కర్తవ్యం.

-ఇ. గిబ్బన్


# నిర్లక్ష్యానికి పరాకాష్ట!

దేశ రాజధాని ఢిల్లీలో మెడికల్ టూరిజానికి ఏమాత్రం భద్రత ఉండదని అనుమానించే దుర్ఘటనకు బుధవారం రాజధానిలో జరిగిన అగ్నిప్రమాదం 21 మంది ప్రాణాలను బలితీసుకోవడం సాక్షీభూతమైంది.'అభివృద్ధి, సాంకేతిక పురోగతి గురించి గర్వంగా మాట్లాడుకునే సమాజంలో ఇప్పటికీ ప్రాథమిక భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యమే ఇలాంటి దుర్ఘటనలకు కారణమవడం విచారకరం. దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లోని 'ఫ్లోరిష్ స్టే' అనే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో బుధవారం ఉదయం 8:50 గంటలకు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గ్రౌండ్ ఫ్లోర్‌లోని 'లెమన్ గ్రీన్'రెస్టారెంట్ నుంచి మొదలైన మంటలు ఆరు అంతస్తులకు వ్యాపించాయి. ఎంతో మంది ప్రాణాలు సజీవ దహనమయ్యాయి. వారిలో ఎక్కువ మంది వైద్య సేవలు కోసం భారత్‌కు వచ్చిన విదేశీ అశ్రితులే. తీవ్రమైన మంటల మధ్యన భయంతో పైఅంతస్తు నుంచి కిందకు దూకుతున్న వీడియోలు అందరికీ ఎంతో హృదయ విదారకంగా అనిపించాయి. వారిని ఏ విధంగానూ రక్షించలేని పరిస్థితుల్లో ప్రత్యక్ష సాక్షులు కూడా విలవిల్లాడిపోయారు. ప్రమాద సమయంలో లాడ్జిలో ఉన్న వారంతా గాఢనిద్రలో మునిగి ఉన్నందున మృత్యువునుంచి తప్పించుకోలేకపోయారు. ఈ ఘటనలో అనేక మంది పొగతో ఉక్కిరిబిక్కిరై మరణించగా, కొందరు ప్రాణాలను కాపాడుకోవడానికిభవనంపై అంతస్తుల నుంచి దూకాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యవసర పరిస్థితుల్లో బయటపడేందుకు ఒక్క దారీ సరైనదిలేకపోవడం,ప్రత్యామ్నాయ మార్గమే ఏర్పాటులో లేకపోవడం, భవన యజమానులు భద్రతా నిబంధనలను పాటించకపోవడం, నిరంతర తనిఖీలలో లోపాలు ఉండటం వంటి అంశాలు ఈ విషాదానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. భవనానికి ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతి లేదు. ఇన్‌హౌస్ ఫైర్ ఫైటింగ్ వ్యవస్థ లేదు. పై అంతస్తులకు ఒకేదారిలో సాధారణ మెట్లు నిర్మితం, ఒకే ప్రవేశ నిష్క్రమణ ద్వారం మాత్రమే. ప్రాథమిక నివేదికల ప్రకారం భవనంలో సరైన అగ్నిమాపకభద్రతా ఏర్పాట్లు లేకపోవడం, ఒకే ప్రవేశ నిష్క్రమణ మార్గం ఉండటం వంటి అంశాలు ప్రాణనష్టాన్ని పెంచినట్లు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తులో భవనంలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు తగిన స్థాయిలో లేవని వెల్లడైంది. మృతుల్లో బంగ్లాదేశ్, నైజీరియా,మొజాంబిక్, లైబీరియా, తుర్క్‌మెనిస్తాన్ వాసులు ఉన్నారు. వారు దగ్గరలోని ఆస్పత్రిలో చికిత్స కోసం ఉండేవారు. అంటే ఈ ప్రాంతం 'మెడికల్ టూరిజం' కోసం వచ్చేవారికి ఆశ్రయం కల్పిస్తోందన్న జిజ్ఞాసఉంది. కానీ అక్కడ భద్రత శూన్యమనీ,అక్రమ నిర్మాణాలకు ఆశ్రయం ఇచ్చేవ్యవస్థలో మార్పురాకపోతే,మాలవియా నగర్‌లో ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరగవనే గ్యారంటీ ఏమీ లేదు. విచిత్రమే మిటంటే ఆ భవనానికి అగ్ని నుండి భద్రత కలిగించే ఒక్క జాగ్రత్త కూడా తీసుకోలేదు.మరి ఏలిన వారు ఏమి చేస్తున్నారో. తిలాపాపం తలో పిడికెడు అన్నట్లు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ వారి భాగస్వామ్యమూ ఈ హోటల్ అనుమతులలో నిర్లక్ష్యం ఉంది. ఆ హోటల్‌లో 20 గదులున్నాయి. కానీ కేవలం 6 గదులకు మాత్రమే అనుమతులున్నాయి. భవనయజమాని లోకేష్ బజాజ్‌ని అరెస్ట్ చేశారు. ఎంతోమంది బలైపోయిన ఒక సంఘటనలో భవన యజమానిని అరెస్ట్‌తో పోలీసుశాఖ, బాధ్యులైన ఇతర అధికారుల బాధ్యత తీరుతుందా.? ఇలాంటి ప్రమాదాల్లో ఒక అరెస్ట్ చేసేసి పోలీసులు చేతులుదులు పుకుంటారని మనకు తెలిసిందే. ఢిల్లీ అగ్నిప్రమాదం కేవలం ఒక ప్రమాదం కాదు, ఇది భద్రతా వ్యవస్థల్లో ఉన్న లోపాలపై ఒక హెచ్చరిక. పోయిన ప్రాణాలు తిరిగిరావు. అయితే వారి మరణాలు అధికారిక సమాజాన్ని తట్టి లేపాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, భద్రతపై రాజీ పడిన ప్రతి చోట మరో విషాదం పొంచి ఉందని ఈ ఘటన ప్రభుత్వాలకు గుర్తుచేస్తోంది. అగ్నిమాపక భద్రత నిబంధనలు ఉల్లంఘించే అన్ని గెస్ట్‌హౌస్‌లు, హోటళ్లను సీల్ చేయాలి. బాధ్యులపై ఢిల్లీ ప్రభుత్వం క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అన్ని వాణిజ్య భవనాలకు ఏటా ఫైర్ సేఫ్టీ ఆడిట్ చేయాలి. సర్టిఫికేట్ లేకపోతే కరెంట్ కట్, లైసెన్స్ రద్దు. అంతస్తుల పైన ఉన్న ప్రతి భవనానికి కనీసం 2వైపులా మెట్లు, ఫైర్ ఎస్కేప్ తప్పనిసరి చేయాలి.లేకపోతే అనుమతినీయకుండా నిబంధాలను రూపొందించుకోవాలి.ఫైర్ ఆఫీసర్ అనుమతిలేకుండా హోటల్ నడిపితే యజమానితో పాటు సంబంధిత అధికారిని కూడా బాధ్యులను చేయాలి.ఢిల్లీ టూరిజం, ఆస్పత్రులు విదేశీ రోగులకు భద్రత చెక్‌లిస్ట్ ఇవ్వాలి. అన్ని గెస్ట్ హౌస్‌లలో ఆటోమేటిక్ స్ప్రింక్లర్, స్మోక్ డిటెక్టర్ తప్పనిసరి. నానోసెన్సార్ల ద్వారా రియల్‌టైమ్ మానిటరింగ్. షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ లోపాలు అనేకఅగ్నిప్రమాదాలకు కారణమవుతున్నందున నిరంతర తనిఖీలు అవసరం. భవనం భద్రతా నిబంధనలు పాటించకపోతే, అవి ముందుగానే గుర్తించాల్సిన బాధ్యత తనిఖీ అధికారులపై కూడా ఉంటుంది. ఫైర్ సేఫ్టీ తనిఖీలు క్రమం తప్పకుండా జరిగి ఉంటే ప్రమాదం తీవ్రత తగ్గే అవకాశం ఉండేది.దేశంలో అనేకప్రాంతాల్లో భవననియమాలు, అగ్నిమాపక నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు తరచుగా వినిపిస్తుంటాయి. ఈ ఘటన కూడా అమలు లోపాలను బహిర్గతం చేసింది. దేశవ్యాప్తంగా హోటళ్లు, లాడ్జీలు, రెస్టారెంట్లలో భద్రతా తనిఖీలను తప్పనిసరి చేయడం కూడా అత్యవసరం.



తరచూ అబద్ధాలు చెప్పినందువల్ల ఒక్కోసారి నిజం చెప్పి కూడా ఎదుటి వారిని నమ్మించలేని పరిస్థితి తెచ్చుకుంటాం.

బైరన్



జ్ఞానం ఉపదేశాల వల్ల, ఉపన్యాసాలు వినడం వల్ల రాదు. అనుభవపూర్వకంగా మాత్రమే తెలిసేది.

మార్షల్

# ప్రజావాక్కు

### పతనమవుతున్న విలువలు

మనదేశంలో వినోదమే ప్రధానంగా సాగే టీవీ ఛానళ్ళలో ప్రసారం అయ్యేసీరియళ్ళలో విలువలు పతనమవుతున్నాయి. దేశంలోని అన్ని భాషలలో వచ్చే సీరియళ్ళు దాదాపుగా ఒకే మూస పద్ధతిలో ఉంటున్నాయి. ఈ సీరియళ్ళు ప్రముఖంగా పగ, ప్రతీకారం,ఈర్ష, ద్వేషం, మోసం, దగా, కుయుక్తులు, కుట్రలు, హత్యలు, దొంగవేషాలు, నమ్మించి మోసగించటం వంటికథాంశాలతో ఊదరగొడుతున్నాయి.వృద్ధులు,మహిళలు,పనీపాట లేనివారు ఇత్యాది వర్గాలు వీరి టార్గెట్. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా, ఆ ఛానల్ ఈ ఛానల్ అని లేకుండా అన్ని ఛానళ్ళలో వినోదరంగం ప్రజలను టీవీలకు అతుక్కుపోయేంతగా బానిసలను చేస్తోంది.టీవీ సీరియళ్ళలోని వివిధ భావోద్వేగాలు ప్రజలను ప్రభావితం చేస్తూ వారిని దుష్ట మార్గంలోకి లాగుతున్నాయి. ప్రజలు మానసిక రుగ్మతలు కలిగించే టీవీ సీరియళ్ళ జోలికి పోకుండా పుస్తక పఠనమో లేక కొత్త అభిరుచులను పెంచుకుంటూ వాటిలో నిమగ్నమై సమాజానికి తోడ్పాటు కాగలగాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### ప్రైవేట్ విద్యా సంస్థలు ఆగడాలు

ఈ ఏడాది మా విద్యాసంస్థలో మీ సర్వీసులు కొనసాగించాలంటే ఒక్కొక్కరూ ఖచ్చితంగా 20అడ్మిషన్లు చేయాలి. లేదంటే మీ సేవలు మాకు అవసరం లేదు అని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఆయా యాజమాన్యాలు లక్ష్యాలు నిర్దేశిస్తున్నాయని ప్రచారం కొనసాగుతుంది. దీంతో గ్రామాల్లో అడ్మిషన్ల వేటమొదలైంది.మా స్కూల్‌లో కాలేజీలో చేర్పించండి. మీ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. ఫీజు రాయితీలు కూడా కల్పించి నాణ్యమైన విద్య నందిస్తామంటూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకాలేజీల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు.

- కె. సతీష్, వరంగల్‌జిల్లా

### ఖాళీ సీట్లను భర్తీ చేయాలి

గురుకులాల్లో పనిచేస్తున్నలెక్చరర్స్,టీచర్స్,నాన్ టీచింగ్ స్టాఫ్, పిల్లలకు కూడా గురుకులాల్లో మిగిలిన సీటు, ఖాళీ సీట్లు భర్తీ చేయాలి. ప్రతి గురుకులం ప్రతి తరగతిలో సంవత్సరం మొత్తం సీట్లు మిగిలి ఉంటున్నాయి. వృధాగా ఉండే కంటే గురుకులాల్లో పని చేస్తున్న వారి పిల్లలకు ఇవ్వాలి.ఈసంవత్సరం మొత్తం భర్తీ చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### శిశు అక్రమ విక్రయాలు

రెండు తెలుగు రాష్ట్రాలలో దత్తత పేరిట యధేచ్ఛగా సాగుతున్న శిశు విక్రయాలను అడ్డుకోవడం అత్యవసర సామాజిక బాధ్యతగా మారింది. ఇటీవలి కాలంలో వెలుగుచూస్తున్న అక్రమ దత్తతలు,మధ్యవర్తుల మోసాలు,అంతరాష్ట్ర శిశు విక్రయ ముఠాల ఉదంతాలు ఈ సమస్య తీవ్రతకు అద్దం పడుతున్నాయి.సంతానం లేని దంపతుల ఆరాటాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని దళారులు రూ.లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు. సాంకేతికతను వాడుకుంటూ రహస్య సంప్రదింపుల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.పిల్లల దత్తతకు చట్టబద్ధమైన మార్గం ఒక్కటే. కేంద్ర ప్రభుత్వ సంస్థ కారా మహిళా, శిశుసంక్షేమ శాఖల ద్వారానే ఈ ప్రక్రియ జరగాలి. అక్రమ దత్తతలను అనుమతిస్తే బాలల అక్రమ రవాణా విపరీతంగా పెరిగిపోతుందని అత్యున్నతన్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ ముఠాల ఆటకట్టించడానికి ప్రభుత్వాలు, పోలీస్ యంత్రాంగం, ఫెర్టిలిటీ కేంద్రాలు, అంగన్వాడీలు సమన్వయంతో పనిచేయాలి. ప్రైవేటు ఆసుపత్రులలో జనన రికార్డులను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద కేసులపై గట్టి నిఘా పెట్టాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జీతాలలో కోత విధించాలి

ఈ మధ్య కొన్ని ఐటీ దిగ్గజ సంస్థలు సైతం తమకు లాభాలు తగ్గిపోతున్నాయని వేల మంది ఐటీ వుద్యోగుల్ని ఆగమేఘాల మీద తొలగించి వేస్తున్నాయి. వారికి తగిన పరిహారం కూడా చెల్లిస్తున్నామని సంస్థలు ప్రకటిస్తున్నాయిగాని, సంవత్సరాల తరబడి ఆ కంపెనీ వృద్ధికి సేవచేసి జీవితంలో స్థిరపడుతున్న వేళయుజ్ అండ్రతో అన్నవిధంగా వున్న పళంగా వారి వుద్యోగాలు తొలగించటం అన్యాయం.గొప్పలకోసం పెద్ద వేతనాలు ఇస్తున్న ఈ సంస్థలు తమ నష్టాలను తొలగించుకోవాలని భావిస్తే వుద్యోగులను తొలగించే బదులు వారి వేతనాలపై కోత విధించవచ్చు.

- టి. సాంబశివరావు, గుంటూరు

### గందరగోళానికి గురి చేయొద్దు

ఇటీవల ప్రతి విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడం సర్వసాధారణమైపోయింది.నూతన పెన్షన్లు, దరఖాస్తులు అంటూ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినప్పటికీ మీసేవ, నెట్ సేవ సెంటర్లు ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తూ గందరగోళానికి గురి చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి విధానాలను అరికట్టితేనె మేలు జరిగే అవకాశం.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# తరుముతున్న పర్యావరణ సంక్షోభం!

**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అభివృద్ధిని కేవలం ఆర్థిక వృద్ధిగా చూడలేదు. ఆయన దృష్టిలో అభివృద్ధి అంటే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ అని చెప్పారు. అడవులను కోల్పోయేది ఎక్కువగా గిరిజన సమాజాలే. లాభాలు పొందేది ప్రధానంగా పెద్ద పెట్టుబడిదారులు.ఈ అసమానత అంబేద్కర్ ఊహించిన ప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు విరుద్ధం. అభివృద్ధి అవసరమే కానీ ప్రకృతిని నాశనం చేసే అభివృద్ధి చివరికి సమాజాన్నే నాశనం చేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులు రావాలి, పరిశ్రమలు రావాలి, ఉద్యోగాలు పెరగాలి. అయితే ఇవన్నీ ప్రకృతి పరిరక్షణ, గిరిజన హక్కులు,పర్యావరణ న్యాయం అనే మూడు సూత్రాలపై ఆధారపడి ఉండాలి. పర్యావరణ సంక్షోభం అనేది చెట్లకొరత సమస్య కాదు, అది రాజకీయ సంకల్పం, కార్పొరేట్‌ల బాధ్యత, ప్రజల అవగాహన, యువత చైతన్యం, భవిష్యత్ తరాల మనుగడకు సంబంధించిన సమస్య.**



డాక్టర్ ఎ. భాగ్యరాజ్

ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచం పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. పాఠశాలల్లో మొక్కలు నాటడం, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రమాణాలు చేయడం, రాజకీయ నాయకులు ఫోటోలు దిగడం, కంపెనీలు ప్రకటనలు విడుదల చేయడం హంగు ఆర్భాటాలతో జరుగుతున్నాయి. అయితే దేశంలో పర్యావరణం నిజంగా రక్షించబడుతోందా? అని చూస్తే దేశంలో వాయుకాలుష్యం పెరుగుతోంది, నదులు, సరస్సులు కలుషితమవుతున్నాయి. క్రమంగా అడవులు తగ్గుతున్నాయి, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి, వాతావరణ మార్పుల కారణంగా తీవ్ర ఉష్ణోగ్రతలు, వరదలు,కరవులు, అకాల వర్షాలు పెరుగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ నేడు ప్రకృతి సమస్య కాదు. ఇది దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక, ఆరోగ్య, జాతీయ భద్రత సమస్యగా మారింది. భారతదేశం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభం ప్రముఖంగా, భారత్ గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని వేడి తరంగాలను ఎదుర్కొంటోంది. ఢిల్లీ, రాజస్థాన్ ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి, ప్రతి సంవత్సరం వేలాదిమంది వడదెబ్బలతో బాధపడుతున్నారు, వ్యవసాయ దిగుబడులు తగ్గిపోతున్నాయి. భారత్ ప్రపంచ జనాభాలో 18 శాతం కలిగి ఉన్నా, ప్రపంచ మంచినీటి వనరుల్లో కేవలం 4 శాతం మాత్రమే ఉంది. ఇప్పటికేఅనేక నగరాలలో నీళ్లలేని పరిస్థితిని చూస్తున్నాము. పలు అధ్యయనాల ప్రకారం 2030 నాటికి మరింత ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నాయి. ఇక వాయు కాలుష్యానికి వస్తే ప్రపంచంలో అత్యధిక కాలుష్య నగరాల జాబితాలో అనేక భారత నగరాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా రాజకీయ నాయకుల పాత్రని చుస్తే ప్రతి ఎన్నికల సమయంలో అభివృద్ధి పేరుతో భారీ ప్రాజెక్టులు ప్రకటిస్తారు. కానీ ఎన్ని ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సక్రమంగా తీసుకుంటున్నారు? ఎన్ని అడవులు నాశనం అవుతున్నాయి? ఎన్ని నదులు పారిశ్రామిక కాలుష్యానికి బలవుతున్నాయి? ఇలా చూస్తుంటే చాలా సందర్భాల్లో రాజకీయ వ్యవస్థకు పర్యావరణం కంటే తక్షణ ఎన్నికల లాభాలే ముఖ్యమవుతున్నాయి. ప్రస్తుతం అండమాన్, నికోబార్ దీవులలో అడవుల విధ్వంసానికి ప్రధాన కారణం, వివాదాస్పదమైన రూ. 72,000-81,000 కోట్ల 'గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్టు' ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు 160 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇది రాబోయే రెండు దశాబ్దాలలో, దీని కారణంగా సుమారు 7 నుండి 10 లక్షల చెట్లు నరికివేయబడతాయని అంచనా. అలానే ఛత్తీస్గఢ్, మణిపూర్ రాష్ట్రాలలో కూడా అటవీ ప్రాంతం గనులకోసం కనుమరుగుకాబోతున్నాయి. పర్యావరణ పరిరక్షణ కంటే 'వ్యాపారం చేసే సౌలభ్యం'కు ప్రాధాన్యతనిచ్చినందుకు, ముసాయిదా పర్యావరణ ప్రభావ అంచనా (ఈ.ఐ.ఏ) నోటిఫికేషన్ 2020 పర్యావరణవేత్తలు పౌరసమాజం నుండి తీవ్రవిమర్శలను ఎదుర్కొంది. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ రాజకీయాలు అభివృద్ధి పేరుతో విధ్వంసము సృష్టిస్తోంది. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ రాజకీయాలు అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నాయి. కార్పొరేట్ రంగం ఆర్థికాభి వృద్ధి దేశానికీ అవసరం. కానీ





నియంత్రణ లేకుండా జరిగే అభివృద్ధి పర్యావరణానికి ముప్పుగా మారుతుంది. ప్రధానంగా గనుల తవ్వకాలు, అడవుల విధ్వంసం,గిరిజనుల నిర్వా సనం, భూగర్భ జలాల కలుషితం, పారిశ్రామిక కాలుష్యం, నదుల్లో వ్యర్థాల విడుదల చేయడం, భూమిని,గాలిని కలుషితం చేస్తున్నారు. అనేక కంపెనీలు 'గ్రీన్, సస్టైనబుల్'అనే ప్రచారం చేస్తాయి. కానీ వాస్తవంలో అధిక కర్బనఉద్గారాలు విడుదల చేయడం, అధిక నీటి వినియోగం, ప్లాస్టిక్‌వ్యర్థాలు ఇలా కొనసాగుతూనే ఉంటాయి. నేటి జెన్ జి (భవిష్యత్తు తరం) అంటే 1997-2012 మధ్య జన్మించిన వారు,భారత జనాభాలో కీలక శక్తి వారే. భవిష్యత్ ఓటర్లు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విధాన నిర్ణేతలు వారే. సోషల్ మీడియా ద్వారా పర్యావరణ అవగాహనను, ప్రజా ఒత్తిడిని, సమా చార వ్యాప్తి వేగంగా చేయగలరు.వినియోగదారులు ఏ ఉత్పత్తులు కొనాలి? ఏ కంపెనీలను బహిష్కరించాలి? అనేది భవిష్యత్తు తరం నిర్ణయించగలదు. ఉదాహరణకు కాక్రోచ్ పార్టీ సోషల్ మీడియాలో చేసిన సవాలునుచూశాం. భవిష్యత్తులో యువత పర్యావరణ విధానాలను వాతావరణ చర్యలను ప్రభావితం చేయగల స్థితికి రావాలి. చాలామంది యువత డి.పిలు మార్చడం, హ్యాష్‌ట్యాగ్ పోస్టులు పెట్టడం వరకే పరిమితం అవుతున్నారు. కానీ అసలు అవసరం ఏమిటంటే స్థానిక ఉద్యమాలు, చెరువుల పరిరక్షణ, చెట్ల సంరక్షణ, సమాచార హక్కువినియోగం, ప్రజా సమస్యల్లో, విచారణలో పాల్గొనడం అవసరం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 48ఎ ప్రకారం రాష్ట్రం పర్యావరణాన్ని రక్షించాలి. ఆర్టికల్ 51ఎ(జి)ప్రకారం ప్రతి పౌరుడు ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉంటాడు. అంటే పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. ప్రజలరాజ్యాంగ విధి కూడా. అభివృద్ధి, పర్యావరణంపై చర్చ సందర్భాలలో అభివృద్ధి కావాలంటే కొంత పర్యావరణ నష్టంతప్పదుఅనేది కొంత వరకు నిజం. కానీ సరైన ప్రశ్న ఏంటంటే ఏ అభివృద్ధి? ఎవరి కోసం? ఎంత నష్టం? ఒక పరిశ్రమ 1000 ఉద్యోగాలు ఇస్తే, లక్షల మందికి నీటిసమస్య తెస్తే, ఆరోగ్య సమస్యలు తెస్తే,అది నిజమైన అభివృద్ధి కాదనిప్రశ్నించాలి. 2047 నాటికీ భారతదేశంలో ఇప్పటిలాగే కొనసాగితే నీటి కొరత, తీవ్ర ఉష్ణోగ్రతలు,ఆహారసంక్షోభం, కాలుష్య వ్యాధులు పెరుగుతాయి. దేశం సుస్థిరమైనఅభివృద్ధి కోసం పునరుత్పాదక ఇంధనం, వర్షపు నీటిసంరక్షణ, పట్టణ ప్రణాళిక, అడవుల విస్తరణ వైపువెళితే గ్రీన్ ఉద్యోగాలుపెరుగుతాయి. మనదేశంలో పర్యావరణ రక్షణకు పర్యావరణ నేరాలకుకఠిన శిక్షలు విధించడం, అడవుల సంరక్షణకు రాజకీయ ప్రమేయం లేకుండా స్వతంత్ర కమిషన్ ఏర్పాటుచేయడం, కాలుష్య పరిశ్రమలపై కఠిన నియంత్రణ, పర్యావరణ డేటాను ప్రజలకు అందుబాటు ఉంచడం, పాఠశాలల్లో పర్యావరణ విద్యను ఆచరణాత్మకంగా చెయ్యడం,యువతకు గ్రీన్ వాలంటీర్ కార్యక్రమాలు స్థానిక సంస్థలకు అధిక అధికారాలు ఇవ్వడం, క్లైమేట్ బడ్జెట్ ప్రవేశపెట్టడం, పాశ్చాత్య దేశాలలో లాగా సమాజంలో సామూహిక సేవలు పెంచి, సామాజిక పర్యావరణ స్పృహను పెంచడం అవసరం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభివృద్ధిని కేవలం ఆర్థిక వృద్ధిగా చూడలేదు. ఆయన దృష్టిలో అభివృద్ధి అంటే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ అని చెప్పారు. అడవులను కోల్పోయేది ఎక్కువగా గిరిజన సమాజాలే. లాభాలు పొందేది ప్రధానంగా పెద్ద పెట్టుబడిదారులు.ఈ అసమానత అంబేద్కర్ ఊహించినప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు విరుద్ధం. అభివృద్ధి అవసరమే కానీ ప్రకృతిని నాశనం చేసే అభివృద్ధి చివరికి సమాజాన్నే నాశనం చేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులు రావాలి, పరిశ్రమలు రావాలి, ఉద్యోగాలు పెరగాలి. అయితే ఇవన్నీ ప్రకృతి పరిరక్షణ, గిరిజన హక్కులు,పర్యావరణ న్యాయం అనే మూడు సూత్రాలపై ఆధారపడిఉండాలి. పర్యావరణ సంక్షోభంఅనేది చెట్ల కొరత సమస్య కాదు,అది రాజకీయ సంకల్పం, కార్పొరేట్‌ల బాధ్యత, ప్రజల అవగాహన, యువత చైతన్యం, భవిష్యత్ తరాల మనుగడకు సంబంధించిన సమస్య. ●

# తెలంగాణలో మరో విస్మృత యోధుడు



కొదాటి ప్రదీప్

'తెలంగాణ షైనింగ్' అనే పదం ఈరోజు హైదరాబాద్లో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. అయితే, ఈ దక్షిణ భారత నగరంలోని 70 లక్షల జనాభాలో చాలా మందికి, ఈ ప్రాంతానికి రాష్ట్ర హోదా అంత సులభంగా రాలేదనే విషయం మసకబారిపోయింది. 1960 చివరి దశలో, 1970 ప్రారంభంలో చదువులు పూర్తిచేసిన హైదరాబాద్ యువతకు 'తెలంగాణ ఆందోళన ఇప్పటికీ గుర్తుండే ఉంటుంది. ఆ కాలంలో ఉపవాస దీక్షలు,హింస, పోలీసుల కాల్పులు ఎన్నో ప్రాణాలను బలితీసుకున్నాయి. అప్పటి ప్రజాదరణ పొందిన నేత ఎం. చెన్నారెడ్డి పేరు కాలక్రమేణా ప్రజల మదిలో మసకబారిపోయినా, తెలంగాణ ప్రజల అసంతృప్తి మాత్రం ఆగలేదు. ప్రత్యేక తెలంగాణ కోసం ఉన్న న్యాయమైన డిమాండ్ ఎంతోకాలం కలగానే మిగిలింది. 2000లో ఉద్యమం మళ్లీ ఊపందుకున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం 2014జూన్లోనే నిజమైంది. ప్రత్యేక తెలంగాణ కోసం దశాబ్దాలపాటు సాగిన పోరాటానికి అనేకప్రముఖుల పేర్లు అనుబంధమయ్యాయి.అయితే, అందులో ఒక ముఖ్యమైన పేరు మాత్రం విస్మరించబడింది దివంగత ఎం. కమాలుద్దీన్ అహ్మద్.తెలంగాణ ఆర్థిక వెనుకబాటుతనాన్ని మొదటగా ప్రస్తావించిన స్వరాల్లో ఆయన ఒకరు.రాజకీయ కేంద్రంగా ఉన్న హైదరాబాద్ నుంచిఉద్యమం నడిపిన చాలామందికి భిన్నంగా, కమాలుద్దీన్‌గ్రామీణ తెలంగాణ మట్టిలో పెరిగిన వ్యక్తి. అదే ఆయనకుప్రజలతో బలమైన అనుబంధాన్ని ఇచ్చింది. 1960 ప్రారంభంనుంచి 1990 వరకు కమాలుద్దీన్ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేశారు. ఆయన 1962,1967లో తెలియాల్ జనగామ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980, 1989, 1991-96 మధ్య వరంగల్/హన్మకొండ నుంచి ఎంపీగా సేవలందించారు. అనంతరం కేంద్రంలో పౌర సరఫరాలు, ప్రజాపంపిణీ శాఖల సహాయ మంత్రిగా, అలాగే వాణిజ్య శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. 1985-89 మధ్య నాఫెడ్ చైర్మన్గా ఉన్నప్పుడు, స్థానిక సమస్యలకు కేంద్ర స్థాయిలో ప్రాధాన్యం కల్పించారు. 1994లో అప్పటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తెలంగాణ ఎండబారిన భూములకు సాగునీటి ప్రాజెక్టులపై కమాలుద్దీన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా కరీంనగర్ వరంగల్ ప్రాంతం పచ్చదనాన్ని సంత రించుకోవడంలో ఆయన కృషి ఎంతో




ఎం. కమాలుద్దీన్ అహ్మద్

ఉంది. అత్యంత ముఖ్యంగా, భారత స్వాతంత్ర్య 50వ వార్షికోత్సవ సందర్భంగా 1997సెప్టెంబర్ 1న లోక్‌సభలో జరిగిన చర్చల్లో, 'నిజమైన తెలంగాణ' వెనుకబాటుతనాన్ని కమాలుద్దీన్ బలంగా ప్రస్తావించారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే తెలంగాణ ఎలా అన్యాయానికిగురైందో వివరించారు. ఇది అవకాశవాది రాజకీయ నాయకుడి స్వరం కాదు. తెలంగాణ నేల కొడుకుది. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రత్యేక తెలంగాణ కోసం పిలుపునివ్వడానికిదాదాపు పదేళ్ల ముందే ఆయన ఈ స్వరాన్ని వినిపించారు.అయితే, పార్లమెంటులో చేసిన ఆ బహిరంగ ప్రస్తావన ఆయనకు చేదు అనుభవాలను తెచ్చింది. తెలంగాణ కోసం పోరాడిన చరిత్రలో ఆయన పాత్రను గుర్తించకపోవడమే కాకుండా, ఆయనను అవమానించే ప్రయత్నాలు జరిగాయి. 1997 తర్వాత ఆయనకు దగ్గరగా ఉన్నఅనేకమంది సహచరులు, మిత్రులు ఆయనను దూరం పెట్టారు. చాలామంది ప్రత్యేక తెలంగాణ వ్యతిరేక వాదనకు మద్దతు పలికారు.1998/99 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓటమి ఈ నిరాశకు ప్రతిబింబం. సన్నిహితుల ప్రవర్తనతో తీవ్రంగా కలత చెందిన కమాలుద్దీన్ రాజకీయాల నుంచి ముందుగానే విరమణ చేశారు. తెలంగాణలో ఆయనకు తగిన గుర్తింపు తగ్గినా, 2001లో ఆయన ప్రణాళికా సంఘం సభ్యుడయ్యారు. రాజకీయ దూరదృష్టితో పాటు, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో పాండిత్యం కలిగిన పండితుడిగా కూడా ఆయన పేరు పొందారు. ఆయన సరళ స్వభావం రాజకీయ వర్గాలన్నింటికీ ఆయనను దగ్గర చేసింది.మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి ఆయనను 2002-04 మధ్య సౌదీ అరేబియాకు భారత రాయబారిగా నియమించారు. తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఇలాంటి నాయకుడికి జరిగిన అన్యాయం మాటల్లో చెప్పలేనిది. కీర్తి రావలసిన చోట దక్కకపోవడం సాధారణమే అయినా, ఇంతటి సేవ చేసిన నాయకుడిని చరిత్ర నుంచి చెరిపేయాలనే ప్రయత్నం మాత్రం కక్షసాధింపుగా భావించాల్సిందే. 2018 సెప్టెంబర్లో కమాలుద్దీన్ మరణించినప్పుడు జరిగిన ఘటన మరింత బాధాకరం. హైదరాబాద్లో ఆయనకురాష్ట్ర అంత్యక్రియలు నిర్వహించలేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జీవితాంతం పోరాడిన నేతకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదు. మరింత విచారకరం ఏమిటంటే, ఈ నిర్లక్ష్యం పెద్దగా ఎవరినీ కదిలించలేదు. ఇప్పుడు తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఈ సమయంలో, కమాలుద్దీన్ అహ్మద్‌కు తగిన గౌరవం,గుర్తింపు ఇవ్వడానికి మంచి అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమ చరిత్ర ఆయన పేరు లేకుండా అసంపూర్ణంగానే మిగులుతుంది. ప్రాంతీయ గుర్తింపు ఆర్థిక అభివృద్ధి కోసం పోరాడిన ఈ నిస్వార్థ యోధుడి సేవలు చిరస్మరణీయమైనవి. ●

# ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్న యుద్ధాలు

ఫిరోజ్ ఖాన్

అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు కేవలం రెండు దేశాల మధ్య ఘర్షణగా మాత్రమే కాకుండా, ప్రపంచ శక్తి సమీకరణాలను ప్రభావితం చేసే కీలక పరిణామంగా మారుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం, మధ్యప్రాచ్య అస్థిరత, ఇండోపసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న పోటీ వంటి అంశాల మధ్య ఈ పరిణామాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా తన సాంకేతిక ఆధిక్యంతో ఆధిపత్యం సాధిస్తుందని భావించినప్పటికీ, ఇరాన్ అనుసరిస్తున్న వ్యూహాలు పరిస్థితులను క్లిష్టతరం చేస్తున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. అమెరికా సైన్యం గర్వకారణంగా భావించే స్టెల్త్ ఫైటర్ జెట్ల సామర్థ్యం ఈ ఘర్షణలో చర్చనీయాంశంగా మారింది. కొన్ని అంతర్జాతీయ నివేదికల ప్రకారం, ఇరాన్ తన వద్ద ఉన్న పాత తరహా క్షిపణి వ్యవస్థలతో కూడిన వ్యూహాల ద్వారా స్టెల్త్ టెక్నాలజీకి సవాళ్లు విసురుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పద్ధతుల ప్రాముఖ్యత పెరుగుతోందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అయితే, ఇలాంటి సంఘటనలపై అధికారిక ధృవీకరణలు పరిమితంగానే అందుబాటులో ఉన్నాయి.అయినప్పటికీ, స్టెల్త్ టెక్నాలజీ పూర్తిగా అజేయం కాదన్న అభిప్రాయం రక్షణ వర్గాల్లో వినిపిస్తోంది. ఇరాన్ తన పరిమిత వనరులతో కూడిన సమన్వయ వ్యూహాల ద్వారా అమెరికా వైమానిక ఆధిపత్యాన్ని సవాలు చేస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో వైమానిక యుద్ధ స్వరూపం మారే అవకాశాన్ని సూచిస్తున్నాయి.ఆధునిక యుద్ధాల్లో మానసిక ఒత్తిడి కూడా ఒక కీలక ఆయుధంగా మారుతోంది. 'డర్టీ బాంబ్' వంటి ముప్పుల గురించి వినిపించే హెచ్చరికలు ప్రత్యర్థి సేనలపై భయాన్ని సృష్టించగలవని నిపుణులు భావిస్తున్నారు. ఇవి వాస్తవ వినియోగం కంటే వ్యూహాత్మక ఒత్తిడిని పెంచే సాధనాలుగా పరిగణించబడతాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవడం మరింత క్లిష్టంగా మారుతుంది. రక్షణ వ్యవస్థలు ఈ తరహా ముప్పులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో అడ్డుకోవడం సవాలు



గా మారుతుందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భయం కూడా యుద్ధ వ్యూహంలో భాగమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇరాన్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పబడుతున్న హైపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థలు ప్రపంచ రక్షణ రంగంలో చర్చకు దారితీస్తున్నాయి. ఈ క్షిపణులు అధిక వేగంతో ప్రయాణిస్తూ లక్ష్యానికి చేరుకునే సమయంలో దిశ మార్చుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని నివేదికలు సూచిస్తున్నాయి. అమెరికా రక్షణ వ్యవస్థలు ఈ తరహా సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో కొత్త పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పూర్తిస్థాయి సమర్థతపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. వేగం, మెన్యువరబిలిటీ కలయిక భవిష్యత్తు యుద్ధాల్లో కీలకంగా మారుతుందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. పరిణామాలు ప్రపంచ రక్షణ వ్యూహాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఆధునిక యుద్ధాల్లో ఆర్థిక అంశం కీలకంగా మారుతోంది. కొన్ని ప్రాథమిక అంచనాల ప్రకారం,తక్కువ ఖర్చుతో రూపొందించే డ్రోన్లు, క్షిపణులు ఖరీదైన రక్షణ వ్యవస్థలకు సవాళ్లు విసురుతున్నాయి. అధిక వ్యయంతో కూడిన ఇంటర్‌సెప్టర్ మిస్సైళ్లను ఉపయోగించి తక్కువ విలువ గల లక్ష్యాలను అడ్డుకోవాల్సిన పరిస్థితి ఆర్థిక ఒత్తిడిని పెంచుతోందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఇరాన్ అనుసరిస్తున్న తక్కువ ఖర్చు, గరిష్ట ప్రభావం వ్యూహం ఈ సందర్భంలో ప్రాధాన్యం పొందుతోందని నిపుణులు చెబుతున్నారు. గల్ఫ్ ప్రాంతంలోని పరిణామాలు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఖచ్చిత గణాంకాలు అధికారికంగా వెలువడే వరకు అంచనాలను జాగ్రత్తగా పరిగణించాల్సి ఉంటుంది. యుద్ధం ఇప్పుడు కేవలం సైనిక పోరాటమే కాకుండా ఆర్థిక పోటీగా కూడా మారుతోంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు యుద్ధాలు కేవలం సైనిక శక్తితోనే నిర్ణయించబడవని స్పష్టంగా సూచిస్తున్నాయి. వ్యూహాత్మక చాతుర్యం, మానసిక ప్రభావం, ఆర్థిక సమర్థత కలిసి ఫలితా లను ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్ తన వ్యూహాలతో కొంత మేర పైచేయి సాధించిందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నప్పటికీ, తుది ఫలితం ఇంకా స్పష్టంగా లేదు. భవిష్యత్తులో యుద్ధాల దిశను ఈ పరిణామాలు ప్రభావితం చేసే అవకాశముంది. ●

# తిరుమల సమాచారం



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం

**తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు భక్తులైన దాతలు తమశంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న అన్నప్రసాదం ట్రస్ట్‌కు గురువారం రూ.20లక్షలు విరాళాలందాయి. హైదరాబాద్‌కు చెందిన దాతలు సంజయ్ బాబు రూ.10 లక్షలు, హోమిసెల్స్ అధినేత హర్షవర్ధన్ బాబు మరో రూ.10 లక్షలు విరాళంగా అందించారు. విరాళం చెక్కులను తిరుమలలో టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. శ్రీవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.



## టిటిడి ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.20 లక్షలు విరాళం

తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రాణరక్షక వైద్యసేవలు అందిస్తున్న వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్ (ప్రొడక్ట్స్) ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పల్లమాల సుధాకర్, కులశేఖర్ ఇద్దరూ రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళానికి సంబంధించిన డిడిని తిరుమలలో గురువారం దాతలు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందించారు. సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని టిటిడి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఉదారంగా విరాళం అందించడం తో దాతను అభినందించారు. తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులు రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆయన మనవరాలు కుప్పాల దర్శన పేరుతో అందించిన ఈ విరాళానికి సంబంధించిన డిడిని తిరుమలలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి గురువారం అందించారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ చిన్నారి దర్శనను ఆశీర్వదించి, సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని టిటిడి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఉదారంగా విరాళం అందించిన కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులను అభినందించారు. టిటిడి చేపడుతున్న వైద్య, మానవతా సేవలకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం మరెందరికో ప్రాణదానంగా నిలుస్తోందన్నారు.



## 26నుండి శ్రీవారి జ్యేష్ఠాభిషేకం

**తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్ మాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఈనెల 26వ తేదీ మంగళవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 28వ తేదీ గురువారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారు కవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్ నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

### తిరుమలలో కర్ణాటక విశ్రాంతి గృహాల సముదాయాలకు

## గౌరవాధ్యక్షుడుగా దివాకర్‌రెడ్డి



**తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి బోర్డు సభ్యుడు, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డిని తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్, కర్ణాటక కళ్యాణ మండపాల సముదాయాల ఉద్యోగస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ నాయకుడు కిరణ్ రాయల్‌తో కలిసి వెళ్లిన ఉద్యోగులు, తుడా ఛైర్మన్‌కి పుష్పగుచ్ఛం అందించారు. తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్ కళ్యాణ మండపాలకు సంబంధించిన ఉద్యోగస్తుల నివాస సముదాయాలకు, ఉద్యోగ సంఘానికి గౌరవాధ్యక్షుడుగా వ్యవహరించాలని దివాకర్ రెడ్డిని కోరారు. తమకు అండగా ఉంటూ, ఉద్యోగుల సంక్షేమానికి తమ సముదాయం అభివృద్ధికి తగిన సహకారం అందించాలని ఈ సందర్భంగా వాళ్ళు తుడా ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గెస్ట్ హౌస్ కళ్యాణ మండపాల ఉద్యోగస్తులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంకు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ గాయకుడు, పద్మవిభూషణ్ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. "తన మధుర గాత్రంతో కోట్లాది మంది హృదయాలను గెలుచుకుని, సంగీత ప్రపంచానికి స్వరాభిషేకం చేసిన ఆయన చిరస్మరణీయుడు. తెలుగు భాష ఉన్నంతకాలం ఆయన జీవించే ఉంటారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పాడిన వేలాది పాటల రూపంలో ఎప్పటికీ మన గుండెల్లో జీవించే ఉంటారు. ఆ గాన గంధర్వుడికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ పోస్టులో పేర్కొన్నారు.

# మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం

- తక్షణమే పుష్కరాల ఏర్పాట్లకు దేవాదాయ శాఖ బ్లూప్రింట్ సిద్ధం చేయాలి
- ఆరు జిల్లాల్లో నది పరీవాహక ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం
- మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- అధికారులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిశానిర్దేశం



**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న గోదావరి పుష్కరాలను దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచే విధంగా, మహా కుంభమేళా తరహాలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పుష్కరాల నిర్వహణకు సంబంధించి సమగ్ర బ్లూప్రింట్‌ను అత్యవసరంగా సిద్ధం చేసి ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కోసం చేపట్టాల్సిన అన్ని అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల్లోని పుష్కర ఘాట్ల నిర్మాణాపు పనులు, మరమ్మతులు, విస్తరణ, పరిశుభ్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, భక్తుల వసతి, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. త్వరలోనే ఆయా జిల్లాల కలెక్టర్లు, స్థానిక శాసనసభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి పుష్కర ఘాట్లను స్వయంగా పరిశీలించనున్నట్లు తెలిపారు.

ఆరు జిల్లాల దేవాదాయ శాఖ అధికారులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని ఆలయాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో స్థానిక శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు సాంప్రదాయ, ఆధ్యాత్మిక సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు పిండప్రదాన కార్యక్రమాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆనం సూచించారు. ఇందుకు అవసరమైన వేద పండితులు, అర్చకులు, బ్రాహ్మణుల సంఖ్యపై అంచనాలు రూపొందించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

అలాగే శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆరు జిల్లాల్లోని ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించి స్థానిక శాసనసభ్యుల నుంచి ప్రతిపాదనలు స్వీకరించి వాటిని ప్రాధాన్యత ఆధారంగా అమలు చేయాలని సూచించారు.

గోదావరి నది రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న మంత్రి, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మరియు అధికారులతో త్వరలో సమావేశమై పరస్పర సహకారంతో ఉభయ రాష్ట్రాల్లో గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పుష్కరాల నిర్వహణలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, రోడ్లు భవనాలు, విద్యుత్, పర్యాటక తదితర శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకలను విజయవంతం చేయడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రతి నెలా గోదావరి పుష్కరాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. చేపడుతున్న పనుల పురోగతిపై అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

గోదావరి పుష్కరాలు రాష్ట్ర ప్రతిష్టకు అద్దం పట్టే మహత్తర ఆధ్యాత్మిక ఉత్సవంగా నిలిచేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్ లాల్, దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, రాష్ట్ర దేవాలయ పరిపాలన సంస్థ (శిక్షణ సంస్థ) ముక్తేశ్వరరావు, అదునపు కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్, దేవదాయ చీఫ్ ఇంజనీర్ శేఖర్, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా నివారణపై దృష్టి

## ఎన్‌సి, ఎస్‌టి చైర్మన్ అంతర్‌సింగ్ ఆర్య




**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతాల్లో తీవ్రంగా ఉన్న సికిల్‌సెల్ అనీమియా నివారణపై ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ (ఎన్‌సిఎస్‌టి) చైర్మన్ అంతర్‌సింగ్ ఆర్య తెలిపారు. గురువారం విజయవాడలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ తనతోపాటు కమీషన్ సభ్యులు రాష్ట్రంలోని పలు గిరిజన ప్రాంతాల్లో పర్యటించి సంక్షేమ కార్యక్రమాల అమలు, రాజ్యాంగపరమైన రక్షణలు, ఉద్యోగుల సమస్యలపై ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. గిరిజనుల హక్కులను పరిరక్షించటం, అభివృద్ధి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయటం లక్ష్యంగా తాము పర్యటనలు చేసినట్లు పేర్కొన్నారు. సమీక్షలకు ముందు మూడురోజులపాటు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో పర్యటించి ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు, ప్రజలతో సమావేశం అయినట్లు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో తీవ్రంగా ఉన్న సికిల్‌సెల్ అనీమియా నివారణకు అవగాహనా సదస్సులు నిర్వహించటంతోపాటు, కళాశాలల్లో విద్యార్థులతో యువసంవాద్ కర్యాక్రమాలు నిర్వహిస్తూ యువతలో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాము సేకరించిన ప్రజాభిప్రాయాలను సమగ్ర నివేదిక రూపంలో ముఖ్యమంత్రికి అందచేస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి అధ్యక్షతన జరుగబోయే రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో గిరిజనుల సమస్యలు, పెసా చట్టం అమలు, సికిల్‌సెల్ అనీమియా నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చిస్తామని చైర్మన్ అంతర్‌సింగ్ ఆర్య తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి యం.యం.నాయక్, డైరెక్టర్ భార్గవి, కమీషన్ సభ్యులు జటోతు హుస్సేన్, నిరుపమ్ చక్మా, కమీషన్ కార్యదర్శి ప్రశాంతకుమార్‌సింగ్, డైరెక్టర్ డాక్టర్ పి.కళ్యాణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నూతన బిటి పత్తి విత్తనాలు

- అధిక దిగుబడులు అందించే సరికొత్త పత్తి రకం

**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఆంగ్రూ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన నూతన బీటీ పత్తి రకం 'లాం బీజీ టూ2208 (ఆదిత్య బీజీ2)' విత్తనాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంగ్రూ ఉపకులపతి డా. పాలడుగు వెంకట సత్యనారాయణతో కలిసి మంత్రి ఈ విత్తనాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రైతులు ప్రతి సంవత్సరం ప్రైవేట్ కంపెనీల నుంచి అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు చేపడుతున్న పరిశోధనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. పత్తి విత్తనాల్లో కల్తీ సమస్యల వల్ల రైతులు నష్టపోతున్న నేపథ్యంలో, ఆంగ్రూ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ నూతన రకం రైతులకు భరోసానిచ్చేలా ఉందన్నారు. బీటీ సాంకేతికతపై పేటెంట్ హక్కులు ముగిసిన అనంతరం సుమారు తొమ్మిదేళ్లపాటు శాస్త్రీయ పరిశోధనలు, అఖిల భారత స్థాయి పరీక్షలు నిర్వహించి ఈ రకాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జాతీయ విత్తన విడుదల కమిటీ ఆమోదంతో విడుదలైన ఈ రకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేసిన తొలి బీటీ పత్తి రకం కావడం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా సాగుకు అనుకూలంగా ఈ రకాన్ని సిఫారసు చేసినట్లు తెలిపారు.

# 'నవచేతన' బాల్యారంభ అభివృద్ధి స్క్రీనింగ్ షురూ!


- ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- తొలి 1,000 రోజులు చిన్నారి భవిష్యత్తును నిర్ణయించే స్వర్ణావకాశం : మంత్రి సంధ్యారాణి



**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాల్యారంభ అభివృద్ధి, అభివృద్ధి స్క్రీనింగ్‌పై రాష్ట్రవ్యాప్త సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, గర్భధారణ నుండి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి 1,000 రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైన కాలమని పేర్కొన్నారు. ఈ సమయంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి సెకనుకు దాదాపు 10 లక్షల న్యూరల్ కనెక్షన్లు ఏర్పడతాయని తెలిపారు. పిల్లల మెదడు అభివృద్ధిలో 80శాతం మూడు సంవత్సరాల వయస్సులోపు, 90శాతం ఆరు సంవత్సరాల వయస్సులోపు పూర్తవుతుందని వివరించారు. ప్రారంభ సంవత్సరాల్లో అందే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్పందనాత్మక సంరక్షణ, ప్రారంభ అభ్యసన అవకాశాలు, భద్రత, ప్రేరణ పిల్లల భవిష్యత్తు విద్య, ఆరోగ్యం, ఉత్పాదకత, శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావం చూపుతాయని మంత్రి పేర్కొన్నారు. బాలల అభివృద్ధిలో ఆలస్యాలను ముందుగానే గుర్తించి సకాలంలో జోక్యాలు చేపట్టేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంగా "నవచేతన" అనే మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ సాధనాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సాధనం 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. నవచేతన వేదిక ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలలో స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞానవికాసం, సామాజిక-భావోద్వేగ అభివృద్ధి వంటి ఐదు ప్రధాన అభివృద్ధి రంగాలను వ్యవస్థీకృతంగా పరిశీలించగలరని తెలిపారు. దీని ద్వారా అదనపు మద్దతు లేదా ముందస్తు జోక్య సేవలు అవసరమయ్యే పిల్లలను త్వరగా గుర్తించవచ్చని చెప్పారు. "ప్రతి చిన్నారి విలువైనవాడు" అనే నమ్మకంతో ప్రభుత్వం బాల్యారంభ అభివృద్ధిలో పెట్టుబడి పెడుతోందని, నవచేతన కార్యక్రమం ద్వారా అభివృద్ధి సంబంధిత సమస్యలు ఉన్న ఏ చిన్నారి కూడా గుర్తించబడకుండా మిగలకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. "పిల్లలే మన గొప్ప సంపద. తొలి 1,000 రోజులు జీవితంలో ఒక్కసారి మాత్రమే వస్తాయి. ఈ రోజు ముందస్తు గుర్తింపు, పోషణాత్మక సంరక్షణ, తల్లిదండ్రుల సాధికారతలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆరోగ్యవంతమైన, బలమైన, అభివృద్ధి చెందిన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి పునాది వేస్తున్నాము" అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

# తిరుమలలో తరుముకొస్తున్న నీటి సమస్య!

- తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- 90రోజులకు సరిపడే నీటి నిల్వలు



తిరుమలలోని గోగర్భమ్ డ్యామ్ తాజా పరిస్థితి

**తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకు ప్రతి రోజూ లక్షమంది వరకు భక్తుల తాకిడి.. పెరిగిన నీటి వినియోగం... వెరసి వర్షాభావ పరిస్థితులతో తిరుమలలోని జలాశయాల్లో 90 రోజులకు సరిపడే నీరునిల్వ ఉంది. ఇప్పుడు వేసవితో బాటు భక్తుల సంఖ్య కూడా పెరగడంతో వర్షాలు కురవకపోతే రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే ప్రభావం ఉందనేది తెలుస్తోంది. ప్రతిరోజూ కొండపై 45 లక్షల గ్యాలన్ల వరకు నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతుండగా మిగిలిన నీరు చంద్రగిరిలోని కల్యాణిడ్యామ్ నుండి సరఫరా అవుతోంది. తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల్లో 14,304లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యం కాగా ప్రస్తుతం నాలుగువేల లక్షల గ్యాలన్లనీరు పైగామాత్రమే అందుబాటులో ఉంది. ఈ నీరు కేవలం 90 రోజులు మాత్రమే అవసరాలకు సరిపోతుందనేది టిటిడి వర్గాల సమాచారం. వరుణదేవుడు దయతో వర్షాలు కురవకపోతే తాగునీటికి ప్రత్యామ్నాయ పరిస్థితులపై ఆలోచన చేయాల్సిన అవసరం వస్తోంది.

**వర్షాభావ పరిస్థితుల్లోనే వెదుక్కుంటారా!?:** నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమల క్షేత్రానికి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బాలాజీ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తయారుచేసి పనులు మొదలుపెట్టినా 2019లో మళ్ళీ ఆగిపోవడంతో "బాలాజీ రిజర్వాయర్" కలగానే మారింది. నాలుగుసంవత్సరాల క్రిందట తిరుమలలో నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీ రిజర్వాయర్ నిర్మాణంపై గత ఐదేళ్ళలో అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, అప్పటి తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, ఈ రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడానికి సుముఖత చూపారు. అయితే పనులు మాత్రం చేపట్టలేదు. 2019లోనే బాలాజీ రిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రభుత్వ నీటిపారుదల శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించు కోవాలనేది బాలాజీ రిజర్వాయర్ ప్రధానమని భావించారు. అయితే దీనికి గ్రహణం వీడలేదు.

తిరుమలలో తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు, పాపవినాశనం 697.14అడుగులు, ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం. రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార 2,833లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం, కుమారధార తీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. అడపాదడపా వర్షాలు కురిసినా నీరు చేరలేదు.

**DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD**
**1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001**

**O.A. No. 406 of 2026**

(Summons under Sub-Section (4) of Section 19 of the Act, read with sub-Rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rule, 1993.
THE KARUR VYSYA BANK LTD., - PUTTUR BRANCH
Represented by its Authorized person
Vs.
P. Muni Govardhan and Others

To,
1) **Smt. P. Munikanta W/o. P. Venkara Ratham,** D. No. 14-62/3, 14th Ward, Srinivasangar Extension, Puttur, Chittoor-517581.

**Summons to all the defendents in Newspaper Publication showing cause why relief prayed for showld not be granted**

Whereas, OA 406/26 is filed by M/s. THE KARUR VYSYA BANK LTD before DRT II, Hyderabad and the same the case is now posted to 08.07.2026 for service of summons by publication in news paper.

Whereas the Hon'ble Registrar of **Debt Recovery Tribunal-II** is pleased to issue Summons on the said application under section 19 (4) of the Act, filed against you for Recovery of debt of **Rs 76,03,145.60 (Rupees Seventy-Six lakhs Three Thousand One Hundred and Forty-Five paise Sixty only) as on 28.02.2026.** In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:

i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You are liable to account for the sale proceeds realized by the sale of the secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Hon'ble Tribunal **on 08.07.2026 at 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this day of the **2nd day of June 2026.**

Sd/- Registrar
DEBTS RECOVERY TRIBUNAL-II

**DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD**
**1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001**

**O.A. No. 407 of 2026**

(Summons under Sub-Section (4) of Section 19 of the Act, read with sub-Rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rule, 1993.
THE KARUR VYSYA BANK LTD., - PUTTUR BRANCH
Represented by its Authorized person
Vs.
M/s. Kalamkari Hand Drawn Sarees and others

To,
1) **M/s. Kalamkari Hand Drawn Sarees,** Represented by its Proppnetor Mr. P Hemanth Kumar, 12-409, 14th Ward, Weavers Colony, Narayanavanam, Puttur-517581, Chittur District
2) **Mr. P Hemanth Kumar S/o. P. Venkara Ratham** 12-409, 14th Ward, Weavers Colony, Narayanavanam, Puttur-517581, Chittur District
3) **Smt. P. Munikantha W/o. P. Venkara Ratham,** 12-409, 14th Ward, Weavers Colony, Narayanavanam, Puttur-517581, Chittur District.

**Summons to all the defendents in Newspaper Publication showing cause why relief prayed for showld not be granted**

Whereas, OA 407/26 is filed by M/s. THE KARUR VYSYA BANK LTD before DRT II, Hyderabad and the same the case is now posted to 08.07.2026 for service of summons by publication in news paper.


Whereas the Hon'ble Registrar of **Debt Recovery Tribunal-II** is pleased to issue summons on the said application under section 19 (4) of the Act, filed against you for Recovery of debt of **Rs 21,79,502.00 (Rupees Twenty-One lakhs Seventy-Nine Thousand Five Hundred and Two only) as on 28.02.2026.** In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:

i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You are liable to account for the sale proceeds realized by the sale of the secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Hon'ble Tribunal **on 08.07.2026 at 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this day of the **3rd day of June 2026.**

Sd/- Registrar
DEBTS RECOVERY TRIBUNAL-II

# మహానాడు నిర్వహణలో కోవూరు అగ్రస్థానం


కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**కోవూరు (నెల్లూరు), జూన్ 4 ప్రభాతవార్త:** మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా కోవూరు నియోజకవర్గానికి ప్రథమస్థానం వచ్చిందని, ఇందుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్త లు, బూత్ కన్వీనర్లు ఐటిడిపి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని టిడిపి కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ మహానాడులో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ప్రతి కుటుంబంలోని మహిళలను స్థానిక సంస్థలకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఆమె పార్టీ నాయకులకు పిలుపు నిచ్చారు. రెండు రోజుల పాటు జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో 20 లక్షల పైగా పాల్గొని టిడిపి సత్తా చాటారన్నారు. 33 సంవత్సరాలుగా కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కదలిక తీసుకు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ, పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో కంపెనీ రావడం జరిగిందన్నారు. మొత్తం 13 వేల కోట్ల రూపాయలతో రానున్న రోజుల్లో పరిశ్రమలు రానున్నాయన్నారు. కోవూరు నియోజకవర్గంలో 600 కోట్లతో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా మరో 10 కోట్లు పనులు మంజూరు అయ్యాయని, త్వరలో వాటితో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. టిడిపిలో కార్యకర్తనే అధినేత అన్నారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతూనే ఉన్నాయన్నారు. అసలు వెన్నుపోటు కార్యక్రమాన్ని ఎందుకు చేస్తున్నారో ప్రతిపక్ష పార్టీకే తెలియదన్నారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసి ప్రస్తుతం ప్రజల మెప్పు పొందేందుకు ఇటువంటి నాటకాలు అడుతున్నారు. 16 వేల మందికి పైగా నిరుద్యోగ యువతకు డిఎస్సీ లో ఉపాధి కల్పిస్తే దానిని కూడా మోసం అని చెప్పడం ఆ పార్టీకే తగిందన్నారు.

**ఎస్ఐఆర్‌పై ప్రత్యేక దృష్టి:** కోవూరు నియోజకవర్గంలో ఈ నెల 14 నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమంపై బిఎల్ఒలు ఇంటింటికీ వెళ్లి ఫారంలు అందజేస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకుని నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడా కూడా దొంగ ఓట్లు ఉండడానికి వీలు లేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా పరిశీలించాలని పిలుపునిచ్చారు. కోవూరు నియోజకవర్గంలో 324 పోలింగ్ బూత్ ఏజెంట్లు తప్పనిసరిగా ఈ ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ అశోక్‌రెడ్డి, మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి కృష్ణారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పార్టీ నేతలు సీహెచ్ పెంచలయ్య, శ్రీనివాసులు నాయుడు, బాల రవి, రాధాకృష్ణ, ఎన్. వెంకట్, సుధాకర్, మాజీ సర్పంచ్ విజయ, ఆదాల శివారెడ్డి, సుబ్బానాయుడు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# పాత కక్షలతో యువకులపై బీర్ బాటిళ్లతో దాడి

## • 10 మంది నిందితుల అరెస్ట్

**నెల్లూరు (క్రైం), జూన్ 4 ప్రభాతవార్త:** పాత కక్షల నేపథ్యంలో ఒక యువకులను అంతమొందించాలనే ఉద్దేశంతో సమూహంగా ఏర్పడి, బీర్ బాటిళ్లతో తల, శరీరంపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్యాప్రయత్నం కేసుకు సంబంధించి 10 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను గురువారం రూరల్ డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి వెల్లడించారు. కుడితిపాలెం గ్రామానికి చెందిన షేక్. నాగూర్ బాబు అనే యువకుడు 2024లో స్మైలీ అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే,



ఆమె 2025లో ఆత్మహత్య చేసుకోగా, ఆ విషయమై నాగూర్ బాబుపై కేసు నమోదైంది. ఆ తర్వాత అతను బెయిల్‌పై విడుదలయ్యాడు. అప్పటి నుండి స్మైలీ సోదరులైన మసూరి బన్నీ, మసూరి చక్రిలు నాగూర్ బాబుపై కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల రెండో తేదీ రాత్రి నాగూర్ బాబు తన సోదరుడు షఫీతో కలిసి ఇందుకూరుపేట మండలం, ముదివర్తిపాలెం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమానికి వెళ్లి తిరిగొస్తూ, శివాలయం సమీపంలోని పెన్నా నది ఒడ్డుకు వెళ్లారు. అక్కడ అప్పటికే పొంచివున్న నిందితులు నాగూర్ బాబును హత్య చేయాలనే ఉద్దేశంతో బీర్ బాటిళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అడ్డుకోబోయిన అతని సోదరుడు షఫీపై కూడా దాడి చేశారు. షఫీ గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు రావడం గమనించి నిందితులు బైక్‌లపై పరారయ్యారు. ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి సోదరుడు షఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందుకూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ డా. అజిత వేజండ్ల ఉత్తర్వుల మేరకు, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణతో నిందితులను గుర్తించారు. గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు నెల్లూరు రూరల్ మండలం, కొత్తూరు అంబాపురం టైడ్కో గృహసముదాయాల సమీపంలో 10 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. మసూరి బన్నీ, మసూరి చక్రి, బండారు మహేష్ బాబు, పార్వతాల కార్తీక్, పాపకారి నాని, పోలేపల్లి జశ్వంత్, పచ్చిగళ్ల భాను, కొమ్మూరు వెంకట ద్వారక శైలేష్, జక్కల మణికంఠ, షేక్ సలాంలు అరెస్టైన వారిలో ఉన్నారు. నేరానికి ఉపయోగించిన 3 మోటారు బైకులు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిపై, వ్యక్తిగత కక్షలతో హింసాత్మక మార్గాల్లో వివాదాలను పరిష్కరించుకోవాలని చూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని నెల్లూరు జిల్లా పోలీసులు స్పష్టం చేశారు.



# ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు


## • రూ.38 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం: డిఎస్పీ వెంకటనారాయణ వెల్లడి

**చిత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త:** చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు 38 లక్షల రూపాయల బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో గురువారం డిఎస్పీ వెంకట నారాయణ విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరులోని మిట్టూరు ప్రాంతంలోని ఓ ఇంట్లో జరిగిన భారీ దొంగతనం కేసును వన్‌టౌన్ పోలీసులు విజయవంతంగా ఛేధించి ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి రూ.38 లక్షల విలువైన బంగారు, వెండి నగలను స్వాధీనం చేసుకున్నారన్నారు. మిట్టూరులోని ఎన్‌పి గౌతమ్ కిరణ్ ఇంట్లో సభ్యులు ఎవరులేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను దొంగలించుకెళ్ళారన్నారు. ఈ కేసుకు సంబంధించి తన ఆధ్వర్యంలో టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పద్ధతుల్లో దర్యాప్తు న్విహించారన్నారు. నేరస్థలంలో లభించిన సాక్ష్యాధారాలు, సాంకేతిక సమాచారం, ఇతర ఆధారాల విశ్లేసణ ద్వారా తమిళనాడు రాష్ట్రంకు చెందిన పెరుమాళ్ళకృష్ణ అలియాస్ పి.కృష్ణ, అతని కుమారుడు కృష్ణ సంతోష్‌కుమార్‌లు ఈ దొంగతనంకు పాల్పడినట్లు గుర్తించడం జరిగిందన్నారు. చిత్తూరు నగరంలోని కట్టమంచి ప్రాంతంలో నిందితులు వున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో గురువారం వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు విచారిస్తే నిందితులు నేరంను అంగీకరించడంతో వారి నుండి రూ.28 లక్షల విలువైన బంగారు నగలు, రూ.10 లక్షల విలువైన 3.75 కిలోల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్నారు. పోలీసుల దర్యాప్తులో నిందితులు తాళాలు వేసిన ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. వీరిపై కర్నాటక రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 17 కేసులు, తిరుపతి పరిసరాల్లో 3 కేసులు నమోదైనట్లు డిఎస్పీ వెంకట నారాయణ వెల్లడించారు. ఈ కేసు ఛేధించడంలో ప్రతిభ కనబరచిన వన్‌టౌన్ ఎస్ఐ కె.శివశంకర్, ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, పోలీసు సిబ్బందిని డిఎస్పీ వెంకట నారాయణ అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు.

## అదుపుతప్పిన ఐచర్... డివైడర్‌ను దాటి కారును ఢీ

# ఆగివున్న లారీని ఢీకొట్టిన మరో లారీ

## • ఒకరు దుర్మరణం.. ఇద్దరికి తీవ్రగాయాలు






**చంద్రగిరి, జూన్ 4 ప్రభాతవార్త:** నిద్రలేమితో వాహనాన్ని నడిపి మరో వ్యక్తి ప్రాణాలను హరించిన దుర్ఘటన బుధవారం అర్ధరాత్రి తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఐతేపల్లి సమీపంలో చోటుచుకున్నది. వివరాలను పరిశీలిస్తే విజయవాడ నుండి బెంగుళూరుకు వెళుతున్న ఐచర్ (మినీలారీ) వాహనం డ్రైవర్ నాగేశ్వర్‌రావు(50) పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారి ఐతేపల్లి సమీపంలో నిద్రలేమి, అతివేగం కారణంగా వాహనాన్ని అదుపు చేయలేని దుస్థితిలో డివైడర్‌ను అధిగమించి అటువైపు ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బెంగళూరు నుండి తిరుపతి వస్తున్న జీవకోనకు చెందిన కారు డ్రైవర్ రాజ్‌కుమార్(35), కారులోని వెంకటేష్ నాయుడు(52) తీవ్ర గాయాలపాలయ్యారు. అదేవిధంగా ఐచర్ డ్రైవర్ తన వాహనంలో చిక్కుకుపోయి తీవ్రగాయాల పాలయ్యాడు. ఈ ప్రమాదంతో వాహనాలు ఆగిపోయిన నేపథ్యంలో వేగంగా వచ్చిన లారీ ఆగివున్న మరో లారీని ఢీకొట్టింది. దీంతో వరుసగా వాహనాలు ముందున్న వాహనాలను ఢీకొట్టాయి. ప్రమాద సమాచారం అందుకున్న ఎస్ఐ మురళీమోహన్, ఇతర సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని ప్రమాదానికి గురైన కారులోని, ప్రమాదానికి కారణమైన లారీలలోని క్షతగాత్రులను స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. యుద్ధప్రాతిపదికన క్రేన్ తెప్పించి ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డుపై తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. 108 ద్వారా తిరుపతి రుయాకు తరలిస్తుండగా మార్గ మధ్యలో కారు డ్రైవర్ రాజ్‌కుమార్ మృతి చెందాడు. ఎస్ఐ మురళీమోహన్ రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నెల్లూరులో భారీ దొంగతనం

## 210 గ్రాములు బంగారం చోరీ

**నెల్లూరు (క్రైం), జూన్ 4 ప్రభాతవార్త:** నమ్మకంతో ఇంటి తాళాలను బయట దాచడం ఓ కుటుంబానికి భారీ నష్టాన్ని మిగిల్చింది. దుండగులు అదను చూసి బీరువాలో ఉన్న సుమారు 210 గ్రాముల బంగారు ఆభరణాలను అపహరించుకు పోయిన ఘటన నెల్లూరు నగరంలోని కుమ్మరివీధిలో చోటుచేసుకుంది. కుమ్మరి వీధికి చెందిన షఫీ పండ్ల వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలను ట్యూషన్‌కు తీసుకెళ్లే సమయంలో ఇంటి తాళాలను బయట ఉన్న వాషింగ్ మెషీన్ కవర్‌లో ఉంచడం షఫీ భార్యకు అలవాటు. ఇదే అలవాటును కొనసాగిస్తూ, ఆ రోజు కూడా తాళాలను అక్కడే ఉంచి కుటుంబ సభ్యులంతా బయటకు వెళ్లారు. పిల్లలను ట్యూషన్ నుంచి తీసుకుని తిరిగి ఇంటికి వచ్చిన షఫీ భార్యకు లోపలి దృశ్యం చూసి షాక్ కు గురైంది. ఇంటి తలుపులు తీసి ఉండటంతో పాటు, బెడ్‌రూమ్‌లో ఉన్న బీరువా తెరిచి ఉంది. లోపల వెతకగా, 210గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దుండగులు ఇంటితాళం తీసి లోపలికి ప్రవేశించి, ఎవరూ లేని సమయం చూసి బీరువాను పగలగొట్టి నగలను దోచుకున్నారని ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న చిన్నబజార్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించారు. ఇంటి బయట తాళాలు ఉంచే విషయం ఎవరికి తెలుసు? లేదా దొంగలు నిఘా పెట్టి ఈ పని చేశారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ పిటిషన్ డిస్మిస్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్ 4 ప్రభాతవార్త:** వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. బెయిల్ కోసం అనంతబాబు వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. అనంతబాబుకు బెయిల్ ఇవ్వొద్దని ప్రత్యేక పీపీ ముప్పాళ్ల సుబ్బారావు కోర్టుకు తెలిపారు. సాక్షులను చంపుతానని అనంతబాబు బెదిరించారని పీపీ వివరించారు. కేసు విచారణ కీలకదశలో ఉన్నందున బెయిల్ ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పీపీ వాదనతో ఏకీభవించిన జడ్జి, అనంతబాబు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుకు సంబంధించి సాక్షుల విచారణ అనంతరం గురువారం జిల్లా కోర్టులో బెయిల్ పిటిషన్ పై వాదోపవాదములు జరిగాయి. ఈ పిటిషన్ పై ఇరువర్గాలు తరఫున ప్రాసిక్యూషన్ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న ఏసీబీ ఇంచార్జ్ కోర్ట్ న్యాయమూర్తి వెంకటేశ్వరరావు బెయిల్ తిరస్కరిస్తూ ఆదేశాలు ఇచ్చారు. జిల్లా జడ్జి స్పెషల్ కోర్టు వెకేషన్ లో ఉన్నారు కాబట్టి ఈ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీన కోర్టులో మరల వాదనలు ప్రారంభమైతాయని ఆయన వివరించారు.

# జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కమిటీల నియామకం

జనసేన పార్టీ

**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కమిటీలను ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నియమించారు. జనసూనికుల నుంచే భవిష్యత్తు నాయకత్వాన్ని తీర్చిదిద్దే వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా కసరుత్తు చేస్తున్నామని పవన్ వ్యాఖ్యానించారు. కేడర్ ఆధారిత నాయకత్వ వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలను సూచించారు. క్షేత్రస్థాయి సమాచారాన్ని పరిశీలించి పార్టీ భాధ్యత కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకుంటామని పవన్ పేర్కొన్నారు.

# ప్రతి పాటలో కొత్త భావాన్ని పంచిన మహాగాయకుడు ఎస్పి బాలు: వైఎస్ జగన్



**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ గాయకుడు, పండితారాధ్యుల ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నివాళుల ర్పించారు. సామాజిక మాధ్యం ఎక్స్ వేదికగా స్పందిస్తూ సంగీతానికి భాష, ప్రాంతీయ సరిహద్దులు లేవని తనగాత్రంతో ప్రపంచానికి చాటిపెప్పిన గాన గంధర్వుడు, పద్మవిభూషన్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అని కొనియాడారు. ప్రతి పాటలో కొత్త భావాన్ని పంచిన మహాగాయకుడు ఎస్పీబీ అని జగన్ అన్నారు. సంగీతానికి భాష, ప్రాంతీ సరిహద్దులు లేవని తన అమృత గాత్రంలో ప్రపంచానికి చాటిచెప్పిన గాన గంధర్వుడు పద్మవిభూషన్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం. వేలాది పాటలు ఆలపించినా ప్రతి పాటలో కొత్త భావాన్ని కొత్త అనుభూతిని పంచిన మహాగాయకుడు ఆయన, తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా నివాళులు అంటూ జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# కట్టా ప్రణయ్ ప్రకాశ్‌ను జైలులో ప్రశ్నిస్తామని సిట్ అధికారుల పిటిషన్

**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణంలో కీలక నిందితుల్లో ఒకడైన కట్టా ప్రణయ్ ప్రకాశ్‌ను జైలులో ప్రశ్నిస్తామని విజయవాడ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ వేశారు. పిటిషన్‌పై విచారణ చేపట్టి కోర్టు తీర్పు 8కి వాయిదా వేసింది.
మద్యం కుంభకోణంలో గుంటూరు జిల్లా జైలులో ప్రణయ్ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటీవల సిట్ మద్యం కుంభకోణంపై ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన తాజా చార్జిషీటులో ప్రణయ ప్రకాశ్‌పై కీలక ఆరోపణ చేసింది. ఆయన చేసిన పలు ఆర్థిక నేరాలను ప్రస్తావించింది.

## పోక్సో కోర్టులో విచారణకు మాజీ ఎంపి మాధవ్ గైర్హాజరు




**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యాచారానికి గురైన బాలిక వివరాలను మీడియాలో వెల్లడించిన కేసు పోక్సో కోర్టులో విచారణకు వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ మాధవ్ గైర్హాజరయ్యారు. గోరంట్ల మాధవ్ తరఫున న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ వేశారు. పోక్సో న్యాయస్థానం తదుపరి విచారణ జులై 13కు వాయిదా వేసింది.


నెల్లూరులో ఎస్పి బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు

# నెల్లూరులో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ

**నెల్లూరు(వైద్యం), జూన్ 4 ప్రభాతవార్త:** అమర స్వర గాయకుడు పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతి సందర్భంగా నెల్లూరులో ఆయన కాంస్య విగ్రహాన్ని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం సంగీతార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, "ఎస్పి బాలసుబ్రహ్మణ్యం జీవితం సినీ సంగీత చరిత్రలో ఓ మైలురాయి. తెలుగు సినిమా సంగీతానికి ఘంటసాల - బాలూ ద్వయం స్వర్ణయుగం తీసుకొచ్చారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. వీరిద్దరూ తెలుగు పాటలకు పట్టాభిషేకం చేసి.. ప్రేక్షకుల హృదయ సింహాసనంపై కూర్చోబెట్టారు. రోజూ నిద్రలేచి మిగతా దినచర్య ప్రారంభించే ముందు శ్రీఅన్నమాచార్యుల కీర్తనలు, ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం పాటలు విని ఇతర కార్యక్రమాలు ప్రారంభిస్తాను. అంతగా వారి గాత్రం నా జీవితంలో అంతర్భాగం అయ్యింది. తాను మాత్రమే కాదు, ఎందరో తెలుగు ప్రజల జీవితాల్లోనూ, ఆలయ సుప్రభాత సంగీత నివేదనల్లోనూ ఆయన స్వరం నిత్యం ధ్వనిస్తూనే ఉంది. బాలసుబ్రహ్మణ్యం పేరు స్మరించుకోగానే దేవరకొండ బాలగంగాధర్ తిలక్ రాసిన అమృతం కురిసిన రాత్రిగుర్తుకు వస్తుంది" అని అన్నారు. మన భాషను, సంస్కృతిని పరిరక్షించుకోవడమే బాలూ లాంటి వారికి ఇచ్చే నిజమైన నివాళి. వారు సమాజం నుంచి కోరుకున్నది కూడా అదేనని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# సైబర్ నేరాలు, మహిళల భద్రతపై శ్రీవారి సేవకులకు అవగాహన



**తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవల వినియోగంపై తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమల ఆస్థాన మండపంలో శ్రీవారి సేవకులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుమల టూ టౌన్ సీఐ, టిటిడి విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, ఆన్‌లైన్ మోసాల నివారణ, సోషల్ మీడియా విని యోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. యాత్రికులకు సేవలందించే సమయంలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, ఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారమందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్112 సేవలు, సైబర్ నేరాల ఫిర్యాదు విధానం, మహిళల రక్షణకు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి వివరించారు. శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించడం తో పాటు భద్రతా పరిరక్షణలో కూడా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ రాముడు, ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, టిటిడి ఏవీఎస్ఒ శివకుమార్, శ్రీవారి సేవకుల కోఆర్డినేటర్ శ్రీధర్, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# గాదె సాయికృష్ణను కోర్టులో హాజరుపర్చండి

## • హెబియస్ కార్పస్ పిటీషన్‌లో ఆదేశాలిచ్చిన హైకోర్టు


అదృశ్యమైన గాదె సాయికృష్ణ ఫైల్ ఫొటో

**విజయవాడ (క్రైం), జూన్ 4 ప్రభాతవార్త:** విజయవాడ కృష్ణలంక పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత అదృశ్యమైన సస్పెక్ట్ షీటర్ గాదె సాయికృష్ణను కోర్టులో హాజరుపర్చాలని జస్టిస్ హరిహర నాథ శర్మ, జస్టిస్ సుబ్బారెడ్డిలతో కూడిన హైకోర్టు ధర్మాసనం పోలీసులను ఆదేశించినట్లు తెలియవచ్చింది. గాదె సాయికృష్ణ పోలీసు కస్టడీలో హింసించడంతో చనిపోయి ఉంటాడని బెజవాడ బార్ అసోసియేషన్ లాయర్లు కోర్టుకు ఫిర్యాదు చేయడంతో 15వ తేదీ లోగా సాయికృష్ణను కోర్టులో హాజరుపర్చాలని, కస్టోడియల్ టార్చర్ నేపథ్యలో గాదె సాయికృష్ణకి ప్రాణ హాని తలెత్తి ఉండొచ్చని న్యాయవాదులు అనుమానం వ్యక్తం చేయడంతో హైకోర్టు ధర్మాసనం పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. గాదె సాయికృష్ణను గత నెలలో కృష్ణలంక పోలీసులు మార్కాపురం నుండి స్టేషన్‌కు తీసుకువచ్చారు. అయితే అతని తల్లి విజయలక్ష్మి పలు సార్లు స్టేషన్‌కు వెళ్ళి తన కుమారుని చూపించమని అడిగినప్పటికీ విధి నిర్వహణలో ఉన్న సిఐ నాగరాజు 'నీ కుమారునిపై ఆశ వదులుకో, అతనిని చంపేస్తామని' తనతో పేర్కొన్నట్లు విజయలక్ష్మి బెజవాడ బార్ అసోసియేషన్ మానవహక్కుల కమిటీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొంది. ఈ నేపథ్యంలో తన కుమారుడిని సదరు కృష్ణలంక పోలీసులు చంపేసి ఉంటారని సదరు ప్రెస్‌మీట్‌లో అనుమానం వ్యక్తం చేసింది. గాదె సాయికృష్ణపై పలు కేసులు నమోదయ్యాయని పోలీసులు పేర్కొంటున్న నేపథ్యంలో పాత కేసుల విచారణలో భాగంగా గత నెలలో మార్కాపురం నుండి విజయవాడ పోలీసులు గాదె సాయికృష్ణను బలవంతంగా అదుపులోకి తీసుకుని, స్టేషనుకు తరలించారని అతని తల్లి విజయలక్ష్మి పేర్కొంది.
ఈ నేపథ్యంలో గాదె సాయికృష్ణ అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు బార్ అసోసియేషన్‌ను ఆశ్రయించారు. నిందితునికి పోలీసుల కస్టడీలో ప్రాణ ప్రమాదం జరిగి ఉండవచ్చని బెజవాడ బార్ అసోసియేషన్ ప్రతినిథులు డివిజన్ బెంచ్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నిందితుడు సాయికృష్ణ తమ అదుపులో లేదని పిపి న్యాయస్థానానికి సమా చారం ఇవ్వడంతో 15వ తేదీ లోపు అతడిని కోర్టులో హాజరుపర్చాలని ధర్మాసనం ఆదేశించి నట్లు సమాచారం.

**నలుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు:** ఈ కేసులో బెజవాడ బార్ అసోసియేషన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి మరికొన్ని నిజా నిజాలు వెలికి తీయడానికి నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తూ బిబిఎ అధ్యక్షులు వి.లక్ష్మీనారాయణ, వి.కిరణ్‌కుమార్‌లు నిర్ణయం తీసుకున్నారు. కమిటీ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు ఎస్ఎస్ రాంప్రసాద్, బిబిఎ మాజీ అధ్యక్షులు సంపర దుర్గా శ్రీనివాసరావు, బిబిఎ ఉపాధ్యక్షులు బందారుపల్లి లెనిన్, సప్పా రమేష్‌లను నియమించారు.

# ఆసుపత్రుల ఆవరణలో మొక్కలు నాటాలి

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: మంత్రి సత్యకుమార్‌యాదవ్

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని రకాల ఆసుపత్రుల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశిం చారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ, ఇంధన పొదుపు, ఆరోగ్య సంస్థల్లో సుస్థిర విధానాల అమలుపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆసు పత్రులు, కళాశాలల ఆవరణలో మొక్కల్ని నాటడంతో పాటు అవగాహన సదస్సులు, ఉపన్యాసాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపుపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టాలన్నారు. సిబ్బంది, విద్యార్థులు, రోగులు, వారి సహాయకులు, సందర్శకులకు వీలైనంత మేర మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించే పోస్టర్లు, బ్యానర్లు, ఐఈసీ ప్రచార సామగ్రిని ప్రదర్శించాలని సూచించారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, వైద్య విద్యా సంచాలకులు (డీఎంఈ) డాక్టర్ విష్ణువర్ధన్ గురువారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. సెకండరీ హెల్త్ శాఖలోని ప్రతి ఉద్యోగీ తమ కార్యాలయాలు, ఆసుపత్రుల ఆవరణలో కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని చక్రధర్ బాబు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సెకండరీ హెల్త్ ఆసుపత్రులు, కార్యాలయాల్లో జూన్ 5న కనీసం 12,500 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులు, సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మొక్కల మనుగడ శాతం పెరిగేలా అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఆరోగ్యవంతమైన మొక్కల్ని ఎంపిక చేసుకోవాలన్నారు. మొక్కలు నాటే ముందు తగిన పరిమాణంలో గుంతలు తవ్వి, స్థానిక సేంద్రియ ఎరువులతో నింపాలని సూచించారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, బోధనాసుపత్రులు, ప్రత్యేక వైద్యాసుపత్రులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డిఎంఈ డాక్టర్ విష్ణు వర్ధన్ ఆదేశాలు పంపారు. డాక్టర్లు, సిబ్బంది అందరినీ భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు.

గోదావరి పుష్కరాల్లో నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించాలి. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం వచ్చే ఏడాది జూన్ లో జరగనున్న పవిత్ర గోదావరి పుష్కరాల్ని పురస్కరించుకుని వైద్య సేవల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ముఖ్యంగా నేత్ర వైద్య శిబిరాల్ని నిర్వహించాలని స్పష్టంచేశారు. ఖిఆంధ్రప్రదేశ్ రైట్ టు సైట్ సొసైటీఖి గవర్నింగ్ బాడీ సమావేశం వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో 11 ఏళ్ల అనంతరం తొలిసారిగా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన గురువారం జరిగింది. దీనికి సీఎం ఛైర్మన్‌గా ఉన్నారు. వైస్‌ఛైర్మన్‌గా ఉన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పారా మెడికల్, ఆప్తాల్మిక్ ఖాళీల భర్తీకి ప్రాంతీయ సంచాలక కార్యాలయాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీల భర్తీకి జీరో వేకెన్సీ విధానాన్ని వర్తింప చేయాలని అధికారులకు స్పష్టంచేశారు. అలాగే.. పారా మెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సు నిర్వహణ, రిజిస్ట్రేషన్ల నిర్వహణ గురించి విపులంగా ఈ సమావేశంలో చర్చించారు. జాతీయ అంధత్వ నియంత్రణ, దృష్టిలోపాల నివారణ కార్యక్రమాల అమలు పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. వైద్య సేవలు ఇంకా మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్, ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌కు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఇఒ

## దుర్గమ్మ ఆలయంలో సంకష్టహర చతుర్థి


**ఇంద్రకీలాద్రి, జూన్ 4, ప్రభాతవార్త :** శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో సంకష్ఠహర చతుర్ది పూజాదికాలు జరిపారు. గణేశునికి పంచద్రవ్యాభిషేకం నిర్వహించిన అనంతరం చూడముచ్చటగా అలంకరించి వర్ణమయ పుష్పాలంకృతం చేశారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా గణేశ హోమం నిర్వహించి పూర్ణాహుతులు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయాన్ని దర్శించుకున్నారు.


– నేడు పవిత్ర సంగమం వద్ద నదీహారతులు పునఃప్రారంభం: పవిత్ర సంగమం వద్ద సాయంత్రం 5.30లకు నవ హారతులు పునఃప్రారంభం అవుతాయని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. కృష్ణ, గోదావరి పవిత్ర నదీ సంగమం వద్ద జరిగే ఈ నవహారతులను భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వీక్షించాలని కోరారు.

– దుర్గమ్మవారి సేవలో జాతీయ ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్: దుర్గమ్మవారిని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ అంతర్‌సింగ్ ఆర్య గురువారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను ఇఒ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

– విరాళాలు: దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన తోట మల్లిఖార్జునరావు, మల్లేశ్వరి దంపతులు రు.1,01,116ల విరాళం, మంగళగిరికి చెందిన పివిపి కృష్ణకుమార్ కుటుంబీకులు, అనిల్‌కుమార్ దంపతులు రు.1,00,116ల విరాళాన్ని గురువారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

# పాకిస్థాన్‌తో దోస్తీకి పావులు కదుపుతున్న బంగ్లాదేశ్!





**ఢాకా, జూన్ 4:** బంగ్లాదేశ్‌లో కొత్తగా ఏర్పడిన తారిక్ రెహమాన్ బీఎన్‌పీ ప్రభుత్వం పాకిస్థాన్‌తో స్నేహానికే మొగ్గు చూపుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బంగ్లాదేశ్‌కు చెందిన 12 మంది సీనియర్ సివిల్ సర్వెంట్లు మిడ్ కెరీర్ ట్రైనింగ్ కోసం పాకిస్థాన్ వెళ్లారు. ఒక అడిషనల్ సెక్రటరీ, 11 మంది జాయింట్ సెక్రటరీలు లాహోర్‌లోని సివిల్ సర్వెంట్ అకాడమీలో మే 4 నుంచి 21వ తేదీ వరకు శిక్షణ పొందారు. ఈ ఖర్చు మొత్తాన్ని పాకిస్థాన్ భరించింది. నిజానికి బంగ్లాదేశ్‌కు అధికారులు 2024 వరకు భారత్‌లో శిక్షణ పొందడానికి వచ్చేవారు. ముస్సోరీ అకాడమీలో వెయ్యి మందికిపైగా బంగ్లా సివిల్ సర్వెంట్లు శిక్షణ పొందారు. 2024 వరకు ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రా బంగ్లా సీనియర్ అధికారులు మిడ్ కెరీర్ ట్రైనింగ్ పొందేవారు. గడచిన ఐదేళ్లలో నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రోగ్రాం కింద వెయ్యి మందికిపైగా బంగ్లాదేశీ సివిల్ సర్వెంట్లు భారత్‌లో శిక్షణ పొందారు. 2500 మంది బంగ్లాదేశ్ అధికారులు భారత్‌లోని వేర్వేరు సంస్థల్లో శిక్షణ పొందారు. కానీ 2024లో షేక్ హసీనా పదవిని కోల్పోయిన తర్వాత ఈ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు బంగ్లాదేశ్ తన అధికారులను శిక్షణ కోసం తొలిసారి పాకిస్థాన్‌కు పంపించింది. బంగ్లాదేశ్ తన దౌత్య సంబంధాలను, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని విస్తరించే పనిలో భాగంగా ఇలా చేస్తోందని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్థాన్ కారణంగా తీవ్ర సమస్యలను ఎదుర్కొన్నారు. అలాంటిది ఇప్పుడు తమ దేశ అధికారులను శిక్షణ కోసం పంపించడం బంగ్లా పాలకులకు సౌకర్యవంతంగా ఉంటే వారి నిర్ణయం వాళ్ల చేతుల్లోనే ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక నుంచి తమకు భారత్ తొలి ప్రాధాన్యం కాదనే సంకేతాలను బంగ్లాదేశ్ ఇస్తోంది. షేక్ హసీనా అధికారంలో ఉన్నప్పుడు బంగ్లాదేశ్, భారత్ మధ్య బలమైన సంబంధాలు ఉండేవి. 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్ ఇస్లామాబాద్ పట్ల వ్యతిరేకతను కనబర్చేది. అయితే షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చేసిన తర్వాత ఇటీవలి కాలంలో ఢాకా పాలకులు పాకిస్థాన్‌కు దగ్గరవడం మొదలైంది. ఢాకాకరాచీ మధ్య నేరుగా విమానాల రాకపోకలు మొదలయ్యాయి. పాకిస్థాన్‌కు చెందిన అత్యున్నత అధికారులు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్నారు. పాకిస్థాన్‌చైనా కలిసి తయారు చేసిన జేఎఫ్17 ఫైటర్ జెట్లను కొనుగోలు చేయడానికి కూడా బంగ్లాదేశ్ ఆసక్తి కనబరుస్తోంది.

## ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో ఒకే కుటుంబంలో ఎనిమిది మందిమృతి

**న్యూఢిల్లీ, జూన్ 4:** దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్ రెస్టారెంట్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మరణించడం తీవ్ర విషాదాన్ని నింపింది. గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్ ఢిల్లీలోని మాక్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించడానికి ఢిల్లీకి వచ్చారు. అతనితో పాటు అతని భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వర్య మరో నలుగురు బంధువులు కూడా వచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన ఫ్లోరిష్ స్టే బెడ్‌అండ్‌బ్రేక్‌ఫాస్ట్‌లోనే వివేక్ రెండు గదులను బుక్ చేసుకున్నారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఆ బృందం హోటల్ రెస్టారెంట్‌లో అల్పాహారం తీసుకుంటోంది. ఈ అగ్నిప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది మరణించారు. వివేక్ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి వివేక్ అగర్వాల్ తండ్రి రాధే శ్యామ్ అగర్వాల్(80). కుటుంబంలోని ఎనిమిది మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. డీఎన్‌ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ రెస్టారెంట్‌కు ఒకే ప్రవేశ, నిష్క్రమణ మార్గముందని దర్యాప్తు అధికారులు తెలిపారు. ప్రమాదం నుంచి పలువురిని కాపాడినప్పటికీ మరికొందరు మంటల్లో చిక్కుకుని ఉంటారని తెలుస్తున్నది. స్థానికులు రోడ్డుపై పరుపులు పరచడంతో భవనంలోని మూడవ అంతస్తులో చిక్కుకున్న పలువురు వ్యక్తులు పైనుంచి కిందికి దూకారు. ఓ మహిళ తన చంటిబిడ్డను పట్టుకుని 3వ అంతస్తు నుంచి కిందకు దూకగా ఆమెకు కాలు విరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డీఎఫ్‌ఎస్‌తోపాటు ఢిల్లీ విపత్తు నిర్వహణ సంస్థ సిబ్బంది, పోలీసులు, అంబులెన్సు సర్వీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. హోటల్‌లో బస చేసిన విదేశీయులు సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి చికిత్స కోసం వచ్చినట్లు అధికారులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఈ హోటల్ నడుస్తున్నది.

### జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైఓవర్ నిర్మాణపనుల్లో ప్రమాదం

## క్రేన్‌కూలి ఇద్దరు మృతి, మరో ముగ్గురి పరిస్థితి విషమం

**ఫరీదాబాద్, జూన్ 4:** జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైఓవర్ నిర్మాణపనుల్లో ఉపయోగించిన భారీ క్రేన్ తిరగబడటంతో ముగ్గురు కార్మికులు చనిపోయారు. అలాగే శిథిలాలకింద అనేకమంది కార్మికులు చిక్కుకున్నట్లు తేలింది. జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైవర్ నిర్మాణంలో పాన్‌హెరా ఖుర్ద్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. అత్యవసర బృందాలను ఈప్రాంతానికి రప్పించి శిథిలాలు తొలగించి చిక్కుకున్నకార్మికులను వెలికితీసే చర్యలుచేపట్టారు. నిర్మాణపనులు జరుగుతుండగానే ఈ భారీ క్రేన్ కూలిపడిందని తెలిపారు. తీవ్రస్థాయిలో వచ్చిన గాలులవల్ల క్రేన్ తిరగబడి కూఇందని ఇద్దరిని రక్షించామని, మరో ఇద్దరుముగ్గురు కూలిన ఫ్లైఓవర్ సామగ్రి శిధిలాల కింద ఉండవచ్చుని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సంఘటన ప్రాంతంలో భారీ నిర్మాణ సామగ్రి ఉంది. ఎంతమంది చనిపోయారన్న వాస్తవ సమాచారం వెలుగులోకి రాలేదు.

## నీటివనరుల్లో ఆక్రమణలను తొలగించండి

**విజయవాడ జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** నీటి వనరులను పరిరక్షించకపోతే నీరు అందకపోతే ఒకవైపు రైతులకు ఇబ్బంది మరోవైపు కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు తప్పదు. ఆక్రమణల విషయంలో చాలా సీరియస్‌గా వ్యవహరించాలిఽ అని జల వనరులశాఖ అధికారులను అసెంబ్లీ వినతుల కమిటీ ఆదేశించింది. 6-9 నెలల గడువు పెట్టుకుని ఆలోపు కాలువలు, చెరువుల్లాంటి అన్ని నీటి వనరుల్లో అక్రమణలను తొలగించాలని స్పష్టం చేసింది. కమిటీ ఛైర్మన్ ఉపసభాపతి కె.రఘురామకృష్ణరాజు అధ్యక్షతన ఈ కమిటీ బుధవారం అసెంబ్లీలోని కమిటీహాల్లో అధ్యక్షతన ఈ కమిటీ బుధవరం అసెంబ్లీలోని కమిటీహాల్లో సమావేశమైంది. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పల్లా శ్రీనివాస్, గురజాల జగన్ మోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నీటి వనరుల్లో ఆక్రమణలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. నీటి వనరుల పరిరక్షణ అంశాన్ని జలవనరులశాఖఅదికారులు పూర్తిగా వదిలేశారు. ఎవరో వచ్చి ఫిర్యాదు చేస్తేనే వెళ్లి చూద్దామనుకుంటే కుదరదు అని రఘురామకృష్ణరాజు న్నారు. కోర్టు కేసులు ఉన్నాయని అదికారులు చెప్పబోగా ఛైర్మన్ కల్పించుకుంటూ ఆక్రమణలను తొలగించ వద్దని కోర్టులు అనవు. ప్రక్రియను పాటించాలని చెబుతాయి. నా నియోజకవర్గమైన ఉండిలో ఇలాంటి 1000 ఆక్రమణలను తొలగించాం. దాన్నే కేస్ స్టడీగా వచ్చి చూడండి అదే పద్ధతిలో ఇతర ప్రాంతాల్లోనూ ఆక్రమణలపై చర్యలు తీసుకోండి అని ఆదేశించారు.




## ఆరురోజులపాటు డెత్‌జోన్‌లో చిక్కుకుని మృత్యుంజయుడిగా తిరిగొచ్చిన షెర్పా

**న్యూఢిల్లీ, జూన్ 4:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ శిఖరాగ్రంపై ఒక అద్భుతం జరిగింది. దాదాపు ఆరు రోజుల పాటు గడ్డకట్టే మైనస్ డిగ్రీల చలిలో, ఆక్సిజన్ కూడా అందని డెత్ జోన్‌లో చిక్కుకుపోయి చనిపోయాడనుకున్న నేపాల్‌కు చెందిన అనుభవజ్ఞుడైన పర్వతారోహణ గైడ్ ప్రాణాలతో తిరిగి వచ్చాడు. ఆరు రోజుల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అతడు ఒంటరిగానే బేస్ క్యాంప్‌నకు పాక్కుంటూ రావడం చూసి రెస్క్యూ బృందాలు సైతం ఆశ్చర్యపోయాయి. నేపాల్‌కు చెందిన ప్రముఖ క్లైంబింగ్ గైడ్ హిల్లరీ దవా షెర్పా మే 29వ తేదీ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బ్రిటన్ మాజీ రాయల్ మెరైన్ పర్వతారోహకుడు క్రిస్ థ్రాల్‌తో కలిసి 8,849 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించాడు. మే 30వ తేదీ తెల్లవారుజామున తిరుగు ప్రయాణంలో ఎవరెస్ట్ పైభాగంలో అతడు అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. ఆ తర్వాత అతడి కోసం భారీగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఎలాంటి ఆనవాళ్లు లభించలేదు. దీంతో అతడు మంచు తుఫానులో చిక్కుకుని చనిపోయి ఉంటాడని అందరూ భావించారు. బ్రిటీష్ క్లైంబర్ క్రిస్ థ్రాల్ సైతం సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. హిల్లరీ దావా షెర్పాకు సంతాపం కూడా వ్యక్తం చేస్తూ తన మనసులోని మాటలను వెల్లడించారు. ఆనాటి భయానక పరిస్థితులను గుర్తు చేసుకున్నాడు. సాధారణంగా షెర్పాలు విశ్రాంతి తీసుకుని మళ్లీ వేగంగా మమ్మల్ని అందుకుంటారు కాబట్టి నేను ముందుకు వెళ్లాను. దారిలో నాకు ఒక పోలిష్ పర్వతారోహకుడు ఆక్సిజన్ అయిపోయి, మంచు తీవ్రతకు చేతులు పడిపోయి ప్రాణాపాయ స్థితిలో కనిపించాడు. ఆ సమయంలో వెనక్కి వెళ్లి హిల్లరీని తీసుకురావాలా? లేదా కళ్లముందు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పర్వతారోహకుడిని కాపాడాలా అనే గందరగోళంలో ఉన్నాను.

# దొంగ ఓట్లకు చెక్.. ప్రతి బూత్‌పై పట్టు

## - టిడిపి యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



మహానాడు విజయోత్సవం కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**కొడవలూరు (నెల్లూరు), జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత పెంపు, ఓటరు జాబితాల ప్రక్షాళన కోసం ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. మండలం నార్తురాజుపాలెంలోని పీఎస్ఆర్ కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ మహానాడు హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన వర్చువల్ విజయోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని 324 పోలింగ్ కేంద్రాల్లో పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) అప్రమత్తంగా వ్యవహరించి, ఓటరు జాబితాల్లోని నకిలీ నమోదులు, అనర్హుల పేర్లు, ఇతర అక్రమాలను గుర్తించి తొలగించే ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఓటరు జాబితాల స్వచ్ఛతతోనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలందరూ మై టీడీపీ యాప్‌ను విస్తృతంగా వినియోగించడంతో పాటు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాలు, గృహాల కేటాయింపుల్లో చోటుచేసుకున్న సమస్యలు, అక్రమాలను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి ఓటు, ప్రతి బూత్ పార్టీకి కీలకమని, బూత్ స్థాయి నాయకులు, ఏజెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, కార్యకర్తల కృషి, అంకితభావంతోనే పార్టీ మరింత బలోపేతం అవుతోందని అన్నారు. మహానాడు విజయోత్సవ సభలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం పార్టీ బలానికి నిదర్శనమని పేర్కొన్నారు. మహానాడు విజయోత్సవం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, కరకట్ట మల్లికార్జున్ , తువ్వర ప్రవీణ్ కుమార్, కేతు వెంకటరమణారెడ్డి, భూలోకం విజయ్ కుమార్, జొన్న శివకుమార్, గరికపాటి రాజా, కోవూరు వెంకీ, నక్క రమణయ్య, పది శ్రీనివాసులు, దావులూరు గోపి, భాషి, మల్లీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలను తాత, అమ్మమ్మ, నాన్నమ్మలు కూడా ఇవ్వొచ్చు

## కిడ్నీ రోగులకు స్వాంతన :మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్త,ప్రతినిధి:** కిడ్నీ(మూత్ర పిండం) బాధిత రోగులకు అవయవ మార్పిడి విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూల నిర్ణయాన్ని తీసుకుంది. అవయవాల స్వాప్ (పరసర మార్పిడి) విధానానికి కూటమి ప్రభుత్వం చట్ట బద్ధత కల్పించింది. ఒక కటుంబంలోని దాత మరో కుటుంబంలోని గ్రహీతకు కిడ్నీని ఇచ్చి, బదులుగా వారి రోగికి అవసరమైన కిడ్నీని సదరు కుటుంబం నుంచి తీసుకునే విధానాన్ని ఖిస్వాప్ డొనేషన్స్ ఖి గా వ్యవహరిస్తున్నారు. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన హ్యూమన్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్రాంటేషన్ యాక్ట్2011ను రాష్ట్రంలో అమలుచేసేందుకు మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జీవన్మృతుల అవయదానంను ప్రోత్సహించేందుకు అనేక తీసుకుందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయాన్ని తీసుకున్నామన్నారు. కుటుంబ సభ్యుల్లో ఒకరు ముందుకొచ్చినా కిడ్నీల మార్పిడికి కుదరడంలేదు. ప్రస్తుతం జీవించి ఉన్న కుటుంబ సభ్యుల (తల్లి, తండ్రి, కన్నబిడ్డలు) నుంచి తీసిన మూత్రపిండాలను బాధిత రోగులకు అమరుస్తున్నారు. 1995 నుంచి అమల్లో ఉన్న చట్టాన్ని అనుసరించి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే...ఒక్కోసారి కుటుంబ సభ్యుల నుంచి కిడ్నీలు తీసి, బాధితులకు అమర్చేందుకు చికిత్సపరంగా సాధ్యంకావడంలేదు. రోగి, దాతల(డోనార్స్) బ్లడ్ గ్రూపు మ్యాచ్ కాకపోవడం, ఒకవేళ బ్లడ్ గ్రూపు ఒకటే ఉన్నా కిడ్నీ అవసరమైన బాధితుడు, డోనార్‌కు రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం, ఇతర ప్రమాణాల ప్రకారం.. సాధ్యంకానప్పుడు మార్చిడి జరగడంలేదు. ఈ పరిస్థితుల్లో కిడ్నీ బాధితులకు స్వాంతన చేకూర్చేందుకు కేంద్రం హ్యూమన్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యాక్ట్2011 చట్టం ద్వారా ఖిపరస్పర మార్పిడిఖి(స్వాప్) విధానాన్ని అమల్లోనికి తెచ్చింది. దీనిని మంత్రివర్గం ఆమోదం తెలిపినందున ఆర్డినెన్స్ జారీ జరగనుంది. తదనుగుణంగా నిబంధనలు జారీ అవుతాయి బాధితులు కుటుంబ సభ్యుల నుంచి కిడ్నీలు పొందేందుకు శస్త్ర చికిత్సపరంగా(రెండు కుటుంబాల్లో) కుదరదని వైద్యులు నిర్ధారించినప్పుడు..సమీప బంధువుల నుంచి కూడా స్వీకరించొచ్చు. ఇరు కుటుంబాల్లో కిడ్నీ అవసరమైన వారు ఉండాలి. కుటుంబ సభ్యుల నుంచి కిడ్నీలు పొందేందుకు వైద్యపరంగా సాధ్యం కానప్పుడే ఖిపరస్పర మార్పిడిఖి విధానాన్ని అనుసరించాల్సి ఉంది. ఈ కేసుల్లో పరీక్షల (బ్లడ్ గ్రూపు, ఇతర పరీక్షలు) అనంతరం వైద్యులు ఇచ్చే సలహాలు, సూచనలు అనుసరించి పరస్పర అంగీకారంతో కిడ్నీలు మార్చుకోవచ్చు. ప్రస్తుత విధానంలో మాదిరిగానే సదరు కుటుంబాల వారు జోన్ల వారీగా ఉన్న మెడికల్ బోర్డులకు దరఖాస్తు చేసుకోవాలి. ఆమోదం పొందాలి. రాష్ట్రంలో కిడ్నీల కోసం ఖిజీవన్ దాన్ ట్రస్ట్ కు ఖి దరఖాస్తు చేసిన వారు రాష్ట్ర వ్యాప్తంగా 3,634 మంది ఉన్నారు

బాధితులు కిడ్నీ లేదా కాలేయాన్ని తల్లిదండ్రులు, పిల్లల్ల నుంచి మాత్రమే ప్రస్తుతం పొందుతున్నారు. ఈ జాబితాలోనికి తాత, అమ్మమ్మ, నాన్నమ్మలను కూడా చేర్చారు. చిన్న వయస్సు కలిగిన పిల్లలకు ఈ నిర్ణయం ఉపయోగకరంగా ఉంటుంది. చనిపోయిన వ్యక్తుల నుంచి కార్నియా, నర్వ్, టెండాన్, స్కిన్ అవసరమైన వారికి ఇస్తున్నారు. ఈ కేటగిరి ప్రస్తుతం ఆర్గాన్ డొనేషన్ జాబితాలో ఉంది. వీటిని "టిష్యూ జాబితాలోనికి చేర్చారు. సాంకేతికంగా ఈ మార్పు జరిగింది జీవన్మృతుల అవయవదానం ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోంది.

గడచిన రెండేళ్లలో మొత్తం 209 మంది 663 అవయవాలను దానం చేశారు. జీవన్మృతుల కుటుంబాలకు రూ. 10,000 చొప్పున నగదు పారితోషికాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అలాగే అవయవ దానం చేసిన మృతులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేస్తున్నారు.

## భార్య విడాకులిస్తానని చెప్పడంతో

# జెసిబితో ఇల్లుకూల్చేసిన భర్త!

**పెన్సిల్వేనియా, జూన్ 4:** అమెరికాలోని పెన్సిల్వేనియాలో ఒక వ్యక్తి తన భార్య తనకు విడాకులు ఇస్తానని చెప్పడంతో ఎవరూ ఊహించని ఓ పని చేశాడు. ఏకంగా జేసీబీని వేసుకు వచ్చి ఇంటిని కూల్చేశాడు. అతడు ఇల్లు కూల్చుతున్న సమయంలో అతని భార్య, ఇద్దరు కుమార్తెలు ఆ ఇంటి లోపలే ఉన్నారు. అమెరికాలోని పెన్సిల్వేనియా స్టేట్‌లో జరిగిన ఈ ఘటన ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. నువ్వు వద్దంటే ఇల్లు కూడా వద్దు పెన్సిల్వేనియాకు చెందిన 48 ఏళ్ల ఎరిక్ పియెర్వాకు, అతని భార్యకు మధ్య కొంతకాలంగా విభేదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో మే 26వ తేదీన భార్య అతనితో.. "నాకు నీతో కలిసి జీవించడం ఇష్టం లేదు.. మనం విడాకులు తీసుకుందామని స్పష్టం చేసింది. ఈ మాట వినగానే ఎరిక్‌కు విపరీతమైన కోపం వచ్చింది. ఆగ్రహంతో ఊగిపోయిన అతడు.. "మన బంధం ముగిసిపోతే.. ఇక ఈ ఇల్లు కూడా ఉండటానికి వీల్లేదు. వెంటనే దీన్ని నేను కూల్చేస్తాను" అంటూ భార్యను హెచ్చరించాడు. హెచ్చరించిన కొద్ది నిమిషాల్లోనే ఎరిక్ ఉన్మాదిలా ప్రవర్తించాడు. బయట ఉన్న ఒక భారీ జేసీబీ యంత్రంలోకి ఎక్కి, తన సొంత నివాస గృహాన్ని ధ్వంసం చేయడం ప్రారంభించాడు. ఆ సమయంలో అతని భార్య, భయాందోళనలతో వణికిపోతున్న ఇద్దరు కుమార్తెలు ఇంట్లోనే చిక్కుకుపోయారు. ప్రాణ భయంతో భార్య వెంటనే అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 911కు ఫోన్ చేసి పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫోన్ మాట్లాడే సమయంలో వెనుక నుంచి భయంకరమైన కేకలు, ఇల్లు కూలిపోతున్న శబ్దాలు, యంత్రాల గర్జనలు స్పష్టంగా వినబడ్డాయని ఎమర్జెన్సీ ఆపరేటర్లు తెలిపారు. ఎరిక్ కాసేపటికి శాంతించి యంత్రాన్ని ఆపి ఇంటి లోపలికి పరిగెత్తి, ఒక డఫిల్ బ్యాగ్ తీసుకుని వేరే నగరానికి పారిపోయాడు. సమాచారం అందుకున్న బఫెలో టౌన్‌షిప్ పోలీసులు రంగంలోకి దిగి, అదే రోజు నిందితుడిని అరెస్ట్ చేశారు. అదృష్టవశాత్తూ భార్య, పిల్లలకు ఎలాంటి శారీరక గాయాలు



కాలేదని ఆ భారీ యంత్రం దాడి కారణంగా ఇంటి పునాదులు, నిర్మాణాత్మక స్థిరత్వం పూర్తిగా దెబ్బతిన్నాయని పోలీసులు వెల్లడించారు. నిందితుడైన ఎరిక్ పియెర్వాపై పోలీసులు అత్యంత తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం, విపత్తుకు కారణం కావడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం వంటి ఆరోపణలపై కేసులు పెట్టారు. ప్రస్తుతం అతడిని బట్లర్ కౌంటీ జైలులో ఉంచారు. ఈయనకు బెయిల్ మంజూరు చేయాలంటే భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.9.57 లక్షలు పూచీకత్తును విధించారు.

తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ దిశగా రష్యా యువ సంచలనం

# ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ఆండ్రీవా




**పారిస్:** రష్యా యువ సంచలనం మీర్రా ఆంద్రీవా... ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీఫైనల్లో ఉక్రెయిన్ కు చెందిన మార్టా కోస్టియుక్‌పై 6-1, 6-3తో వరుస సెట్లలో అలవోకగా గెలుపొందింది. 19 ఏళ్ల ఆంద్రీవా అద్భుత ఆటతీరుతో కోస్టియుక్‌కు అవకాశం లేకుండా చేసింది. ఈ విజయంతో మీర్రా ఆంద్రీవా కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకునే దిశగా ఫైనల్ అడుగు వేసింది.

తొలి సెట్ ప్రారంభంలోనే మూడు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్న ఆంద్రీవా... వరుస విన్నర్లతో 4-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కోస్టియుక్ ఒకే ఒక సారి సర్వీసును నిలబెట్టుకుంది. తొలి సెట్‌ను సునాయాసంగా సొంతం చేసుకున్న రష్యన్ స్టార్.. రెండో సెట్‌లోనూ ఆధిపత్యం కొనసాగించింది. బలమైన సర్వీసులతో ఉక్రెయిన్ ప్లేయర్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. కోస్టియుక్ చివర్లో కొంత ప్రతిఘటన చూపించినా ఆంద్రీవా జోరు ను అడ్డుకోలేకపోయింది.

### సంకల్పమే గెలిపించింది-ఆంద్రీవా

మ్యాచ్ అనంతరం ఆంద్రీవా మాట్లాడుతూ.. "ఇది నా తొలి గ్రాండ్‌స్లామ్ ఫైనల్. ఈ క్షణం అద్భుతంగా ఉంది.ఎలాంటి పరిస్థితులు వచ్చినా చివరి వరకు పోరాడాలనే ఆలోచనతోనే కోర్టులోకి దిగాను.అదే నన్ను గెలిపించింది"అని పేర్కొంది.

### నో షేక్‌హ్యాండ్, నో గ్రూప్ ఫోటో

మ్యాచ్ పాయింట్‌ను ఖాయం చేసిన వెంటనే ప్రేక్షకులకు అభివాదం చేస్తూ ఆంద్రీవా ఆనందాన్ని పంచుకుంది. మరోవైపు మార్టా కోస్టియుక్ మాత్రం నెట్ వద్ద ఆగకుండా, షేక్ హ్యాండ్ ఇవ్వకుండా నేరుగా కోర్టు వీడి వెళ్లింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ ఆటగాళ్లు.. రష్యా, బెలారస్ క్రీడా కారులతో కరచాలనం చేయక పోవడం గత కొన్నేళ్లుగా కొనసాగుతోంది. అదే పరిస్థితి ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనల్లోనూ కనిపించింది. సాధారణంగా మ్యాచ్ అనంతరం ఇద్దరు ఆటగాళ్లు కలిసి దిగే ఫొటో, షేక్ హ్యాండ్ కనిపించలేదు.



# ఎర్రమట్టిలో టాప్ సీడ్ల ఖేల్ ఖతమ్

*నాలుగు గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలలో ఫ్రెంచ్ ఓపెన్‌ది ప్రత్యేకం. ఎర్రమట్టి సమరంలో విజేతగా నిలవాలన్నది టెన్నిస్ బ్యాట్ పట్టిన ప్రతి ఒక్కరిది ఆశయం. వింబుల్డన్, యుఎస్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్లు నెగ్గినా పారిస్‌కు వచ్చేసరికి వెనకబడడం రివాజుగా మారుతోంది. ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ ఈ సారి టాప్ సీడ్లు అందరూ ఇప్పటికే ఇంటిముఖం పట్టారు. ఇటు పురుషుల సింగిల్స్‌లో, అటు మహిళల సింగిల్స్‌లో కొత్త ఛాంపియన్లు ఆవిర్భవించబోతున్నారు.*

**పారిస్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీలకు స్టార్ ఆటగాళ్లే ప్రధాన ఆకర్షణ. అయితే ఈసారి ఫ్రెంచ్ ఓపెన్ స్టార్ కళ చివరి కొచ్చేసరికి తగ్గిపోయింది. రోలాండ్ గారోస్‌లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. క్వార్టర్ ఫైనల్ దశకే పురుషులు, మహిళల సింగిల్స్ లో పలువురు అగ్ర శ్రేణి ఆటగాళ్లు ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించారు. పురుషుల సింగిల్స్ లో అయితే వరల్డ్ నెంబర్ వన్ యానిక్ సినర్, జకోవిచ్ మధ్య... మహిళల సింగిల్స్ లో అయితే సబలెంకా, గాఫ్‌ల మధ్యే పోటీ ఉంటుందని భావించిన అభిమానులకు ఇది పెద్ద షాక్‌గా మారింది.

### అల్కరాజ్‌తో మొదలు

ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభానికి ముందే టైటిల్ ఫేవరెట్ కార్లోస్ అల్కరాజ్ గాయంతో దూరమయ్యాడు. తొలి రౌండ్‌లోనే డానిల్ మెద్వెదేవ్‌కు షాక్ తగిలింది. ఆ తర్వాత ప్రపంచ నంబర్ వన్ యానిక్ సినర్, 24 గ్రాండ్‌స్లామ్‌ల విజేత జకోవిచ్ కూడా వరుసగా నిష్క్రమించడం సంచలనంగా మారింది. టేలర్ ఫ్రిట్జ్, ఆంద్రే రుబ్లెవ్, కాస్పర్ రూడ్, ఫ్రాన్సెస్ టియాఫో వంటి ఆటగాళ్లు కూడా ఆశించిన స్థాయిలో రాణించలేక ఇంటిదారి పట్టారు.

### మహిళల సింగిల్స్‌లోనూ అంతే


మహిళల సింగిల్స్‌లోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. టాప్ సీడ్ సబలెంకా, అమెరికన్ స్టార్ కోకో గాఫ్, ఎలెనా రిబాకినా వంటి అగ్ర శ్రేణి క్రీడాకారిణులు సెమీస్‌కు ముందే ఓటములతో టోర్నీకి దూరమయ్యారు.2021 యూఎస్ ఓపెన్ తర్వాత తొలిసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్, ఫైనల్స్‌లో టాప్ సీడ్ల ప్రభావం కనిపించకుండా పోయింది. గ్రాండ్‌స్లామ్‌ల ఆదాయంలో ఆటగాళ్ల వాటా పెంచాలని పలువురు స్టార్ ప్లేయర్లు బహిరంగంగానే డిమాండ్ చేశారు. తగిన గుర్తింపు, ఆదాయం లభించకపోతే భవిష్యత్తులో కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పుడు అదే ఆటగాళ్లు ముందుగానే నిష్క్రమించడంతో టెన్నిస్ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. ఇది కేవలం ఆటలో భాగంగా జరిగిన ఫలితాలేనా? లేక టోర్నీ ఆకర్షణ తగ్గించేలా ఏదైనా పరోక్ష సందేశమా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే అండర్‌డాగ్ ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనలతో స్టార్‌లను ఓడించడం హైలైట్‌గా నిలుస్తోంది.

### కొత్త ఛాంపియన్ల ఖాయం

మొత్తానికి ఫ్రెంచ్ ఓపెన్‌లో కొత్త ఛాంపియన్లు ఖాయమయ్యారు.ఈసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో అన్‌సీడెడ్లు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తూ దూసుకు వస్తున్నారు. ముఖ్యంగా రష్యా 19ఏళ్ల యువ సంచలనం మీర్రా అంద్రీవాకు టైటిల్ నెగ్గేందుకు సువర్ణావకాశం.

## ప్రపంచ యోగాకు 60 దేశాలు

**అహ్మదాబాద్:** మొట్టమొదటి ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్ అహ్మదాబాద్‌లో ప్రారంభమైంది.అయిదు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. పోటీ క్రీడగా గుర్తింపు ఇవ్వడం ద్వారా ఈ ఛాంపియన్‌షిప్ యోగాకు ఒక కొత్త దశకు నాంది పలికిందన్నారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌తో సహా అంతర్జాతీయ క్రీడా వేదికల్లో యోగాకు చోటు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పోటీల్లో 400 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు. అమెరికా, ఘనా, కెన్యా, మలేసియా, శ్రీలంక, ఉజ్బెకిస్థాన్‌తో పాటు 60 పైగా దేశాల అథ్లెట్లు పోటీపడుతున్నారు.



## కేఎస్ భరత్ క్రికెట్‌కు వీడ్కోలు

**విశాఖ:** ఆంధ్ర క్రికెటర్ కేఎస్ భరత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు.32 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. 2023లో ఆస్ట్రేలియాపై నాగ్‌పూర్‌లో టెస్టు అరంగేట్రం చేసిన భరత్... టీమిండియాకు 7 టెస్టులు ఆడి 221 పరుగులు చేశాడు. వికెట్‌కీపర్‌గా 18 క్యాచ్‌లు, ఒక స్టంపింగ్ నమోదు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆంధ్ర రంజీ జట్టు తరపున మంచి ట్రాక్ రికార్డు ఉంది. 113 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 6102 పరుగులు చేశాడు. ఇందులో 11 సెంచరీలు, 34 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉంది. దేశవాళీ టీ20ల్లో 91 మ్యాచ్‌లు ఆడి 11 అర్ద సెంచరీల సాయంతో 1812 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో భరత్ 11 మ్యాచ్‌ల్లో ఓ అర్ద సెంచరీ సాయంతో 199 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ.. భవిష్యత్తులో కోచింగ్, మెంటరింగ్ ద్వారా యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేస్తానని భరత్ వెల్లడించాడు. టీమిండియా తరఫున ఆడటం తన జీవితంలో అత్యున్నత గౌరవంగా పేర్కొన్నాడు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులు, కోచ్‌లు, సహచర ఆటగాళ్లు, బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు.



# ఆన్ చేతిలో సింధూ పదోసారీ



**బాలీ:** ఇండోనేషియా ఓపెన్‌లోనూ భారత ఏస్ షట్లర్ పీవీ సింధూకు నిరాశే ఎదురైంది. మరోసారి ప్రపంచ నెంబర్ వన్ ఆన్ సే యంగ్ చేతిలో ఓటమితో క్వార్టర్ ఫైనల్లోనే దూరమైంది. ఇటీవలి సింగపూర్ ఓపెన్‌లోనూ ఆన్ సే యంగ్ అడ్డంకిగా నిలిచింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో పీవీ సింధూపై 21-17, 21-14తో ఆన్ సే యంగ్ గెలుపొందింది. సింధూపై ఆమె విజయాల రికార్డు పదికి చేరింది. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధూ... ఆన్ సే యంగ్‌తో ఢీ అంటే ఢీ అనే స్థాయిలో ఆరంభంలో పాయింట్లు సాధించింది. తొలి గేమ్‌లో 10-10తో సమంగా సాగిన తర్వాత, సింధూ పాయింట్ సాధించి స్వల్ప ఆధిక్యం సాధించింది. కానీ ఆన్ వరుస పాయింట్లతో ఆధిక్యాన్ని 19-16కు పెంచుకుంది. చివరకు ర్యాలీతో ఆన్ తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో ఆన్ 13-6 ఆధిక్యంతో ముందుకొచ్చింది. సింధూ వెనుకబడినా, ప్రతి పాయింట్ కోసం పోరాడుతూ కొన్ని సందర్భాల్లో స్కోరు దగ్గర చేసింది.అయితే, ఆన్ స్థిరమైన ఆటతీరు, నెట్ గేమ్ నిర్ణయాత్మకంగా నిలిచాయి. సింధూపై నెగ్గి ముందంజ వేసింది. కాగా డబుల్స్‌లో హరిహరన్,అర్జున్ జోడీ మరో గెలుపు అందుకుంది. తొలి గేమ్ ఓడినా.. తరువాతి గేమ్‌ల్లో పుంజుకుని 16-21, 21-14, 21-19తో అమెరికా జోడీపై నెగ్గారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ కపూర్-గద్దెకు పరాజయం ఎదురైంది.పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ ఆశాకిరణంగా ఉన్నాడు.



## ప్రభుత్వ బాండ్ల విదేశీ ఇన్వెస్టర్లకు ఎల్టీసీజీ రద్దు

**ముంబయి, జూన్ 4:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లను మరింతగా ఆకర్షించేందుకువీలుగా పెట్టుబడులు పెట్టే ఎఫ్‌పిఐలకు దీర్ఘకాలిక మూలధన లబ్ధిపన్ను 12.5శాతాన్ని తొలగించేందుకు ప్రభుత్వం పరిశీలనచేస్తోంది. అంతేకాకుండా విదేశీ పెట్టుబడిదారులపై విధించే 20శాతం విత్‌హోల్డింగ్ ట్యాక్స్‌ను కూడా తొలగించాలనినిర్ణయించింది. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఎవరైతే ప్రభుత్వ బాండ్లు, సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెడతారో వారికే ఈ రాయితీ లభిస్తుంది. ఇటీవలికాలంలో పెట్టుబడులు తరలిపోతుండటంతో వాటిని కట్టడిచేసేందుకుఎన్డీయే సర్కారు ఈ వ్యవస్థను ప్రవేశపెడుతున్నట్లు అంచనా. విదేశీ ఇన్వెస్టర్లు పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇప్పటివరకూ రూ.2.5 లక్షలకోట్ల పెట్టుబడు లను భారత మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసుకున్నారు.

విదేశీ డెట్ నిధుల రాకపై భారత్ అధిక సుంకాలు, ట్యాక్స్‌లు వసూలుచేస్తుందన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ బాండ్ల హోల్డర్లకు ఈ మినహాయింపు తక్షణమే అమలులోకి వస్తుందని అంచనా. ఇందుకోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. అయితే ఈ మినహాయింపు 12నెలలకు పైగా పెట్టుబడులను స్థిరంగా కొనసాగించిన ఇన్వెస్టర్లకే వర్తిస్తుందని కూడా కేంద్రం ప్రకటించింది. ప్రభుత్వ బాండ్లపై వడ్డీ ఆర్జించిన ఇన్వెస్టర్లకు 20శాతం విత్‌హోల్డింగ్ ట్యాక్స్‌ను కూడా రద్దు చేయనున్నది. 2023లోప్రభుత్వం ఐదుశాతం రాయితీరేట్‌ను తొలగించింది. ఈ ఏడాది భారీ మొత్తాలు విత్‌డ్రాచేయడంతో వీటిని కట్టడిచేసేందుకు ఎఫ్‌పిఐలకు ఊరటనిచ్చే ఆర్డినెన్స్‌ను తెచ్చింది.

## స్పేస్ ఎక్స్ ఐపిఒతో 74బిలియన్ డాలర్ల టార్గెట్

**న్యూయార్క్, జూన్ 4:** బిలియనీర్‌పారిశ్రామికవేత్త ఎలాన్‌మస్క్ ఆధ్వర్యంలో ఉన్న స్పేస్‌ఎక్స్ అధికారికంగా ఐపిఒకు పత్రాలను దాఖలు చేసింది.అంతేకాకుండా తమ ఇష్యూధరను ఒక్కో షేరుకు 135 డాలర్లుగా పేర్కొంటున్నది. దీనితో ప్రపంచంలోనే అతిపెద్ద ఐపిఒగా స్పేస్ ఎక్స్ ఇపుడు నిలుస్తోంది. ఈ ఐపిఒ ద్వారా 74.4బిలియన్ డాలర్లనిధులు సమకూర్చుకోవాలని టార్గెట్ పెట్టుకుంది.ఇదే విజయవంతం అయితే 2019లో సౌదీలోని ఆరామ్‌కో కంపెనీ జారీచేసిన ఐపిఒ కంటే మరింత పెద్దదిగా నమోదవుతుంది. సౌదీ ఆరామ్‌కో గతంలో 1.7 లక్షలకోట్ల డాలర్ల విలువైన కంపెనీగా పేర్కొంటూ 2019లో ఐపిఒ జారీచేసి 29 బిలియన్ డాలర్లు సమీకరించింది. ప్రస్తుతం ఎలాన్ మస్క్ కంపెనీ కూడా అంతకుమించి నిధులు సమీకరించే లక్ష్యంతో ఉంది. కంపెనీ విలువలు అమెరికా డాలర్లలోనే 1.77 లక్షలకోట్లుగా ప్రకటించారు.గత ఫిబ్రిరిలో కంపెనీ విలువలు 1.25 లక్షలకోట్ల డాలర్లకంటే ఎక్కువ విలువలకు చేరింది. అందువల్లనే స్పేస్‌ఎక్స్‌కు 74.4 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించేందుకు నిర్ణయించింది. స్పేస్‌ఎక్స్ పరంగాచూస్తే ఇపుడు స్టార్‌లింక్ ఒక్కటే లాభదాయక సంస్థగా నిలిచింది. 11.4 బిలియన్ డాలర్ల రాబడులు సాధించింది. 2025లోనే నిర్వహణ రాబడులు 4.4 బిలియన్ డాలర్లు సాధించింది. స్పేస్ ఎక్స్‌లో 50శాతం వాటా ఎలాన్ మస్క్‌కు ఉంది. ఈ మొత్తం విలువలు 752 బిలియన్‌డాలర్లుగా చెపుతున్నారు.కంపెనీ నిర్దిష్టమైన మైలురాళ్ల బ్రేక్‌చేసే వరకూ మస్క్ మాత్రం తన వాటా షేర్లను విక్రయించకూడదని నిర్ణయించుకున్నారు.స్పేస్ ఎక్స్‌తో పాటే ఓపెన్ ఎఐ, ఆంత్రోపిక్ సంస్థలు కూడా ఐపిఒలకు వస్తున్నాయి.ఆంత్రోపిక్ 900 బిలియన్ డాలర్ల విలువగల కంపెనీగా ఉంది. ఓపెన్ ఎఐ గోల్డ్‌మాన్‌శాక్స్, మోర్గాన్ స్టాన్లీలతోకలిసి చేస్తోంది. ఐపిఒ కార్యకలాపాలు మొత్తం తొలిత్రైమాసికంలో 251 లావాదేవీలద్వారా 42.6 బిలియన్ డాలర్లు నిధుల సేకరణ జరిగిందని కెపిఎంజి గ్లోబల్ వెల్లడించింది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు యధాతథం

# సెన్సెక్స్, నిఫ్టీల్లో ట్రేడిగ్ నామమాత్రం




**ముంబయి, జూన్ 4:** రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ సమీక్షనిర్ణయాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్‌చేయడంతో ఈక్విటీ సూచీలు ఎక్కడికక్కడే ముగిసాయి.వీటికితోడు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాల పరిమితి ముగింపు కూడా తోడయింది. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు అనిశ్చితితో ఇన్వెస్టర్లు ఈక్విటీపెట్టుబడులు విత్‌డ్రాచేయడం కూడా లాభాల జోరుకు కళ్లెం పడింది. మిడ్‌క్యాప్ సూచీ స్మాల్‌క్యాప్‌సూచీల్లో కొనుగోళ్లు కనిపించాయి. పిఎస్‌యు బ్యాంక్‌షేర్లు, కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీల్లో కొంతమేర మద్దతిచ్చాయి.ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 13.84 పాయింట్లుపెరిగి 74,360.01 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 10.95 పాయింట్లు పెరిగి 23,416.55 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. టైటాన్ కంపెనీ 3.48శాతం, ఎటర్నల్ 2.98, ఐసిఐసిఐబ్యాంకు 0.78శాతంచొప్పున పెరిగి సూచీలకు కొంతమద్దతిచ్చాయి. బిఎస్‌ఇలో 2244 షేర్లు పెరిగితే 1940 షేర్లు క్షీణించాయి. మరో 182 షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి 95.83వద్ద ముగిసింది. అంతకుముందురోజు 95.76వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఆగస్టు 6 తేదీ సెటిల్‌మెంట్ దరలు 0.47 శాతం పెరిగి రూ.1,59,270గా నిలిచింది. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడి చమురుజులై సెటిల్‌మెంట్‌దరలు 1.11 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 96.70 డాలర్లుగా కొనసాగింది. యూరోపియన్ షేర్లు పైపైకి ఎగబాకాయి. ఇజ్రాయెల్ లెబనాన్‌మధ్య కాల్పులవిరమణ ఒప్పందం జరగడమే ఇందుకు కీలకం. ఇక వాల్‌స్ట్రీట్‌లో ఎస్‌అండ్‌పి 500తొమ్మిదిరోజుల లాభాల వెల్లువకు బ్రేకులు పడ్డాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 620.72 పాయింట్లవద్ద ముగిసింది. ఎస్‌అండ్‌పి 500 0.74శాతం క్షీణింస్తే నాస్‌డాక్‌కాంపోజిట్ కూడా 0.89శాతంచొప్పున క్షీణించింది. ఇక స్టాక్స్‌పరంగాచూస్తే సెబీ చర్యలకు గురయిన రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ ఐదుశాతం దిగువన ముగిసింది. హీరో మోటోకార్ప్ 0.85శాతం,ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ ఐదుశాతం, ఫిజిక్స్‌వాలా 15.64శాతం, విభార్ స్టీల్ ట్యూబ్స్ 1.45శాతం పెరిగినట్లు ఎక్స్ఛేంజి నివేదికలు చెపుతున్నాయి. జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ 6.58శాతం, అగర్వాల్ ఇండస్ట్రియల్‌కార్పొరేషన్ 20శాతం చొప్పున పెరిగాయి. హెచ్‌పిసిఎల్‌నుంచి రూ.477.5 కోట్ల కాంట్రాక్టు సాధించడమే ఇందుకు కీలకంగా నిలిచింది

## 3500 కోట్ల టార్గెట్‌గా కుకు టెక్నాలజీస్ ఐపిఒ



**ముంబయి, జూన్ 4:** స్టాక్ మార్కెట్లలో ఐపిఒల దూకుడు పెరిగింది. ప్రముఖ ఆడియో అండ్ వీడియో కంటెంట్ ప్లాట్‌ఫాం కుకు ఎఫ్‌ఎం, కుకు టీవీ పేరెంట్ కంపెనీ కుకు టెక్నాలజీస్. ఐపివోకు వస్తోంది. సెబీకి రహస్యంగా ఐపీఓ పత్రాల్ని సమర్పించింది. ఈ ఐపీఓ ద్వారా సుమారు రూ. 3500 కోట్ల వరకు నిధుల్ని సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇక కంపెనీ విలువ రూ.15వేల కోట్లుగా అంచనా వేస్తోంది. ఈ ఐపీఓ కోసం కోటక్ మహీంద్రా, జెఫరీస్, యాక్సిస్ క్యాపిటల్, జేఎం ఫైనాన్షియల్ వంటివి మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి. రహస్య మార్గంగా ఐపీఓ అంటే దీనిని కాన్ఫిడెన్షియల్ రూట్ అని పిలుస్తారు. ఇక్కడ కంపెనీ తన ఆర్థిక వివరాల్ని, ఇతర వ్యాపార వివరాల్ని రహస్యంగా ఉంచుతుంది. ఇది సాధారణ ప్రజలకు, పోటీ కంపెనీలకు కనిపించవు. సెబీ మాత్రమే పరిశీలిస్తుంది. ఏమైనా మార్పులు ఉంటే చెబుతుంది. సెబీ ఆమోదించాక మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చే సమయంలో వివరాల్ని సాధారణ ప్రజల కోసం వెబ్‌సైట్లలో ఉంచుతారు. ఈ ఐపీఓలో భాగంగా ఫ్రెష్ ఇష్యూతో పాటు ఇప్పటికే ఉన్న ఇన్వెస్టర్ల నుంచి కూడా షేర్ల విక్రయం ఆఫర్ ఫర్ సేల్ ఉండనుంది. ఐపీఓ ద్వారా వచ్చే నిధుల్ని ప్రధానంగా ఏఐ, టెక్నాలజీ మౌలిక సదుపాయాలు, కంటెంట్ డెవలప్‌మెంట్, విస్తరణ కోసం వినియోగించనున్నట్లు పేర్కొంది.గత ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ ఆదాయం సుమారు రూ.1400కోట్ల వరకు ఉంది. భారత దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి కుకు టెక్నాలజీస్ కంపెనీతో మంచి సంబంధం ఉంది.

## మారుతినుంచి తొలి ఇ20 ఫ్లెక్స్‌ఫ్యూయల్ వ్యాగన్‌ఆర్




**న్యూఢిల్లీ, జూన్ 4:** దేశంలో ప్రత్యామ్నాయ, స్వచ్ఛ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా వాహన తయారీ దిగ్గజం మారుతి సుజుకి తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ ప్యాసింజర్ కారు వ్యాగన్‌ఆర్ ఫ్లెక్స్‌ఫ్యూయల్ ప్రోటోటైప్‌ను గురువారం ఆవిష్కరించింది. ఈ కొత్త మోడల్ ఇ-20 (20 శాతం ఇథనాల్) నుంచి ఇ100 (100 శాతం ఇథనాల్)వరకు ఎలాంటి ఇథనాల్‌పెట్రోల్ మిశ్రమంతోనైనా నడిచే సామర్థం కలిగి ఉండటం విశేషం. పెట్రోల్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, జీవ ఇంధనాల వాడకాన్ని పెంచాలన్న భారత ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ కారును అభివృద్ధి చేసినట్లుమారుతి తెలిపింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పెట్రోలియం మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరి హాజరయ్యారు.

ప్రత్యామ్నాయ ఇంధన వ్యూహంలో భాగంగా డీజిల్‌లో 15 శాతం ఐసోబ్యూటనాల్‌ను కలిపే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు. పాత వాహనాలను యూరో 6 ప్రమాణాలకు అనుగుణంగా ఫ్లెక్స్ ఫ్యూయల్ వెహికల్స్‌గా మార్చేందుకు కృషి చేయాలని మారుతి సుజుకి, హీరో మోటోకార్ప్ వంటి సంస్థలను గడ్కరీ కోరారు. మారుతి సుజుకి ఎండీ, సీఈఓ హిసాషి టేకూచి మాట్లాడుతూ, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), హైడ్రోజన్ వంటి ఇతర క్లీన్ టెక్నాలజీలపై కూడా తాము దృష్టి సారించామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో అమ్ముడైన మొత్తం గ్రీన్ వెహికల్స్‌లో దాదాపు సగం మారుతి సుజుకివేనని కంపెనీ మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. కేవలం ఓలా, ఉబర్ వంటి ఫ్లీట్ ఆపరేటర్లు, కమర్షియల్ అవసరాల కోసం మాత్రమే అందుబాటులోకి తెచ్చారు.

కొత్త వ్యాగన్‌ఆర్‌లో 1.2లీటర్, 4సిలిండర్ కే12వి ఇంజిన్‌ను ఉపయోగించారు. అధిక ఇథనాల్ వాడకానికి అనువుగా ఉండేలా ఇంజిన్‌లో ప్రత్యేక మార్పులు చేశారు. ఇ20 ధరలు రూ.8.50 లక్షలవరకూ ఉంటుందని అంచనా.

## యేడాదికే బోర్డు తిప్పేసిన ఐటి స్టార్టప్

## రోడ్డునపడ్డ ఐదువేల మంది ఉద్యోగులు




**పూణె, జూన్ 4:** మహారాష్ట్రలోని పూణె హింజేవాడి ఐటీ హబ్‌లో ఏడాది కిందట స్టార్ట్ అయిన ఒక ఐటీ స్టార్టప్‌ను హటాత్తుగా మూసివేసి కార్యకలాపాల్ని నిలిపివేసింది. దీంతో వందలాది ఐటీ ఇంజినీర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇంటర్న్లు రోడ్డున పడ్డారు. హైశాలరీలు,ల్యాప్‌టాప్స్ ఇస్తామని మంచి కెరీర్ ఉంటుందని స్థిరమైన జీతాలు ఇస్తామని ఇలా ఆకర్షణీయ ఆఫర్లు ప్రకటించి చేరిన యువకుల్ని భారీ మోసం చేసింది. 2025లోనే భారీ స్థాయిలో ఫ్రెషర్లను నియమించుకుంది. ఈ ఏప్రిల్‌లో ఒక్కసారిగా మూతపడింది. రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది థింక్‌టెక్ యాజమాన్యం. జనవరి నుంచి జీతాలు కూడా చెల్లించలేదు. ఇచ్చిన చెక్స్ కూడా బౌన్స్ అయ్యాయి.

ఆఫీసుకు వెళ్లిన ఉద్యోగులు తాళం వేసి ఉండటం చూసి షాకయ్యారు. 700 మందికిపైగా ఉద్యోగులు వీరిలో చాలా వరకు ఫ్రెషర్లుఉన్నారు. ప్రారంభంలో ఒక్కొక్కరి నుంచి రూ. 15 వేల వరకు సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో వసూలు చేసి ఆ డబ్బును దుర్వినియోగంచేసిందన్న ఫిర్యాదులున్నాయి. కొందరికి ల్యాప్‌టాప్స్ ఇవ్వకపోగా ఇంకా డిపాజిట్ కూడా తిరిగి ఇవ్వలేదని చెబుతున్నారు. బాధితుల పిర్యాదుతో ఐటీ ఉద్యోగుల ఫోరమ్ ఎఫ్‌ఐటిఇ ఆధ్వర్యంలో ఫిర్యాదుచేసారు. హింజేవాడి పోలీసులు సీఈఓ హర్షల్ రాక్రే సహా మరో ఇద్దరు ఎగ్జిక్యూటివ్స్‌ను మోసం, నమ్మక ద్రోహం ఆరోపణలతో అరెస్ట్ చేశారు. గత 8 నెలల్లో పుణెలో మూతబడిన ఐదో కంపెనీ అని తెలుస్తోంది. మొత్తం మీద 4 వేల నుంచి 5 వేల మంది వరకు ఉద్యోగులు రోడ్డునపడ్డారు. ఈ ఘటన ఐటీ రంగంలో స్టార్టప్స్ పేరిట జరుగుతున్న మోసాన్ని మరోసారి గుర్తుచేసిందని చెప్పొచ్చు. ఇది ఉద్యోగ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చేరే ముందు కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని హెచ్చరిస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., Renigunta Road, 3rd Mile Stone, Tirupati-517507 Ph. No. 2238770, Fax:: 08772238790, RNI No.64860/9 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.



# ఇజ్రాయెల్ - లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం

## ఇరాన్‌తో యుద్ధం ముగించడానికేనా?

**వాషింగ్టన్,జూన్ 4:** పశ్చిమాసియాలో శాంతి స్థాపనలో భాగంగా అమెరికా జోక్యంతో వరుసగా దాడులు చేసుకుంటున్న ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనా విభాగం వెల్లడించింది. ఈ పరిణామం ఇరాన్‌తో, అమెరికా, ఇజ్రాయెల్ కలిసి చేస్తున్న యుద్ధం ముగింపునకు కూడా ఉపయోగపడుతుందని అమెరికా అభిప్రాయపడింది. కాల్పుల విరమణ వెనుక ఇరాన్ ఉన్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ వరుసగా దాడులు చేస్తూనే ఉంది. దీంతో లెబనాన్‌పై దాడులు ఆపకపోతే అమెరికాతో శాంతి చర్చలు కొనసాగించలేమని ఇరాన్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ జోక్యం చేసుకుని ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేలా చేసినట్లు సమాచారం. ఇరు దేశాల ప్రతినిధులు కాల్పుల విరమణకు అంగీకరించారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తుండగా, అమెరికా కూడా ఇరాన్‌లోని దీవులపై దాడులకు తెగబడింది. బదులుగా ఇరాన్ కూడా యూఏఈ, కువైట్‌పై దాడులు చేస్తోంది. మరోవైపు హోర్ముజ్ జలసంధి వద్ద ఇరాన్, అమెరికా దళాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య తాజా ఒప్పందం వల్ల సరిహద్దులో శాంతి భద్రతలు నెలకొంటాయి. ఇరాన్ మద్దతు ఇస్తున్న హెజ్బొల్లా తీవ్రవాదులు కూడా ఇజ్రాయెల్‌పై దాడులు ఆపాలి. లెబనాన్‌లోని సౌత్ లిటాని ప్రాంతం నుంచి హెజ్బొల్లా సాయుధ బలగాలు పూర్తిగా తప్పుకోవాలి. అలాగే ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా జరిపే దాడులను పూర్తిగా నిలిపివేయాలి. అలా జరిగితేనే ఈ కాల్పుల విరమణ అమలులో ఉంటుంది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు లేవు కాబట్టి సరిహద్దులో పైలట్ జోన్లు ఏర్పాటు చేసి, పరిస్థితిని సమీక్షిస్తుంటారు. సరిహద్దులో లెబనాన్ ఆర్మీ మాత్రమే పని చేస్తుంది. దీనివల్ల ఆయా ఉగ్రవాద్యకలాపాల్ని తగ్గిస్తారు. రెండు దేశాల మధ్య మరోసారి జూన్ 22న చర్చలు జరుగుతాయి. భవిష్యత్‌లో ఇరు దేశాల మధ్య సంబంధాల్ని ఆయా దేశాలు మాత్రమే నిర్ణయించుకుంటాయని తాజా ఒప్పందంలో నిర్ణయించారు.



# ఐసొలేషన్ కేంద్రాలనుంచి ఎబోలా రోగులు పరార్

**కిన్షాసా, జూన్ 4:** ఆఫ్రికా ఖండంలో ఎబోలా వైరస్ మరింత ఉధృతంగా మారుతుండటంతో రోగులను ఐసొలేషన్ కేంద్రాలకు తరలించి నిపుణుల పర్యవేక్షణలోచికిత్సలు అందిస్తుంటే మరోవైపు ఐసొలేషన్ కేంద్రాల నుంచి బాధితులు పారిపోతున్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వాలు తీవ్ర కలవరం వ్యక్తంచేస్తున్నాయి. కాంగోలోని దక్షిణ కివు ప్రావిన్స్ పరిధిలో ఉన్న కటానా పట్టణంలో ఒక భయానక ఘటన వెలుగు చూసింది. ఎబోలా వైరస్ బారిన పడి మరణించిన ఒక వ్యక్తికి అధికారిక నిబంధనల ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య బృందంపై స్థానిక మూకలు ఒక్కసారిగా దాడికి తెగబడ్డాయి. ఈ ఆకస్మిక దాడితో భయాందోళనకు గురైన రక్షణ బృందం మృత దేహాన్ని అక్కడికక్కడే వదిలేసి ప్రాణాలు దక్కించుకోవడానికి పారిపోయింది. అనంతరం స్థానికులే నేరుగా ఆ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. అయితే ఎలాంటి రక్షణ కవచాలు లేకుండా మృతదేహాన్ని తాకడం వల్ల వైరస్ సమాజంలోకి మరింత వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని అక్కడి ఆరోగ్య అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గందరగోళం ఇలా ఉండగానే ఇటూరి ప్రావిన్స్‌లోని ఎబోలా ప్రత్యేక చికిత్సా కేంద్రాల నుంచి 11 మంది రోగులు అధికారుల కళ్లు గప్పి పారిపోవడం తీవ్ర కలకలం రేపింది. సాయుధ మూకలు కొన్ని ప్రాంతాల్లో తిరుగుతూ వైద్యులు, మానవతా స్వచ్ఛంద సంస్థల సేవలపై ఆంక్షలు విధిస్తూ ఆటంకాలు కలిగిస్తుండటంతో క్షేత్రస్థాయిలో భద్రతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీవ్రరూపం దాల్చుతున్న మరణాల సంఖ్య కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 363 ఎబోలా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

ఈ వైరస్‌లోని ప్రమాదకరమైన బుండిబుగ్యో వేరియంట్ కారణంగా దేశంలో ఇప్పటి వరకు 62 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఆస్తికోసం కుటుంబసభ్యులనే హతమార్చిన కొడుకు


## వాటాలు తేలక స్నేహితుడి చేతిలో దారుణ హత్య

**ప్రయాగ్‌రాజ్, జూన్ 4:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి సామూహిక హత్యల కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్యలకు కారణంగా అత్యాశ, నమ్మకద్రోహమేనని నిర్ధారించారు. ఇంట్లో ఉన్న రూ.2 కోట్ల నగదు, బంగారు ఆభరణాల కోసం ఓ కొడుకు తన స్నేహితుడితో కలిసి తల్లిదండ్రులను, తోబుట్టువును దారుణంగా చంపాడు. ఆ తర్వాత లూటీ చేసిన సొమ్ము పంపకాల విషయంలో గొడవ జరిగి స్నేహితుడి చేతిలో హత్యకు గురయ్యాడు. ప్రయాగ్‌రాజ్‌లోని సౌత్ మలకా ప్రాంతంలో ఈ సామూహిక హత్యలు సంచలనం రేపాయి. 70 ఏళ్ల వీరేంద్ర వైశ్య తన భార్య అనితా వైశ్య (60), కుమార్తె మీనాక్షి వైశ్య (40), కుమారుడు అభిషేక్ వైశ్య (38) తో కలిసి సౌత్ మలాకాలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో గత కొంతకాలంగా ఆస్తి పంచాలంటూ కొడుకు అభిషేక్ వైశ్య తండ్రి వీరేంద్ర వైశ్యతో గొడవ పడుతున్నాడు.ఆస్తిని పంచి ఇచ్చేందుకు వీరేంద్ర నిరాకరించాడు. గొడవ కారణంగా కొడుకును ఇంట్లోంచి వెళ్లగొట్టాడు. దాంతో అభిషేక్ వైశ్య కుటుంబంపై కక్ష పెంచుకున్నాడు. పైగా ఇంట్లో ఉన్న రూ.2 కోట్ల నగదు, బంగారు ఆభరణాలు దొంగిలించి జల్సా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ విషయం స్థానికంగా సమోసాలు అమ్ముకునే తన స్నేహితుడు సన్నీ గుప్తా (35) కు చెప్పి హత్యలకు ప్లాన్ చేశారు. ప్లాన్ ప్రకారం ఆదివారం హత్యలకు ముందు ఇద్దరూ కలిసి అభిషేక్ వైశ్య ఇంటికి సమీపంలోని అతడి దుకాణంలో మద్యం సేవించారు. అనంతరం ఇద్దరూ ఇంట్లో చొరబడి వీరేంద్ర వైశ్యను, అనితా వైశ్యను, మీనాక్షి వైశ్యను చంపేశారు. తిరిగి దుకాణానికి వచ్చి దొంగిలించిన సొమ్మును పంచుకునే ప్రయత్నం చేశారు. వాటాల లెక్క కుదరక ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో స్నేహితుడు సన్నీ గుప్తా అభిషేక్ వైశ్యను తలపైరాడ్డుతో బలంగా కొట్టి హతమార్చాడు. లూటీ సొమ్ము మొత్తం ఎత్తుకుని పారిపోయాడు.

# అమెరికా చట్టసభల్లో అధ్యక్షుడు ట్రంప్‌కు షాక్!

## ఇరాన్ సైనిక చర్య వెంటనే విరమించాలని ఓటింగ్!

### అనుకూలంగా 215, వ్యతిరేకంగా 208 ఓటు



**వాషింగ్టన్, జూన్ 4:** ఇరాన్‌తో యుద్ధం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారీ షాక్ తగిలింది. ఇరాన్ యుద్ధం నుంచి అమెరికా దళాలను ఉపసంహరించుకోవాలనే తీర్మానానికి అమెరికా ప్రతినిధుల సభ బుధవారం ఆమోదం తెలిపింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 215 మంది వ్యతిరేకంగా 208 మంది ఓట్లు వేశారు. అనవసర, భారీ ఖర్చుతో కూడిన ఈ సైనిక చర్యకు వెంటనే ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. విదేశీ వ్యవహారాల కమిటీలో సభ్యుడు న్యూయార్క్ డెమొక్రాట్ ప్రతినిధి గ్రెగొరీ మీక్స్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానంపై సభలో నిర్వహించిన ఓటింగ్‌లో నలుగురు రిపబ్లికన్‌లు అనుకూలంగా ఓటువేయడం గమనార్హం. ట్రంప్ చర్యలను సొంత పార్టీ సభ్యులు వ్యతిరేకించడం చర్చనీయాంశంగా మారింది. రిపబ్లికన్‌లకు మెజార్టీ ఉన్న ప్రతినిధుల సభలో తొలిసారి ట్రంప్‌కు వ్యతిరేకంగా తీసుకొచ్చిన తీర్మానం ఆమోదం పొందడం గమనార్హం. కాంగ్రెస్ అధికారికంగా యుద్ధం ప్రకటించడం లేదా సైనిక చర్యలకు ఆమోదం తెలిపితే తప్పా ఇరాన్‌పై అమెరికా సైన్యాలు ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడకూడదని ట్రంప్‌ను ఈ తీర్మానం ఆదేశిస్తుంది.యుద్ధ అధికారాల తీర్మానాన్ని ఆమోదించడం ట్రంప్‌కి ఎదురు దెబ్బ.

# టిఎంసికి 20 మంది ఎంపిలు గుడ్‌బై!

**కోల్‌కతా/న్యూఢిల్లీ, జూన్ 4:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి మరో షాక్ తగిలింది. బుధవారం తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) నుంచి 60 మంది ఎమ్మెల్యేలు బీజేపీలో తమనే అసలైన టిఎంసి శాసనసభ్యులుగా గుర్తించాలంటూ 60 మంది అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ ఇవ్వడం, ప్రతిపక్ష నాయకుడిగా రితాబ్రత బెనర్జీని గుర్తించాలని కోరారు. రితాబ్రత బెనర్జీని పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా గుర్తిస్తూ స్పీకర్ ప్రకటించారు. ఇదిలా ఉండగా, టిఎంసి లోక్‌సభ ఎంపీల్లోనూ చీలిక వస్తున్నట్టు పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. బెంగాల్ అసెంబ్లీలో తృణమూల్ కాంగ్రెస్‌ను చుట్టుముట్టిన సంక్షోభం, పార్లమెంటులో మమతా బెనర్జీ పార్టీని కూడా దెబ్బ తీస్తుందా? అనే చర్చ సాగుతోంది. కనీసం 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు బిజెపితో సంప్రదింపులు జరుపుతున్నారని, వారు పార్టీ మారడానికి ప్రణాళికలు రచిస్తున్నారని రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ సాగుతోంది. ఈ చర్చలు అత్యున్నత స్థాయిలో జరుగుతున్నాయని, పార్టీ మారడానికి ఆ ఎంపిలు తమ ఆసక్తిని వ్యక్తం చేశారని ఆ వర్గాలు మరింత వివరించాయి. పార్లమెంటు ఉభయ సభల్లో కలిపి తృణమూల్ కాంగ్రెస్‌కు మొత్తం 41 మంది ఎంపీలు ఉన్నారు. లోక్‌సభలో 28 మంది, రాజ్యసభలో 13 మంది ఉండగా, వీరిలో 20మందికి పైగా ఎంపిలు తృణమూల్ కాంగ్రెస్‌ను వీడి కమలం పార్టీలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని సమాచారం. ఏ చిన్న చీలిక ఏర్పడినా అది టిఎంసిని మరింత బలహీనపరచడమే కాకుండా బిజెపిని బలోపేతం చేస్తుంది. ఇదిలా ఉండగా, బిధాన్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కృష్ణ చక్రవర్తి రాజీనామా చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి 'అత్యంత స్నేహితురాలు'గా పేరుగాంచారు. ఆమె ఒకప్పుడు యూత్ కాంగ్రెస్‌తో అనుబంధం కలిగి ఉండేవారు. ఆ విధంగానే ఆమె మమతను మొదటిసారి కలిశారు. 1998లో మమతా బెనర్జీ కాంగ్రెస్‌ను వీడి తృణమూల్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేసినప్పుడు, కృష్ణ ఆ కొత్త పార్టీలో చేరారు. బుధవారం మాజీ రాష్ట్ర మంత్రి ఫిర్హాద్ హకీమ్ కోల్‌కతా మేయర్ పదవికి రాజీనామా చేశారు. మమతా బెనర్జీ అనుమతి తీసుకున్న తర్వాతే ఫిర్హాద్ ఈ నిర్ణయం తీసుకున్నారని తృణమూల్ ఎమ్మెల్యే కునాల్ ఘోష్ తెలిపారు. అయితే, ఈ విషయంపై ఫిర్హాద్ ఇంకా స్పందించలేదు. అంతకు ముందు, హుగ్లీ జిల్లాలోని చందనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కూడా తృణమూల్ నియంత్రణ కోల్పోయింది. మేయర్, రామ్ చక్రవర్తి, పదవికి రాజీనామా చేయగా, అక్కడ ఒక నిర్వాహకుడిని నియమించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమి పాలైనప్పటి నుండి, రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో తృణమూల్ ప్రజాప్రతినిధుల రాజీనామాల వెల్లువ కొనసాగుతోంది. ఆ పరంపరకు తాజాగా చేరిన పరిణామం బిధాన్నగర్ మేయర్ రాజీనామా. దీంతో మమతకు పరిస్థితులు మరింత కష్టంగా మారాయి. అయితే, బిజెపి నాయకత్వం కనీసం ప్రస్తుతానికి టిఎంసి నుండి ఎవరినీ చేర్చుకోవడానికి సిద్ధంగా లేదు. కానీ, ఏ పరిస్థితుల్లోనూ బిజెపిలో చేరని కొంతమంది లోక్ సభ ఎంపీలు ఉన్నారు. బిజెపి త్వరలో ప్రవేశ పెట్టాలని యోచిస్తున్న డీలిమిటేషన్ బిల్లుతో సహా అనేక బిల్లులను ఆమోదింపజేసుకోవడానికి పార్టీకి మద్దతు ఇవ్వవచ్చు ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీలో చేసినట్లే ఇక్కడ కూడా చేస్తే, మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీల రాజకీ



- బిజెపి అగ్రనాయకులతో సమాలోచనలు
- తొలుత కోల్‌కతా మేయర్, తర్వాత బిధాన్నగర్ మేయర్ రాజీనామా
- మమతా బెనర్జీకి మరో షాక్



# భారత్‌కుచేరిన రష్యా ఎస్-400 నాలుగో స్క్వాడ్రన్!

**న్యూఢిల్లీ, జూన్ 4:** భారతీయ వైమానిక రక్షణ సామర్థ్యం మరింత మెరుగుపడింది. ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థకు చెందిన నాలుగో స్క్వాడ్రన్ ఇండియాకు చేరింది. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఈ క్షిపణి వ్యవస్థ ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లో క్షిపణులు, లాంచర్లు, సెన్సార్లు, రేడార్లు ఉంటాయి. దశల వారీగా రష్యా నుంచి భారత్‌కు ఈ పరికరాలు వస్తున్నాయి. దీనిలో భాగంగా తొలి కన్‌సైన్మెంట్ ఇవాళ చేరుకున్నట్లు అధికారులు చెప్పారు. రాబోయే రోజుల్లో మిగితా పరికరాలు దిగుమతికానున్నాయి. ఒకసారి అసెంబ్లింగ్ చేస్తే, ఇక భారతీయ వైమానిక దళం ఎస్400 క్షిపణి వ్యవస్థను ఆపరేషన్‌లోకి తీసుకురావచ్చు. 2018లో రష్యాతో ఎస్400 కొనుగోలు కోసం 5.4 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. అయితే రెండేళ్ల క్రితం మూడు క్షిపణి వ్యవస్థలను డెలివరీ చేశారు. ఇక రష్యాఉక్రెయిన్ యుద్ధం వల్ల మరో రెండు సిస్టమ్‌ల డెలివరీ ఆలస్యం అవుతోంది. గత ఏడాది ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, క్రూయిజ్ మిస్సైళ్లను ఎస్ 400 సిస్టమ్ సమర్థవంతంగా ఎదుర్కొన్నది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎస్400 పనితీరుకు చెందిన ఓ వీడియోను కూడా వైమానిక దళం రిలీజ్ చేసిన విషయం తెలిసిందే.

# అమిత్‌షాపై వ్యాఖ్యల వివాదం

## మమతపై ఎఫ్‌ఐఆర్ నమోదు



**కోల్‌కతా, జూన్ 4:** హోం మంత్రిత్వ శాఖపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. ఒక న్యాయవాది ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిలిగురి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. జూన్ 2న కోల్‌కతాలోని రాణి రష్మోని రోడ్డులో జరిగిన నిరసన సభలో బెనర్జీ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఈ ఫిర్యాదు ఉంది. ఆ సభలో ఆమె బంగ్లాదేశ్ జాతీయుడు ఉస్మాన్ హదీ హత్యను ప్రస్తావిస్తూ, కేంద్ర హోం మంత్రిత్వ శాఖను, హోం మంత్రి అమిత్ షాను ఇరికించేలా వ్యాఖ్యలు చేశారు. గత డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉస్మాన్ హదీ హత్యకు గురయ్యాడని ఆమె ఆరోపించారు. హదీ హంతకులు మేఘాలయ సరిహద్దు దాటి జనవరిలో పశ్చిమ బెంగాల్‌కు రాగా, రాష్ట్ర స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) వారిద్దరినీ అరెస్టు చేసింది. జూన్ 2న జరిగిన ఒక నిరసన సభలో ప్రసంగిస్తూ మమతా ఈ విషయాన్ని లేవనెత్తారు. ఆ హత్య మరో దేశంలో జరిగినప్పటికీ, అందులో ఎవరు పాలుపంచుకున్నారో తనకు తెలుసని ఆమె సూచించారు. ఆమె హోం మంత్రిత్వ శాఖపై ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై న్యాయవాది రింకీ సేన్ చటర్జీ స్పందిస్తూ ఆమె ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయాన్ని నేరుగా హోం మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకువెళ్లి ఉండవచ్చని రింకీ సేన్ అన్నారు. "కానీ ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరిగిన ఒక హత్య, హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పథకం ప్రకారం జరిగిందని ఆమె ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు చేయడం ద్వారా, ఆమె భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ, ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. ఆమె వ్యాఖ్యలు బంగ్లాదేశ్‌లోని హిందువుల భద్రతను ప్రమాదంలో పడేశాయి," అని సేన్ అన్నారు. మమతా పదవిలో ఉన్నప్పుడు దేశ గోప్యతను కాపాడతానని ప్రమాణం చేశారని, కానీ పదవి నుంచి వైదొలిగిన తర్వాత దానికి బదులుగా మత ఛాందసవాద శక్తులను రెచ్చగొడుతున్నారని సేన్ ఆరోపించారు. మమతపై న్యాయవాది రింకీ సేన్ చటర్జీ ఫిర్యాదు చేయగా, సిలిగురి పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.

# నేను తప్పుచేస్తే.. భారత్‌కళ్లుగప్పి వెళ్లడం అసాధ్యం! - ఐపిఎల్ వ్యవస్థాపక చైర్మన్ లలిత్‌మోడీ



**లండన్, జూన్ 4:** తాను దేశం విడిచి పారిపోయిన వ్యక్తి ననే ప్రచారాన్ని ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ తీవ్రంగా ఖండించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని చెప్పారు. తాను తప్పుచేసి పారిపోయి ఉంటే ప్రభుత్వం తనను ఎప్పుడో పట్టుకునేదని అన్నారు. భారత్ లాంటి శక్తిమంతమైన దేశం కళ్లుగప్పి ప్రపంచమంతా తిరగడం అసాధ్యమని పేర్కొన్నారు. తాను పారిపోతున్నట్లు మీడియానే తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. దేశంలో మీపై ఉన్న కేసులను పూర్తిగా క్లియర్ చేసుకునేందుకు భారత్‌కు తిరిగి వస్తారా అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు లలిత్ మోడీ ఆసక్తికర సమాధానం చెప్పారు. తప్పు చేయలేదని రుజువు చేసుకోవాలనే బలమైన కోరిక ఇప్పుడు తనలో లేదని స్పష్టంచేశారు. తనపై వస్తున్న ఆర్థిక అవకతవకలు, మనీ లాండరింగ్ ఆరోపణలను తోసిపుచ్చారు. కేవలం రాజకీయ కారణాలతోనే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో, ఎన్నికల ర్యాలీలలో తన పేరును ప్రస్తావించడంపై లలిత్ మోదీ మండిపడ్డారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ రాహుల్ గాంధీ తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. క్రికెట్‌తో ప్రజలకు ఉన్న సెంటిమెంట్‌ను వాడుకోవడానికే తన పేరును ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు.

# సంపదలో దక్షిణాది సిఎంలు టాప్

## మొదటి మూడు స్థానాల్లో కర్ణాటక, ఎపి, తమిళనాడు సిఎంలే

**న్యూఢిల్లీ, జూన్ 4:** భారత్ సంపన్న సీఎంలలో దక్షిణాది నేతలే టాప్ 3 లో ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్లద్వారా తెలుస్తోంది. వీరిలో కర్ణాటక సీఎం డీకే శివ కుమార్ 2023 కర్ణాటక అసెంబ్లీ ఎలక్షన్స్ సమయంలో సమర్పించిన అఫిడవిట్ ప్రకారం మొత్తం ఆస్తుల విలువ రూ. 1413 కోట్లు. దీంట్లో వాణిజ్య ఆస్తులు, వ్యవసాయ భూములు, నివాస స్థలాలు, పెట్టుబడులు, షేర్లు సహా బ్యాంక్ డిపాజిట్లు, బంగారం, ఇతర ఆస్తులు కూడా ఉన్నాయి. 2008లో రూ. 75 కోట్లుగానే ఉండగా ఈ 18 ఏళ్లలో ఈ స్థాయిలో సంపద పెరగడం విశేషం. కాగా శివ కుమార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే ముందు వరకు ఏపీ సీఎం చంద్రబాబు దేశంలో ధనిక సీఎంగా ఉండేవారు. ఇప్పుడు ఆయన రూ. 931 కోట్ల సంపదతో రెండో స్థానానికి పడిపోయారు. 2024 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆయన సంపదలో అప్పుడు పెద్ద భాగం హెరిటేజ్ ఫుడ్స్ షేర్ల ద్వారానే వచ్చింది. ప్రస్తుతం మాత్రం అందులో చంద్రబాబుకు షేర్లు లేవు. చంద్రబాబు కుటుంబానికి వాటా ప్రకారం హెరిటేజ్ షేర్లు పెరగడంతో సంపద పెరుగుతూ వచ్చింది. తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ కూడా దేశంలోని ధనిక సీఎంల జాబితాలో టాప్ 3 లో చోటు సంపాదించారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం విజయ్ కుటుంబం ఆస్తుల విలువ రూ. 648 కోట్లుగా ఉంది. దీంట్లో ఎక్కువగా సినీ రంగంలో వచ్చిన ఆదాయం, స్థిరాస్తులు, పెట్టుబడులు, ఇతర వాణిజ్య ఆస్తులు ఉన్నాయి. ఇక అరుణాచల్‌ప్రదేశ్‌సీఎం పెమాఖండు అత్యంత ధనిక ముఖ్యమంత్రుల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచారు. ఈయన సంపద రూ. 332 కోట్లకుపైనే ఉంది. ఈశాన్య రాష్ట్రాల నుంచి చూస్తే ఈయనదే టాప్ పొజిషన్. 37 ఏళ్ల వయసులోనే సీఎం పీఠం ఎక్కిన పెమాఖండు 2016 నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్ సీఎం నెయిఫియు రియో దేశంలో ప్రస్తుతం ఐదో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఈయన ఆస్తుల విలువ రూ. 46 కోట్లుగా ఉంది. నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందిన ఈయన రాష్ట్రానికి అత్యధిక కాలం సీఎంగా సేవలందించిన వారిలో ఒకరిగా ఉన్నారు. 2003 నుంచి 2014 వరకు మళ్లీ 2018 నుంచి ఇంకా సీఎంగా కొనసాగుతున్నారు. ఈయన అత్యధికంగా 5 సార్లు సీఎంగా ప్రమాణం చేయడం విశేషం. దేశంలోని ధనిక సీఎంల లిస్ట్ గమనిస్తేతొలి 3 స్థానాల్లో ముఖ్యమంత్రులు అందరూ దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారే ఉన్నారు. డీకే శివకుమార్, చంద్రబాబు నాయుడు, జోసెఫ్ విజయ్‌లు వరుసగా టాప్ 3 లో ఉన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంపద రూ. 30 కోట్లుగా ఉంది. ఇక టాప్10 ఒకసారి గమనిస్తే ఇందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా చోటు సంపాదించారు.

# మళ్లీ నీట్‌రాయాలన్న ఒత్తిడితో విద్యార్థిని ఆత్మహత్య



**భోపాల్, జూన్ 4:** నీట్‌పేపర్ లీకేజితో మళ్లీపరీక్షలు రాయాలంటేనే విదార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక యువతి మళ్లీ నీట్ పరీక్ష రాసే ఓపిక లేక ఆత్మహత్య చేసుకుంది. మధ్యప్రదేశ్‌లో రాజకీయ దుమారం రేపుతోంది. మధ్యప్రదేశ్, మావ్‌గంజ్ జిల్లాలోని, మగానియా గ్రామానికి చెందిన ఆకాంక్ష చతుర్వేది (18) అనే యువతి కొంతకాలంగా నీట్ కోసం ప్రిపేరైంది. ఆమెకు అండగా ఉండటం కోసం తను కోచింగ్ తీసుకుంటున్న నాగ్‌పూర్‌లోనే ఆమె తల్లిదండ్రులు కూడా ఉంటున్నారు. తండ్రి వ్యవసాయం చేస్తూ, వంటలు కూడా చేసేవాడు. ఆ సంపాదనతోనే కూతుల్ని డాక్టర్ చేయాలని కలగన్నారు. ఆమె చదువు కోసం రూ.3 లక్షల అప్పు చేశారు. తండ్రి రైతు కాబట్టి కిసాన్ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి ఈ డబ్బు తీసుకున్నారు. బంధువుల నుంచి కూడా కొంత అప్పు చేశారు. ఈ క్రమంలో బాగా చదువుకున్న ఆకాంక్ష తాను నీట్ పరీక్ష బాగా రాసినట్లు అందరికీ చెప్పింది. నీట్ పరీక్ష గత నెల 3న జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష బాగా రాశానని, తనకు మంచి ఫలితం వస్తుందని పరీక్ష అనంతరం తన బంధువులు, సన్నిహితులకు చెప్పింది. వారం రోజులకే నీట్ పేపర్ లీకైన విషయం బయటపడింది. దీంతో పరీక్షను ఎన్‌టీయే రద్దు చేసింది.

ఈ నేపథ్యంలో ఆమె మళ్లీ పరీక్ష రాయాలా అనే ఒత్తిడికి గురైంది. దీంతో మే 20న తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. ఈ సందర్భంగా ఒక సూసైడ్ నోట్ కూడా రాసింది. తనకు మళ్లీ నీట్ పరీక్ష రాసేంత శక్తి లేదని ఆ లేఖలో పేర్కొంది. తన తల్లిదండ్రుల ఆకాంక్షలకు నెరవేర్చలేకపోతున్నానని, వారికి క్షమాపణలు అంటూ లేఖలో పేర్కొంది. ఇప్పుడీ అంశం మధ్యప్రదేశ్‌లో రాజకీయాలకు వేదికగా మారింది. అక్కడ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడుతోంది. మరోవైపు కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్‌ఎస్‌యూఐ నేతలు ఆ కుటుంబానికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. వారు తీసుకున్న కిసాన్ క్రెడిట్ లోన్ రూ.3 లక్షలకు సంబంధించి బాకీ చెల్లించడంలో సాయపడతామన్నారు. తాము ఆకాంక్ష కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# సంక్షిప్తంగా..

## న్యూజిలాండ్ చట్టసభ ప్రతినిధులు.. నలుగురిపై చైనా నిషేధం




బీజింగ్, జూన్ 4: న్యూజిలాండ్‌కు చెందిన నలుగురు చట్టసభ ప్రతినిధులపై చైనా నిషేధం విధించింది. ఓ యేడాది పాటు చైనాలో పర్యటించకుండా ఆంక్షలు విధించింది. తైవాన్‌కు పార్లమెంటరీ ట్రిప్ వేసిన కివీస్ ప్రతినిధులు క్షమాపణలు చెప్పాలని చైనా డిమాండ్ చేసింది. తొలిసారి కివీస్ చట్టసభ ప్రతినిధులపై చైనా నిషేధం విధించిందని వెల్లింగ్టన్‌లోని ప్రభుత్వ అధికారి తెలిపారు. తైవాన్ అంశంలో ఇటీవల చైనా ఆంక్షలను బలోపేతం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే బీజింగ్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు న్యూజిలాండ్ విస్మరించినట్లు చైనా పేర్కొన్నది. ముందస్తు వార్నింగ్‌లు ఇచ్చినా కివీస్ ప్రతినిధులు తైవాన్ వెళ్లినట్లు చైనా వెల్లడించింది. వెల్లింగ్టన్‌లో ఉన్న చైనా ఎంబసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది.

## పంజాబ్‌లోని ఐదు ప్రముఖ దేవాలయాలకు బాంబు బెదరింపులు



**అమృత్‌సర్, జూన్ 4:** పంజాబ్‌లోని ఐదు ప్రముఖ దేవాలయాలు, కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు గురువారం బాంబు బెదిరింపు ఈమెయిల్‌తో తీవ్ర అలజడి చెలరేగింది. మెయిల్ అందిన వెంటనే భద్రతా దళాలు అప్రమత్తమై రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించాయి. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను కూడా బాంబులతో పేల్చివేస్తామని ఈమెయిల్‌లో బెదిరించినట్లు అధికారులు తెలిపారు. 1984 జూన్‌లో స్వర్ణ దేవాలయం నుండి ఉగ్రవాదులను ఏరివేసేందుకు చేపట్టిన ఆపరేషన్ బ్లూ స్టార్ వార్షికోత్సవానికి కేవలం రెండు రోజుల ముందు ఈ బెదిరింపులు రావటం విశేషం. ఈ మెయిల్‌లో ఆ వివాదాస్పద సైనిక చర్యకు సంబంధించిన రెచ్చగొట్టే అంశాలున్నాయని అధికారులు వివరించారు.

## ట్రెక్కింగ్‌కు వెళ్లిన విద్యార్థిని అదృశ్యం



**డెహ్రాడూన్, జూన్ 4:** ఉత్తరాఖండ్‌లోని దయారా బుగ్యాల్ అడవుల్లో ట్రెక్కింగ్ వెళ్లిన 24 ఏళ్ల ఎంబీఏ విద్యార్థిని ఆచూకీ లేకుండాపోయింది. ఆరు రోజుల క్రితం స్నేహితులతో కలిసి ఉత్తరకాశీలో ట్రెక్కింగ్‌కు వెళ్లి అదృశ్యమైంది. ఈ ఘటనలో ఇద్దరు స్నేహితులను అరెస్టు చేశారు. బబితా పాండే ఫ్యామిలీ ఇచ్చిన ఫిర్యాదుతో ఆమె ఆనవాళ్ల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఫ్రెండ్స్ హర్మన్‌పాల్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ముగ్గురూ మే 25వ తేదీన డెహ్రాడూన్ వెళ్లారు. ఆ తర్వాత హర్సిల్, గంగోత్రి విజిట్ చేశారు. మే 28వ తేదీన రైతాల్ గ్రామానికి వెళ్లారు. అక్కడ స్టే చేశారు. రైతాల్‌లోని సీసీటీవీకి ఆ ముగ్గురు చిక్కినట్లు పోలీసులు చెప్పారు. మరుసటి రోజు రైతాల్ నుంచి దయారా బుగ్యాల్‌కు ట్రెక్కింగ్ స్టార్ట్ చేశారు. గోయి బేస్ క్యాంపు వద్ద రాత్రి బస చేశారు. అర్ధరాత్రి సమయంలో పాండే క్యాంపు నుంచి అదృశ్యమైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## ఫారో దీవుల్లో 700 తిమింగలాలు, డాల్ఫిన్ల ఊచకోత

**టోర్స్‌హావ్న్, జూన్ 4:** నార్త్ అట్లాంటిక్ సముద్రంలోని ఫారో దీవుల్లో ఘోరం జరిగింది. అక్కడి సంప్రదాయమైన 'గ్రైండాడ్రాప్'లో భాగంగా ఏకంగా ఒక్క రోజులో 700కు పైగా తిమింగలాలు, డాల్ఫిన్లను ఊచకోత కోశారు. దీంతో సముద్ర తీరం ఎర్రగా మారిపోయింది. మే 27న జరిగినీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రపంచ పర్యావరణ సంస్థ 'సీ షెఫర్డ్' ప్రకారం.. టోర్షావన్‌లో సాండెగెర్డి బే వద్ద వేటగాళ్లు 402 పైలట్ తిమింగలాలను, నాలుగు బాటిల్‌నోస్ డాల్ఫిన్‌లను ఒడ్డుకు తీసుకొచ్చి.. వాటి శరీరాలను చీల్చారు. ఇదే విధంగా స్కాలబోట్నూర్‌లో 168 వైట్ సైడెడ్ డాల్ఫిన్‌లు, హోల్విక్‌లో 132 వైట్ సైడెడ్ డాల్ఫిన్‌లను చంపేశారు. ఓ సమయంలో వాటిని చంపేందుకు ఉపయోగించే ఆయుధాలు కొరత ఏర్పడటంతో.. కొక్కేలు, కత్తులు ఉపయోగించి వాటి శరీరాలను చీల్చేశారు. దీంతో అవి ఒడ్డున విలిలా కొట్టుకుంటూ ప్రాణాలు వదిలాయి.

# నమ్మాలంటే.. నవ్వాలి !



ఒక చిన్న నవ్వు.. చుట్టూ ఉన్న వాతావరణాన్నే మార్చేస్తుంది కదా! ఇది మానసిక ప్రయోజనాలనే కాదు, సామాజిక బంధాలు బలపడటంలోనూ కీలకపాత్ర పోషిస్తుందట. ఇతరులకు మనపై నమ్మకం ఏర్పడేలా చేసేదీ ఓ చిన్న స్మైలేనని జర్నల్ సైకలాజికల్ సైన్స్ పరిశోధనలు చెబుతున్నాయి. ఎదుటివారిని చూసి చిన్న నవ్వు నవ్వినప్పుడు.. నేను స్నేహపూర్వకంగా ఉంటాను. నాతో ప్రమాదం లేదు. నాతో ఎప్పుడైనా మాట్లాడొచ్చు లాంటి పాజిటివ్ సంకేతాలు వాళ్లకు వెళతాయట. ఈ ఫీలింగ్ తెలియని వారికే కాదు, బాగా తెలిసిన వారికీ మనపై మరింత ప్రేమ, నమ్మకం ఏర్పడానికీ ఇది దోహదపడుతుందట. దీనికోసం పరిశోధకులు ఓ ప్రయోగం చేశారు. అందులోని వ్యక్తులను రెండు గ్రూపులుగా విభజించి తెలియని వ్యక్తితో ఇంటర్వ్యూ చేయించారు. దాన్ని వీడియో రికార్డు చేశారు. అందులో ఓ గ్రూపు వాళ్లకు నవ్వుతూ మాట్లాడమనీ, మరో గ్రూపు వాళ్లకు ఎలాంటి భావోద్వేగాలూ లేకుండా ఉండమనీ చెప్పారు. నవ్వని వారితో పోలిస్తే నవ్వుతూ మాట్లాడిన వారు ఎక్కువ నమ్మదగిన వారిగా ఉన్నట్లు గుర్తించారట. కాబట్టి, ఇతరుల నమ్మకాన్ని చూరగొనాలంటే పెదవులపై చిరునవ్వు మాత్రం చెరగనీయొద్దు. □

# పని సులువు చేసే గ్లిజరిన్ !



గ్లిజరిన్‌నే గ్లిజరాల్ అని కూడా పిలుస్తారు. కూర గాయల నూనెలు, జంతువుల కొవ్వుల నుంచి తీసే నేచురల్ కాంపౌండ్ ఇది. పారదర్శకంగా ఉండే ఈ ద్రవానికి రంగూ, వాసనా ఉండదు. రుచిలో తియ్యగా ఉంటుంది. మరి దీంతో చాలా రకాల ప్రయోజనాలే ఉన్నాయట. అవేంటో తెలుసుకుందాం !

మేకప్‌ని తొలగించడానికి కఠిన రసాయనాలున్న రిమూవర్లకు బదులుగా గ్లిజరిన్ వాడొచ్చు. ఇది సులువుగా తొలగించడమే కాదు. చర్మాన్నీ పొడిబారన్వీదు. పనిచేశాక తరచూ చేతుల్ని శుభ్రపరచు కోవడం తప్పనిసరి. అయితే, డబ్బులు, పెట్టి హ్యాండ్‌వాష్ కొనేబదులు మీరే దాన్ని గ్లిజరిన్ సాయంతో తయారు చేయండి. మనం స్నానం చేయడానికి వాడే సబ్బు అరిగిపోయి చివర్లో చిన్న చిన్న ముక్కలుగా మిగిలి పోతుంది. వాటిని పారేయకుండా సేకరించి ఓ డబ్బాలో వేయండి. అందులో కాసిన్ని నీళ్ల ఐదారు చుక్కల గ్లిజరిన్, రెండు చుక్కల లావెండర్ నూనె జతచేస్తే సరి హ్యాండ్ వాష్ సిద్ధమై పోయినట్లే. గ్లిజరిన్‌ని ఎక్కువగా బేబీ ప్రొడక్ట్స్‌లో వాడతారు. ఇది చర్మాన్నీ, జుట్టునీ మృదువుగా మారుస్తుంది. అంతేకాదు ఫేషియల్ క్లీనర్‌గానూ, తేమనందించే టోనర్‌గానూ ఉపయోగపడుతుంది. తాళంచెవి సరిగా పని చేయపోయినా, డబ్బాల మూతలు ఓ పట్టాన రాకపోయినా, చేతులకు గాజులు ఎక్కకపోయినా నూనె రాయడంసహజమే. దానికి బదులుగా ఈ సారి కాస్త గ్లిజరిన్ ప్రయత్నిం చండి. ఏ మాత్రం జిడ్డు లేకుండానే మీ పని ఎంత సులువుగా అయిపో తుందో చూడండి. పూల పరిమళాలు ఆహ్లాదాన్నిపంచుతాయి. అలంకరణలో కనువిందు చేస్తాయి. మరి ఇవి ఎక్కువ సేపు తాజాగా ఉండాలంటే మాత్రం వాటిని ఉంచే నీళ్లల్లో రెండు చుక్కల గ్లిజరిన్ కలిపి చూడండి. □

# శాకాహారుల ప్రొటీన్లు ఇవీ !

**శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరగాలన్నా, కండరాలు బలోపేతం కావాలన్నా ప్రొటీన్లు ఎంతో అవసరం. ప్రత్యేకించి ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరిసలపని పనులతో నిత్యం బిజీగా ఉండే మహిళలు అలుపు లేకుండా ఉత్సాహంగా ఉండాలంటే ప్రొటీన్లు అధికంగా ఉండే** ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. అయితే ఇవి ఎక్కువగా లభించే మాంసాహారం, కోడిగుడ్లను పక్కన పెట్టి శాకాహారానికే ప్రాధాన్యమిస్తుంటారు కొందరు. ఇలాంటి వారు ప్రొటీన్లు పొందాలంటే ఈ పదార్థాల్ని మెనూలో చేర్చుకోవచ్చు.





**పప్పుధాన్యాలు....** కందులు, పెసలు, మినుములు మొదలైన వాటిలో ఉండే పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిలోని పీచు పదార్థాలు కూడా శరీర బరువును క్రమబద్ధీకరిస్తాయి. అదేవిధంగా వీటిలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ దయా బెటిస్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**చిక్కుల్లు...** కిడ్నీ బీన్స్ (రాజ్మా), బ్లాక్ బీన్స్.. వంటి చిక్కుడు జాతికి చెందిన పదార్థాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ప్రొటీన్లతో పాటు బి- విటమిన్, ఫైబర్ శరీరానికి పుష్కలంగా అందుతాయి. అలాగే వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. గుండె జబ్బులు, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుంచి రక్షణనిస్తాయి.



**నట్స్ ...** ప్రొటీన్లతో నిండి ఉండే బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ తీసుకుంటే గుండెకు ఎంతో మేలు కలుగుతుంది. వీటితో పాటు కొన్ని రకాల విటమిన్లు ఫైబర్ శరీరానికి అందుతాయి. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచి స్తున్నారు.



**పచ్చి బఠాణీలు..**ఒక కప్పు పచ్చి బఠానీల్లో 8 గ్రాముల వరకు ప్రొటీన్ ఉంటుంది. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గిస్తాయి. తద్వారా క్యాన్సర్, దయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి దూరంగా ఉండచ్చు. ఇక వీటిలో 'ఎ'. 'కె', 'సి'.. విటమిన్లు, ఫైబర్ వంటి పోషకాలు కూడాసమృద్ధిగా లభిస్తాయి.

**సోయా బీన్స్...** సోయా బీన్స్‌లో మాంసాహారానికి సరిసమానమైన స్థాయిలో ప్రొటీన్లు ఉంటాయి. ఇందులోని బి, డి, ఇ- విటమిన్లు, క్యాల్షియం, ఐరన్, జింక్, అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి.. రక్తపోటును నివారిస్తాయి. సోయాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు మహిళల్లో మెనోపాజ్ దుష్ప్రభావాల్ని తగ్గించడంతో పాటు రొమ్ము క్యాన్సర్ నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి. □

# ఆధ్యాత్మిక వ్యాకులత

**ఓ శిష్యుడు చాలాకాలం** గురుకులంలో అభ్యసించాడు. ఓ రోజు గురవర్యా! నాకు భగవంతుడి దర్శనం ఎప్పుడు కలుగుతుంది? అనడిగాడు. అప్పుడు ఆచార్యుడు శిష్యుణ్ణి ఓ చెరువు వద్దకు తీసుకువెళ్లాడు. ఇద్దరూ తటాకంలో స్నానం చేస్తుండగా ఆకస్మాత్తుగా గురువు శిష్యుడి తలను నీళ్లలోకి వంచి, కొన్ని క్షణాల పాటు అదిమిపట్టి తర్వాత వదిలాడు శిష్యుడు ఊపిరాడక గలగిలలాడుతూ తలపైకెత్తి నిలబడ్డాడు. గురువు అతన్నే చూస్తూ శిష్యా తల నీళ్లలో ఉన్నప్పుడు ఏమనిపించింది? అనడిగాడు. శిష్యుడు ఉక్కిరి బిక్కిర య్యాను. ఊపిరి ఎప్పుడు అందుతుందా? అనిపించింది గురవర్యా! అని బదులిచ్చాడు. అప్పుడు ఆచార్యుడు నాయనా? భగవంతుడి కోసం కూడా అలా మనసు విలవిల్లాడినప్పుడే ఆయన దర్శనం కలుగుతుంది. పరమాత్మ కోసం అలా తపించాలి అని హితవు పలికాడు. ప్రముఖ బెంగాలి రచయిత బంకించంద్ర ఛటర్జీ ఆధ్యాత్మిక పరితాపం గురించి ప్రశ్నించినప్పుడు. రామకృష్ణ పరమహంస ఈ కథ చెప్పారు. తల్లికోసం పసిబిడ్డ అల్లాడినట్లు. ఈత రాక నీళ్లలో చిక్కుకున్నప్పుడు బాధితుడు ఊపిరి కోసం విలవిల్లాడి నట్లు భగవంతుడి దర్శనం కోసం తపనపడాలి. అదే అసలైన ఆధ్యాత్మిక వ్యాకులత అని ఉద్ఘాటించారు. □

# అటుకుల కేక్



**కావల్సినవి**

మైదా పిండి - 3 కప్పులు, అటుకులు- ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి. అరటిపండు - 2 (ముక్కలు చేసుకోవాలి), పంచదార - 2 కప్పులు పీనట్ బటర్, బటర్ - పావు కప్పు చొప్పున, బేకింగ్ సోడా-2 టీ స్పూన్లు, పాలు- 2 కప్పులు వెనిలా ఎసెన్స్ - అర టీ స్పూన్ .

**తయారీ ...**

ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని, కట్ చేసుకుని చేసుకుంటే సరిపోతుంది. □

# హెయిర్ డై మచ్చలు పడితే..

**సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో చర్మానికి అంటుకుని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు ఉన్నాయి.**

వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడ మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంతమవుతుంది. నిమ్మకాయను చిన్న చిన్న ముక్కలు కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. దుస్తులపై పడిన మరకల్ని తొలగించ డానికి మనం డిటర్జెంట్ ఉపయోగి స్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చపడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మ దిగారుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బు పోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది. బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షిల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడ తాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటిత్తోకడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. □

**చెలి**

సామాజిక పరిణామ క్రమంలో మహిళల పాత్ర ఎంతో అనిర్వచనీయమైనది. దానికి అందం చేకూర్చాలంటే స్త్రీ పాత్ర ఉండాల్సిందే! అందుకే మీ రచనలు పరిచయం చేయాలని 'వార్త' సంకల్పించింది. మహిళ సంబంధిత అంశాలపై వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం. మీరు అనుసరించే జాగ్రత్తలు పాటించే చిట్కాలు, ఇతర ఏ అంశాలైనా మీ పేరుతో ప్రచురిస్తాం. ఈ మెయిల్:Cheli@vaartha.com


# ప్రగ్యా జైస్వాల్ తాజా ఫోటో వైరల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అందచందాలతో సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే ఉంటుంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అందచందాలతో సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని క్యాజువల్ అండ్ హాట్ ఫోటోషూట్ పిక్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ..ఈ ఫోటోలలో ప్రగ్యా లూజ్ హెయిర్‌తో, కిల్లర్ లుక్స్‌తో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. క్యాజువల్ లుక్‌లోనూ కాక రేపుతున్న ప్రగ్యా: తాజా ఫోటోషూట్‌లో ప్రగ్యా జైస్వాల్ చాలా సింపుల్ అండ్ స్టైలిష్ లుక్‌లో కనిపించింది. ఇక నేచురల్ బెల్ట్ లేదా న్యూడ్ టోన్ బాడీసూట్ టాప్‌పై.. వైట్ కలర్ లాంగ్ స్లీవ్ షర్టును బటన్స్ విప్పేసి భుజాలపై లూజ్‌గా వేసుకుంది.ప్రగ్యా జైస్వాల్ ట్రెడిషనల్ చీర కట్టినా.. లేదా మోడ్రన్ బికినీలు, బ్లాక్ డ్రెస్‌లు వేసినా ఆమె పర్ఫెక్ట్ బాడీ షేప్ ఎప్పుడూ హైలెట్ అవుతుంటుంది. ఇంతటి పర్ఫెక్ట్ ఫిజిక్‌ను కాపాడుకోవడానికి ప్రగ్యా రోజువారీ జీవితంలో చాలా కష్టపడుతుంది. ఆమె క్రమం తప్పకుండా జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు చేయడంతో పాటు యోగా, స్విమ్మింగ్‌ను అస్సలు మిస్ అవ్వదు. అందుకే ఆమె అంత ఫిట్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తుంది. ! 'కంచె' నుండి నేటి 'డాకు మహారాజ్' వరకు: ఇక గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రగ్యా.. 2014లో సినీ రంగ ప్రవేశం చేసింది. వరుణ్ తేజ్‌తో కలిసి నటించిన 'కంచె' చిత్రం ద్వారా టాలీవుడ్ లో గుర్తింపు పొందిన ఆమె, ఆ సినిమా తోనే ఫిలింఫేర్ అవార్డును కూడా సొంతం చేసుకుంది. ఇక ఆ తర్వాత బాలకృష్ణతో చేసిన అఖండ ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. రీసెంట్‌గా 2024లో ఖేల్ ఖేల్ మే, 2025లో వచ్చిన డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. రాబోయే రోజుల్లో తన సినిమాలతో ఇంకెన్ని వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

తెర

# చిరుబాబీ2 / చిరు 158 పొల్లాచ్చిలో కీలక షెడ్యూలు



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్ లో ChiruBobby2 / Chiru158 చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'వాల్తేరు వీరయ్య' భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ విజయవంతమైన కాంబో మరోసారి చేతులు కలపడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ కె. నారాయణ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. తాజాగా తమిళనాడులోని పొల్లాచ్చిలో కీలక షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఈ షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవితో పాటు ప్రధాన తారాగణం పాల్గొంటూ కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తు న్నారు. ఇదిలా ఉండగా, రామ్ చరణ్ నటించిన ఖిపెద్దిఖి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ Chiru Bobby2 యూనిట్ విడుదల చేసిన స్పెషల్ వీడియో సోషల్ మీడియాలో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దర్శకుడు బాబీ కొల్లి మరింత భారీ స్థాయిలో కథను సిద్ధం చేశారు. దశాబ్దాలుగా తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిరంజీవి ఈ చిత్రంలో తన కెరీర్‌లోనే అత్యంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. కోన వెంకట్, కె. చక్రవర్తి రెడ్డి స్క్రీన్‌ప్లే అందిస్తుండగా, హరి మోహన కృష్ణ, వినీత్ పొట్లూరి ఆడిషనల్ స్క్రీన్‌ప్లే రచయితలుగా పనిచేస్తున్నారు. భాను-నందు ద్వయం సంభాషణలను అందిస్తున్నారు. ఈ చిత్రంలో కథానాయికతో పాటు ఇతర ప్రధాన తారాగణానికి సంబంధించిన వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'సింగ్ గీతం' అందరికీ కనెక్ట్ అవుతుంది: అహల్యా బమ్రూ



లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తన అత్యంత ప్రతిష్టాత్మక మైన ప్రాజెక్ట్ 'సింగ్ గీతం'తో ముందుకు వస్తున్నారు. 'సింగ్ గీతం' టీజర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'సింగ్ గీతం' జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

**మీ నేపథ్యం చెప్పండి?**

మాది పుదుచ్చేరి. ఇంగ్లీష్, ఫ్రెంచ్, బెంగాలీ వంటి భాషలు మాట్లాడే ఒక ఇంటర్నేషనల్ కమ్యూనిటీలో పెరిగాను. నేను ఎప్పుడూ యాక్టర్ అవ్వాలని అనుకోలేదు.

**సింగీతం శ్రీనివాసరావుతో పని చేయడం ఎలా అనిపించింది?**

ఆయన అద్భుతమైన దర్శకుడు. ఆయన ఎన్నో గొప్ప సినిమాలు తీశారు. ఆయన సెన్స్ ఆఫ్‌హ్యూమర్ కూడా చాలా బాగుం టుంది.

**సినిమా మొదటి రోజు సెట్స్‌కి వచ్చినప్పుడు ఎలా అనిపించింది?**

చాలా భయపడ్డాను. ఎందుకంటే నాకు తెలుగు రాదు. అయితే ఈ సినిమా యూనిట్ అంతా కుటుంబంలా కలిసిపోయింది.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

సింగీతం పాత్రలను ఎంత అద్భుతంగా రాస్తారో అందరికీ తెలుసు. ఆయన సినిమాల్లో మహిళా పాత్రలు చాలా బలంగా, స్వతంత్రంగా ఉంటాయి. ఇందులో నా పాత్ర కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఇది సాధారణ క్లాసికల్ హీరోయిన్ పాత్ర కాదు. నా పాత్రకు తనకు ఏమి కావాలో స్పష్టమైన అవగాహన ఉంటుంది.

**దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ?**

ఇప్పటికే విడుదలైన "ఏమైంది ఏమైంది", "హలో బాసు" పాటలు ప్రేక్షకులను ఎంతో అలరించాయి. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి చాలా ప్రత్యేకమైన సంగీతాన్ని అందించారు.

**సినిమా ఎలా ఉండబోతోంది?**

ఇది చాలా కొత్త జానర్‌లో రూపొందిన సినిమా. ఇలాంటి సినిమాను మీరు ఇంతవరకు చూసి ఉండరు. జూన్ 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని చూసి ఎంజాయ్ చేయాలి.

**నాగ్ అశ్విన్ సపోర్ట్ గురించి?**

నాగ్ అశ్విన్ ఇన్‌వాల్వ్‌మెంట్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఆయన సింగీతంకి అభిమాని. ఆయన అభిరుచి కూడా ఈ సినిమాలో కనిపిస్తుంది. ప్రతి నటుడితో మాట్లాడి చాలా విలువైన సూచనలు ఇచ్చేవారు.

**నిర్మాతల?** వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ వంటి ప్రతిష్టాత్మక బ్యానర్లలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రియాంక, స్వప్న చాలా ఫ్రెండ్లీగా ఉంటారు. కొత్త తరహా కథలను ప్రేక్షకులకు అందించాలని ఎప్పుడూ ఆలోచిస్తుంటారు. వారితో కలిసి ఈ సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది.

# 'వంద దేవుళ్ళు' 19న రిలీజ్



విజయ్ ఆంటోని చిత్రాలకు తెలుగులో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ డిఫరెంట్ కంటెంట్, భిన్న ప్రాజెక్టులతో ప్రేక్షకుల్ని మెప్పిస్తూనే ఉంటారు. 'బిచ్చగాడు'తో హీరోగా విజయ్ ఆంటోని, దర్శకుడిగా శశికి వచ్చిన ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. మళ్లీ ఇన్నేళ్ల గ్యాప్ తరువాత విజయ్ ఆంటోని హీరోగా, శశి దర్శకత్వంలో 'వంద దేవుళ్ళు' అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్‌రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజ నేయులు జవ్వాజి నిర్మించిన ఈ మూవీని జూన్ 19న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రిలీజ్ డేట్ ప్రకటిస్తూ వదిలిన పోస్టర్ ఎంతో ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఫ్యామిలీ, ఎమోషన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఇలా అన్ని రకాల ఎలిమెంట్స్‌తో 'వంద దేవుళ్ళు' సినిమాని రూపొందించారు. ఈ సినిమాకి ఎస్.బి.దర్శన్ కిర్లోష్ కెమెరామెన్‌గా, బాలాజీ శ్రీరామ్ సంగీత దర్శకుడిగా పని చేశారు.

# లేటెస్ట్ లుక్ తో అదరగొట్టిన రకుల్



2009లో గిల్లి అంటూ అనిత పాత్రతో కన్నడ అభిమానుల హృదయాలు దోచుకున్న రకుల్ ప్రీత్ సింగ్.. 2011లో కెరటం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2009లో గిల్లి అంటూ అనిత పాత్రతో కన్నడ అభిమానుల హృదయాలు దోచుకున్న రకుల్ ప్రీత్ సింగ్.. 2011లో కెరటం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా పెద్దగా ఆకట్టుకోలేదు.కానీ 2013లో వచ్చిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాలో ప్రార్థన అనే పాత్రతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. సందీప్ కిషన్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్.." ప్రార్థన ప్రతి రూపాయి కౌంటింగ్ ఇక్కడ" అనే డైలాగ్ తో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈ సినిమా ఇచ్చిన సక్సెస్ తో ఈమెకు వరుసగా టాలీవుడ్ లో అవకాశాలు తలుపు తట్టాయి. : అలా రఫ్, లౌక్యం, కరెంటు తీగ, కిక్ 2, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధ్రువ ,విజేత, రారండోయ్ వేడుక చూద్దాం, జయ జానకి నాయక, స్పైడర్ ఇలా పలు తెలుగు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా పేరు దక్కించుకుంది. ఈ కార్ తర్వాత కొత్త హీరోయిన్స్ ఇండస్ట్రీలోకి రావడంతో అవకాశాలు తగ్గాయి. అయినా సరే అవకాశాలు అందుకుంటూ ముందుకు సాగింది ఈ ముద్దుగుమ్మ.. తాజాగా అరోకా రేవా డ్రెస్ ధరించింది. దీనికి స్ట్రక్చర్డ్ కార్సెట్ బాడీస్ అలాగే ప్రింటెడ్ మిడిల్ స్కర్ట్ కాంబినేషన్లో బ్లాక్ ప్రింటింగ్ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ గౌన్ ధరించి తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే ఈమె ధరించిన డ్రెస్ సింపుల్‌గా కనిపించినా.. దాని ధర తెలిస్తే మాత్రం ఆశ్చర్య పోవాల్సిందే. ముఖ్యంగా ఈ అరోకా రేవా డ్రెస్ అక్షరాల రూ.39,000. ప్రముఖ ఈ ఈ ట్రెండీ అవుట్ ఫిట్‌లో గ్లామర్ వలకబోస్తూ లేటెస్ట్ ఫోటోషూట్‌ని రకుల్ షేర్ చేయడంతో అభిమానులు ఈమె ఫోటోలు చూసి పలు రకాల కామెంట్లు చేస్తున్నారు.

# రామ్ నితిన్ బర్త్ డే పోస్టర్ రిలీజ్



విజయ్ ఆంటోని చిత్రాలకు తెలుగులో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ డిఫరెంట్ కంటెంట్, భిన్న ప్రాజెక్టులతో ప్రేక్షకుల్ని మెప్పిస్తూనే ఉంటారు. 'బిచ్చగాడు'తో హీరోగా విజయ్ ఆంటోని, దర్శకుడిగా శశికి వచ్చిన ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. మళ్లీ ఇన్నేళ్ల గ్యాప్ తరువాత విజయ్ ఆంటోని హీరోగా, శశి దర్శకత్వంలో 'వంద దేవుళ్ళు' అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్‌రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజ నేయులు జవ్వాజి నిర్మించిన ఈ మూవీని జూన్ 19న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రిలీజ్ డేట్ ప్రకటిస్తూ వదిలిన పోస్టర్ ఎంతో ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఫ్యామిలీ, ఎమోషన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఇలా అన్ని రకాల ఎలిమెంట్స్‌తో 'వంద దేవుళ్ళు' సినిమాని రూపొందించారు. ఈ సినిమాకి ఎస్.బి.దర్శన్